www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
బుధవారం 4 జూన్ 2025
సంపుటి :07 సంచిక : 08 , పేజీలు : 12 వెల:రూ.5/-




భారతదేశంలో పుట్టిన యోగాను
## నేడు ప్రపంచ దేశాలు అనుసరిస్తున్నాయి
- ఎమ్మెల్యే పాయల్ శంకర్




## ముగిసిన నిరీక్షణ
## ఐపీఎల్-2025 విజేత ఆర్సీబీ

- 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెర
- 17 సార్లు మిస్సయిన ట్రోఫీ 18వ సారి చిక్కింది...
- పీఎల్ 2025 టైటిల్ ఆర్సీబీ కైవసం
- ఫైనల్లో పంజాబ్ కింగ్స్‌పై ఆర్సీబీ గెలుపు
- విరాట్ కోహ్లీ చిరకాల స్వప్నం సాకారం
- అహ్మదాబాద్‌లో బెంగళూరు అభిమానుల సంబరాలు

**అహ్మదాబాద్, జూన 3( వెలుతురు):** అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరిగిన ఐపీఎల్ 2025 ఫైనల్ సమరంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) చరిత్ర సృష్టించింది. పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్)తో జరిగిన హెూరాహెూరీ పోరులో విజయం సాధించి, తమ 17 ఏళ్ల సుదీర్ఘ ఐపీఎల్ టైటిల్ నిరీక్షణకు తెరదించింది. 18వ సీజన్ ఆడుతున్న ఆర్సీబీ, ఎట్టకేలకు తమ మొట్టమొదటి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. ఈ విజయంతో బెంగళూరు అభిమానుల దశాబ్దాల కల నెరవేరింది.

## రేపు తెలంగాణ కేబినేట్ భేటీ
- పలు కీలక అంశలపై చర్చించే అవకాశం



**హైదరాబాద్,జూన్ 3( వెలుతురు):** తెలంగాణ ప్రభుత్వం కీలక అభివృద్ధి, పరిపాలనా అంశాలపై చర్చించేందుకు జూన్ 5న కేబినెట్ సమావేశం నిర్వహించనుంది. మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు వేదిక కానుంది. ఈ సమావేశంలో పలు ముఖ్య

# రైతులకు రక్షణగా భూభారతి చట్టం
రైతులను దగా చేసిన ధరణి పోర్టల్
అత్యంత పారదర్శకంగా భూభారతి
కొత్త చట్టాలపై అవగాహన సదస్సులో భట్టి





గత బిఆర్ఎస్ మాత్రం రైతులను దగ చేసే చట్టాలను తెచ్చిందన్నారు. అందుకు ధరణి పోర్టలే నిదర్శనమన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ

**ఖమ్మం,జూన్3( వెలుతురు):** రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని తెలంగాణ డిప్యూటీ-సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ రైతులకు మేలు చేసేలా చట్టాలురూపొందించిందని, సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం జూన్ 2 రోజున భూ

## ఆధార్ కార్డు లాగే భూములకు త్వరలో భూధార్
- భూధార్ నంబర్ కొట్టగానే అన్నివివరాలు వెల్లడి,
- సర్వేయర్లను నియమించి భూముల సర్వే
- గత పదేళ్లపాటురైతులు నాని ఇబ్బందులుపడ్డారు,
- ఎర్రుపాలెం రెవెన్యూ సదస్సులో మంత్రి తుమ్మల

*మనుషులకు ఆధార్ కార్డు లాగే భూములకు త్వరలో భూధార్ తీసుకువస్తాం అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తీసుకొచ్చామని అన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం సదస్సుకు మంత్రులు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు.*



## దేశానికి ఒక్క మాణిక్యం వంటి పథకం భూ భారతి...
- దేశ వ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో తిరిగి ఈ పథకం తీసుకుని వచ్చాం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



భారతి చట్టం అమల్లోకి వచ్చింది. భూ సమస్యలను లేకుండా చేసేందుకు రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా నేటి నుంచి ఈ

## 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్
- వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు
- వర్షాకాల సన్నద్ధతపై సిఎం రేవంత్ సమీక్ష



**హైదరాబాద్,జూన 3( వెలుతురు):** అనుకున్న సమయానికంటే మందే నైరుతి రుతు పవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురవనున్నాయంటూ ఇప్పటికే వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంగళవారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిపై

## బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు
- దీనిపై ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు చేశాం
- తెలంగాణ ప్రయోజనాలకు ఇది వ్యతిరేకం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,జూన్ 3( వెలుతురు):** గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం

## నేడు ఎపి కేబినేట్ భేటీ
- అమరావతి నిర్మాణంపై ప్రధానంగా చర్చ
- మరో 40 వేల ఎకరాల భూ సేకరణపైనా దృష్టి

**అమరావతి,జూన్ 3( వెలుతురు):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ భేటీ కానుంది. బుధవారం ఉదయం 11. 00 గంటలకు వెలగపూడిలోని సచివాలయంలో ఈ సమావేశం

## నటుడు కమలహాసన్‌పై హైకోర్టు ఆగ్రహం
- మీరేమైనా చరిత్రకారులు అనుకుంటున్నారా?
- ప్రజల మనోభావాలు దెబ్బతీసే హక్కు మీకెక్కడిది
- క్షమాపణలు చెప్పలేని వారు..చిత్రం ఆపొద్దని అగడమేంటి?




**బెంగళూరు,జూన్3(వెలుతురు):** క్షమాపణలు చెబితే సమస్య సమసిపోయే దానికి ఎందుకీ పట్టుదల అంటూ నటుడు కమలహాసన్‌పై కర్నాటక హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షమాపణలు చెప్పనప్పుడు వ్యాఖ్యలు

## రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం
- కూటమి ప్రభుత్వాన్ని త్వరగా సాగనంపాలి
- నడిరోడ్డులో యువకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగం
- చంద్రబాబు రాకతో సంక్షేమం ఆగిపోయింది
- రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పింది
- రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినోత్సవంలో నిరసించండి
- తెనాలి పర్యటనలో వైసిపి అధినేత జగన్ విమర్శలు



**గుంటూరు,జూన్ 3( వెలుతురు):** కూటమి పాలనలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని.. లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిందని.. ఇలాంటి ప్రభుత్వం కొనసాగడం ఎంతమాత్రం మంచిది కాదని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం

## త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్
- పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సీఎం సమీక్ష



**అమరావతి,జూన్ 3( వెలుతురు):** త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్లు సిఎం చంద్రబాబునాయుడు చెప్పారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సీఎం సమీక్ష నిర్వహించారు. వచ్చే ఏడాదికి 4 పోర్టులు, 4 హార్బర్లు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. తొలిదశలో అమరావతి, కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం ఎయిర్‌పోర్టుల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. పీపీపీ విధానంలో రద్దీ మేరకు రాష్ట్ర రహదారుల విస్తరణ చేపట్టనున్నట్లు- వివరించారు. హైవేలతో అన్ని

వెలుతురు

(మొదటి పేజీ తరువాయి..)

## రేపు తెలంగాణ కేబినెట్ భేటీ

అంశాలపై చర్చ జరగనుంది. ముఖ్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇచ్చిన నివేదికపై ఈ సమావేశంలో విశ్లేషణ జరగనుంది. పాత పింఛన్ విధానం, ప్రమోషన్లు, బదిలీలు, ఖాళీల భర్తీ తదితర అంశాలపై తీసుకునే నిర్ణయాల కోసం ఇది కీలకంగా మారింది. వివాదాస్పదంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ విభాగాలు సమర్పించిన నివేదికలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. లోపాల పరిశీలన, బాధ్యుల నిర్ధారణ, తదుపరి చర్యలపై మంత్రివర్గం నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. యువత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం అమలు అంశంపై కూడ కేబినెట్ చర్చించనుంది. ఇందులో భాగంగా యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, స్కిల్లింగ్ కేంద్రాల ఏర్పాటు- వంటి అంశాలు చర్చకు రానున్నాయి. ఈ సమావేశం ద్వారా రాష్ట్ర పరిపాలనలో కీలక మలుపులు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో సానుకూల నిర్ణయాలు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి.

## 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్

ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. హార్వెస్టింగ్ వెల్స్‌లోకి చేరే వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపుల ద్వారా బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు- చేసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాలు పడినప్పుడు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు. ఒక సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలనున్న కోర్ అర్బన్ రీజియన్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులను సీఎం సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్ఎండీఏ అధికారులతో పాటు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు


చేశారు. అందులో భాగంగా ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు ఇది భంగం కలిగిస్తుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించ కుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు- ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహాదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు.. ఏపీ అధికారులను ప్రశ్నించగా.. వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు- తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇప్పటికే బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కె. కవిత అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టును ఏపీ నిర్మిస్తుందని ఆమె ఇటీవల మీడియాలో మాట్లాడుతూ గుర్తు చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

## నేడు ఎపి కేబినెట్ భేటీ

జరగనుంది. ఈ భేటీలో రాజధాని అమరావతి నిర్మాణంపై చర్చించనున్నారు. అలాగే అమరావతిలో నిర్మించే జీఏడీ టవర్ టెండర్లకు కేబినెట్ ఆమోదం తెలపనుంది. ఇక హెచ్‌ఓడీ నాలుగు టవర్ల టెండర్లకు సైతం కేబినెట్ ఆమోదించనుందని తెలుస్తుంది. మరోవైపు రాజధాని అమరావతి ప్రాంతంలో రెండో దశలో 44 వేల ఎకరాల భూమి సేకరించే అంశాన్ని సైతం ఈ సమావేశంలో చర్చించి.. ఆమోదించే అవకాశమున్నట్లు సమాచారం. అలాగే అమరావతిలో 5 వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలపనుంది. 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ స్పోర్ట్స్ కాంప్లెక్స్, మరో 2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీ హబ్ నిర్మాణం చేపట్టనున్నట్లు- తెలుస్తోంది. వివిధ సంస్థలకు భూ కేటాయింపులకు సంబంధించి ఆమోదం తెలపనుంది. ఇక తల్లికి వందనంపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది. అదే విధంగా కూటమి సర్కార్ ఏడాది పాలనపై ప్రత్యేక చర్చ జరగనుంది. జూన్ 21వ తేదీన వైజాగ్‌లో జరిగే అంతర్జాతీయ యోగా డేపై చర్చించనున్నారు. జూన్ 5వ తేదీన జరిగే ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంపై చర్చించనున్నారు. ఇంకోవైపు 48వ సీఆర్‌డీఏ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో రాజధాని అమరావతికి సంబంధించిన పలు కీలక నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. అదికాక రాజధాని అమరావతికి మరికొన్ని వేల ఎకరాల భూమి అవసరమవుతుందని ప్రభుత్వం భావిస్తుంది. ఆ క్రమంలో ఆ సేకరణకు సంబంధించిన అంశాలు ఈ కేబినెట్ భేటీ-లో ఒక కొలిక్కి వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

# ట్రంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

- ఆపరేషన్ సిందూర్‌కు అందుకే బ్రేక్
- రాహుల్ గాంధీ విమర్శలు



**భోపాల్,జూన 3( వెలుతురు):** ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న సమయంలో కాల్పుల విరమణకు అంగీకరించడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్‌కాల్ రాగానే ప్రధాని నరేంద్ర మోదీ సరెండర్ అయ్యారని ఆరోపించారు. భోపాల్‌లోని రవీంద్ర భవన్‌లో మంగళవారం నాడు జరిగిన పార్టీ సదస్సులో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీజేపీ-ఆర్ఎస్ఎస్ నేతలపై చిన్న ఒత్తిడి వచ్చినా సరే భయపడి పారిపోతారని అన్నారు. ట్రంప్ అక్కడి నుంచి ఫోన్ చేసి చెప్పగానే మోడీ సరెండర్ అయ్యారని విమర్శించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1971 సంక్షోభంలో నిర్ణయాత్మక వైఖరి ప్రదర్శించారని రాహుల్ గుర్తుచేశారు. 1971లో అమెరికా సెవెన్త్ ఫ్లీట్ వచ్చినప్పుడు, నేను ఏమి చేయాలో అదే చేస్తానంటూ ఇందిరాగాంధీ చెప్పారని అన్నారు. కానీ ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలకు మాత్రం ఇండిపెండెన్స్ సమయం నుంచీ లొంగుబాటు- లేఖలు రాయడం అలవాటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ లొంగిపోదని చెప్పారు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ లొంగిపోయే వ్యక్తులు కారని, సూపర్ పవర్‌లను ఎదిరించి పోరాటం చేశారని చెప్పుకొచ్చారు. కాగా, ఇండియా-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఎవరూ మధ్యవర్తిత్వం చేయలేదని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇటీ-వల వివరణ ఇచ్చింది. ఇరుదేశాల డీజీఎంఏలు నేరుగా చర్చించి కాల్పుల విరమణకు నిర్ణయించినట్టు- ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన మే 7 నుంచి.. కాల్పుల విరమణ జరిగిన మే 10 వరకూ కేవలం మిలటరీ పరిస్థితిపైనే భారత్, అమెరికా మధ్య సంభాషణలు జరిగాయే కానీ, సుంకాల అశం ఎక్కడా ప్రస్తావనకు రాలేదన్నారు.

# రైతులకు రక్షణగా భూభారతి చట్టం

నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భూ భారతి చట్టం చరిత్రాత్మకం అని అన్నారు. భూ సంస్కరణలు తెచ్చింది మొదట కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. మొదటి చట్టం కాంగ్రెస్ దే.. రెండో చట్టం కూడా కాంగ్రెస్ పార్టీ చేసిందేనని స్పష్టం చేశారు. భూ సంస్కరణల చట్టం కూడా కాంగ్రెస్ తీసుకుని వచ్చిందని తెలిపారు. 2020 లో బీఆర్ఎస్ ధరణి చట్టాన్ని తీసుకొచ్చింది. ధరణి చట్టంతోనే సమస్యలు వచ్చాయన్నారు. కాంగ్రెస్ చట్టాలు రైతులకు మేలు చేస్తే.. బీఆర్ఎస్ చట్టాలు ప్రజలకు ఇక్కట్లను తెచ్చాయన్నారు. ధరణిలో కరెక్షన్ చేయడానికి కూడా అవకాశం లేకుండా చట్టం చేశారన్నారు. ధరణికి తాళం వేసుకుని కూర్చున్నారు..భూములు కబ్జా చేసి అక్రమాలకు పాల్పడి వాటిని మార్చకుండా చేసేందుకు ధరణికి తాళం వేసేశారు ఆనాటి పెద్దలు అని మండిపడ్డారు. అనాడు బూర్గుల రామకృష్ణ రావు గురించి ఎలా చెబుతామో నేడు పొంగులేటి గురించి కూడా అలా చెప్పుకోవాల్సి ఉంటుంది. గతంలో భూమికి పన్ను కట్టేవాళ్ళము. నేడు అది లేకుండా పోయింది. గతంలో జమాబంది వుండడం ద్వారా వివాదాలకు ఆస్కారం లేకుండా పోయింది. అసైన్ మెంట్ కమిటీలు లేకపోవడం వల్ల నష్టం కూడా జరిగిందని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల భూసమస్యలు పరిష్కారం కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని తీసుకొచ్చింది. భూ సమస్యలు లేని తెలంగాణ కోస ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతుల భూ సమస్యలు తీర్చాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి ఆర్వోఆర్ యాక్ట్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించదని భట్టి అన్నారు. భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేసింది. మానవీయ కోణంలో భూసమస్యలను పరిష్కరించాలని కోరింది. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్లనుంది. ఆయా గ్రామాల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించ నున్నారు. మండలాల వారిగా రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ని ప్రకటించి ఏ రోజున ఏ గ్రామంలో సదస్సు జరుగుతుందనేది ప్రజలకు తెలిసేలా ప్రచారం చేస్తున్నారు. భూ భారతి చట్టం ద్వారా ధరణిలో పరిష్కారం కాని సాదా బైనామా, మిస్సింగ్ సర్వే నంబర్, రైతు వివరాలల్లో తప్పులు, డిజిటల్ సిగ్నిచర్ పెండింగ్, అసైన్డ్ టు పట్టా క్లాసిఫికేషన్, ప్రోహిబిటెడ్ జాబితా మార్పు, సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, భూసేకరణ సమస్యలు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ల మధ్య డిస్ప్యూట్ ఉన్న భూముల మార్పు, తదితర అంశాల కోసం భూ భారతి ఆర్వోఆర్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తెచ్చామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3,500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని పొంగులేటి చెప్పారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విప్లవాత్మక చట్టాన్ని తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా.. భూముల సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రభాగంలో నిలపాలన్నదే తమ లక్ష్యమని, ప్రజలు ఇచ్చిన శక్తి, ధైర్యంతో ముందుకు వెళుతున్నామని మంత్రి వ్యాఖ్యానించారు. రెవెన్యూ శాఖలో ఉన్న ఇబ్బందులు కష్టాలు ఈ భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. భూ సమస్యలన్నింటికీ భూ భారతి శాశ్వత పరిష్కారమని అన్నారు. అసాధ్యమైన వ్యవస్థలను సరిదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గత పాలకుల హాయాంలో ఆర్థిక విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని చక్కదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.

### ఆధార్ కార్డు లాగే భూములకు త్వరలో భూధార్

ఈ సందర్భంగా తుమ్మల సదస్సులో మాట్లాడుతూ.. కంప్యూటర్ లో భూధార్ నంబర్ కొట్టగానే అన్నివివరాలు వస్తాయని, లైసెన్స్ డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని చెప్పారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3500 మంది రెవెన్యూ అధికారులను నిమమిస్తున్నామని, రెవెన్యూ అధికారులు గ్రామాల్లోనే రైతుల సమస్యలను పరిష్కరిస్తారని పేర్కొన్నారు. భూమి సమస్యలకు పరిష్కారాలు అభించక పదేళ్లపాటు రైతులు ఇబ్బంది పడ్డారని తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న రైతుబంధు రూ. 7600 కోట్లు- చెల్లించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాల సబ్సిడీ ఇచ్చే స్థితిలో కూడా లేని పరిస్థితి నుంచి, ఇప్పుడు రైతులకు అన్ని వనరులు అందిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వలేదని, అధికారులను అక్కడికే వెళ్లొద్దని ఆదేశించారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నష్టపోయిన రైతులకు నేరుగా పరిహారాలు అందించామని చెప్పారు. వ్యవసాయ యాంత్రికీకరణ, పంటల భీమా, డ్రిప్ ఇరిగేషన్ వంటి పథకాలకు రాష్ట్ర వాటా విడుదల చేయకుండా కేంద్రం 2,500 కోట్లు- ఆపేయడాన్ని విమర్శించారు. గతంలో రుణమాఫీ కూడా పూర్తిగా అమలు కాలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు విడతలుగా 2014లో ప్రకటించి 2018లో సగం మందికే చెల్లించిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం రూ. 40,683 కోట్ల వ్యయం చేసి, మద్దతు ధరలు కల్పించిందన్నారు. సన్న రకాలకు ఎకరాకు రూ. 500 బోనస్ ప్రకటించి, పీడీఎస్ ద్వారా పంపిణీ ద్వారా పేద రైతులకు మేలు చేసినట్లు వివరించారు. కందులు, సోయాబీన్, జొన్న వంటి పంటల దిగుబడుల పరిమితిని పెంచి ప్రభుత్వమే కొనుగోలు చేసిందని తెలిపారు. రైతు భీమా కొనసాగిస్తూ, 2023 కంటే ఎక్కువ మంది రైతులను భీమా పరిధిలోకి తీసుకురాగలిగామని చెప్పారు. రైతుల ప్రీమియంలను కూడా ప్రభుత్వం చెల్లిస్తోందని పేర్కొన్నారు. మట్టి పరీక్షలు, శిక్షణ కార్యక్రమాలు, డ్రిప్ పరికరాల పంపిణీ వంటి అన్ని పథకాలు పునరుద్ధరించామన్నారు. బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయి రైతు పేరుతో విషప్రచారం చేస్తున్నారని, ఇది ప్రజలు నమ్మే స్థితిలో లేదన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు నిజాలు తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. గత పదేళ్లలో రైతు సంక్షేమానికి తిలోదకాలు ఇచ్చిన వారే ఇప్పుడు ప్రభుత్వాన్ని నిందించడం సిగ్గుచేటన్నారు. ఇది పవిత్ర మైన కార్యక్రమమని, ఇది శుభసూచకమని, ఇదొక విప్లవాత్మకమైన కార్యక్రమమని అన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకే భూ భారతిని తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. దొంగ పాస్ బుక్‌లకు కూడా రైతు భరోసా ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని, చెరువులు రహదారులు డొంకలు అన్నీ ఆక్రమణకు గురయ్యాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎన్నికల సమయంలో ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని, ప్రజలకు ఇచ్చిన మాట మేరకు భూ భారతి తెచ్చామని మంత్రి చెప్పారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దేశ చరిత్రలో నిలచిపోతారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ధైర్యంగా ముందుకు వచ్చారని, తమకు రాజకీయం, అధికారం శాశ్వతం కాదని, ప్రజల సమస్యల పరిష్కారమే తమకు ముఖ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రైతాంగానికి రూ. 36 వేల కోట్లు వారి అకౌంట్లలో వేశామన్నారు. అనవసరమైన ఖర్చులు తగ్గించి క్రమశిక్షణతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనేది తమ అందరి కోరిక అని, నిక్కచ్చిగా నిర్భీతిగా ధైర్యంగా పాలన చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రహదారుల నిర్మాణం, విశాలమైన రహదారుల నిర్మాణంతో అభివృద్ధి సాధ్యమని మంత్రి పేర్కొన్నారు. దేశచరిత్రలో భూ భారతి చట్టం నిలవబోతోందని, భారత దేశంలో అత్యధిక పంట పండించింది తెలంగాణ రైతాంగమని, దేశానికి అన్నం పెట్టేది రైతాంగమని మంత్రి తుమ్మల నాగేశ్వరావు పేర్కొన్నారు.

### దేశానికి ఒక్క మాణిక్యం వంటి పథకం భూ భారతి...

మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో భూ భారతి సర్వే ప్రారంభంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... దేశానికి ఒక్క మాణిక్యం వంటి పథకం భూ భారతి... దేశ వ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో తిరిగి ఈ పథకం తీసుకుని వచ్చాం ఒక్క చట్టం అమలు పరిచేటప్పుడు ముందుగా దాని విశ్లేషణ కోసం నాలుగు మండలాలు పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకున్నాం ఈ రోజు నుంచి ప్రతి రెవెన్యూ విలేజ్ లో మీ ఇంటికి వచ్చి సర్వే చేస్తారు ఏ కార్యాలయం చుట్టూ రైతులు తిరగకుండా చేస్తున్నాం ఈ చట్టం మీ చట్టం మాదిరిగా పని చేస్తుంది దేశానికి ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిన విధంగానే వచ్చే ఆగస్టు నాటికి ధరణి నుంచి విముక్తి కల్పిస్తాం మీ సమస్యలు అన్ని పరిష్కారం అవుతాయి రాష్ట్రం లో 413 రెవెన్యూ గ్రామలలో నక్షలు లేవు అయిదు గ్రామాలను సర్వే చేసేందుకు ఎంపిక చేసి పైలెట్ ప్రాజెక్ట్ లు అయిదు సంస్థలకు ఇచ్చాం గత ప్రభుత్వంలో మాదిరిగా ఒక్కరికే ఇవ్వలేదు ములుగుమాడుకు ఒక్క నక్ష తయారు చేసి ఇస్తాం రాష్ట్ర వ్యాప్తంగా భూమి లేకుండా ఉన్నట్లుగా చిత్రీకరించారు ఆ నాటి ప్రభుత్వం నేతలు రైతు బంధు కోసం పెద్దల సహకారంతో అక్రమాలు చేశారు ధరణి పేరుతో అక్రమంగా ఆనాడు ఇందిరమ్మ పేరుతో పేదలకు ఇచ్చిన భూములను తారు మారు చేశారు ప్రతి రైతుకు ఒక్క భూధార్ నెంబర్ ఇస్తాం లైసెన్స్ సర్వేయర్ లను ఇస్తాం ప్రతీ రెవెన్యూ విలేజ్ కి ఒక్క విఆర్‌ఓ ఇస్తాం 3556 మంది నియామకం జరుగనుంది రెవెన్యూ అధికారి కాపలా దారుడుగా ఉంటారు రిజిస్ట్రేషన్ వ్యవస్థ లో కూడా మార్పులు చేస్తున్నాం...స్లాట్ బుకింగ్ పెట్టి పారదర్శకంగా చేస్తున్నాం గత ప్రభుత్వం చేపట్టిన అన్ని సంక్షేమ పథకాలు ఇస్తూ కొత్త పథకాలు ఇస్తున్నాం

## నటుడు కమలహాసన్‌పై హైకోర్టు ఆగ్రహం

ఎందుకు చేయాలని కూడా ప్రశ్నించింది. ఇలాంటి వ్యాఖ్యలు చేయడానికి మీరేమైనా చరిత్రకారులా అని నిలదీసింది. 'థగ్ లైఫ్' విడుదలను నిషేధించాలని కోరుతూ కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కేఎఫ్‌సీసీ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, మంగళవారం దీన్ని విచారించిన హైకోర్టు కమల్ హాసన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎంత పెద్ద నటుడైనప్పటికీ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఆయనకు లేదని హెచ్చరించింది. ఈ అంశంపై తీవ్రంగా స్పందించింది. అతడి వ్యాఖ్యలకు ఆధారాలను అడిగింది. 'ఒక్క క్షమాపణ చెబితే అన్నీ పరిష్కారమయ్యేవని' వ్యాఖ్యానించింది. మీరు కమల్‌హాసన్ కావచ్చు లేదా మరెవరైనా కావచ్చు. ప్రజల మనోభావాలను దెబ్బతీయలేరు. ఒక ప్రజాప్రతినిధిగా అలాంటి ప్రకటన చేయకూడదు. మీ కామెంట్స్ వల్ల అశాంతి ఏర్పడింది. కన్నడ ప్రజలు మిమ్మల్ని క్షమాపణలు మాత్రమే అడిగారు. మీరు ఏ ప్రాతిపదికన ఆ ప్రకటన చేశారు? మీరు ఏమైనా చరిత్రకారులా? లేక భాషావేత్తనా? ఎందుకు అలాంటి వ్యాఖ్యలు చేశారని కమల్‌హాసన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. క్షమాపణ చెప్పే ఉద్దేశం లేకపోతే, కర్ణాటకలో సినిమా విడుదల ఎందుకని ప్రశ్నించింది. క్షమాపణ చెప్పని పక్షంలో కర్ణాటకలో సినిమాను ఎందుకు ప్రదర్శించాలనుకుంటున్నారు? వదిలేసేయండి. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ హద్దులు దాటి, ప్రజల మనోభావాలను దెబ్బతీయకూడదు కదా. మీరు క్షమాపణ చెబితే ఏ సమస్యా ఉండదు. మీ సినిమాను ప్రదర్శించటం ద్వారా కర్ణాటక నుంచి కూడా మీరు రూ.కోట్లలో ఆదాయాన్ని పొందవచ్చని కోర్టు పేర్కొంది. కమల్‌హాసన్ ఉద్దేశ పూర్వకంగా ఆ వ్యాఖ్యలు చేయలేదని ఆయన తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకురాగా, 'పరిస్థితుల కారణంగా బాధితుడయ్యే వ్యక్తికీ, వాటిని సృష్టించే వ్యక్తికీ మధ్య చాలా తేడా ఉంది. ఇప్పటికే కమల్‌హాసన్ బాహాటంగా తన అభిప్రాయాన్ని ప్రకటించారు. దాన్ని మీరు ఇప్పుడు కప్పిపుచ్చలేరు. మిగిలింది క్షమాపణలు చెప్పడమే' అని కోర్టు వ్యాఖ్యానించగా, కమల్‌హాసన్ పరిస్థితిని చక్కబరిచేందుకే ప్రయత్నించినా, అది పక్కదారి పట్టిందని ఆయన తరఫు న్యాయవాది అన్నారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ 'కావచ్చు. కానీ, కారణం ఎవరు? మీరే పరిస్థితి చేయిదాటిపోయేలా చేశారు. ఇప్పుడు మీ సినిమాను రక్షించాలని కోరుతున్నారని కోర్టు వ్యాఖ్యానించింది. ఇటీ-వల జరిగిన 'థగ్ లైఫ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తమిళం నుంచి కన్నడ పుట్టిందంటూ కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి కారణమయ్యాయి. దీంతో ఆయన వ్యాఖ్యలపై అధికార, విపక్ష పార్టీలతో పాటు- కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కూడా తీవ్రంగా స్పందించాయి. ఈ క్రమంలోనే 'థగ్‌లైఫ్'ని కర్ణాటకలో నిషేధించాలని కోరుతూ కేఫ్‌సీసీ హైకోర్టును ఆశ్రయించింది.


## త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్

రాష్ట్ర రహదారులను అనుసంధానం చేయాలని సీఎం ఆదేశించారు. మచిలీపట్నం పోర్టు మొదటి దశ పనులు 43.25 శాతం పూర్తికాగా.. వచ్చే ఏడాది నవంబర్ నాటికి మొత్తం పనులు పూర్తికానున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. రామాయపట్నం పోర్టు మొదటి దశ పనులు 63.89 శాతం, మూలపేట పోర్టు మొదటిదశ పనులు 46.59 శాతం, కాకినాడ గేట్‌వే పోర్టు పనులు 29.92 శాతం పూర్తయ్యాయని తెలిపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మొదటి దశ నిర్మాణం పనులు 97.72 శాతం, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 81.17 శాతం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 69.20 శాతం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 78.94 శాతం పూర్తయ్యాయని అధికారులకు సీఎంకు తెలిపారు.

# ముగిసిన నిరీక్షణ

ఐపీఎల్ ఆరంభం నుంచి టైటిల్ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఎట్టకేలకు తమ లక్ష్యాన్ని చేరుకుంది. మంగళవారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఐపీఎల్ 2025 ఫైనల్ పోరులో పంజాబ్ కింగ్స్‌పై సమష్టి ప్రదర్శనతో విజయం సాధించింది. దీంతో 17 సీజన్లుగా ఊరిస్తున్న ఐపీఎల్ ట్రోఫీని 18వ ప్రయత్నంలో సొంతం చేసుకుంది. ఈ చారిత్రక విజయంతో ఆర్సీబీ ఆటగాళ్లు, యాజమాన్యం, కోట్లాది మంది అభిమానులు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు.

టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. జట్టు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 35 బంతుల్లో 43 పరుగులు చేసి జట్టుకు బలమైన పునాది వేశాడు. అజ్మతుల్లా ఒమర్జాయ్ బౌలింగ్‌లో అతనే క్యాచ్ పట్టడంతో కోహ్లీ ఇన్నింగ్స్ ముగిసింది. అనంతరం రజత్ పటీదార్ (16 బంతుల్లో 26), లియామ్ లివింగ్‌స్టోన్ (15 బంతుల్లో 25) మెరుపులు మెరిపించారు. చివర్లో మయాంక్ అగర్వాల్ (24), జితేష్ శర్మ (24) కూడా విలువైన పరుగులు జోడించడంతో ఆర్సీబీ పోరాడగలిగే స్కోరును సాధించింది.



**లక్ష్యఛేదనలో తడబడ్డ పంజాబ్**

191 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్‌కు శుభారంభం దక్కింది. ఓపెనర్లు తొలి 3.4 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 31 పరుగులు జోడించారు. అయితే, ఐదో ఓవర్‌లో జోష్ హేజిల్‌వుడ్ పంజాబ్‌ను దెబ్బతీశాడు. 24 పరుగులు చేసిన ప్రియాంశ్ ఆర్యను అవుట్ చేయడంతో పంజాబ్ 43 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. అనంతరం ఆర్సీబీ బౌలర్లు క్రమంగా పట్టు బిగించారు. పంజాబ్ ఇన్నింగ్స్ 15 ఓవర్లు ముగిసేసరికి 4 వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసింది. ఆ సమయంలో క్రీజులో శశాంక్ సింగ్ (9 బంతుల్లో 10), నెహాల్ వధేరా (13 బంతుల్లో 14) ఉన్నారు. చివరి 30 బంతుల్లో పంజాబ్ విజయానికి 72 పరుగులు అవసరమవగా, అప్పటికే అవసరమైన రన్ రేట్ 14.40కి చేరింది.

ఈ దశలో ఆర్సీబీ బౌలర్లు అద్భుతమైన క్రమశిక్షణతో బౌలింగ్ చేసి పంజాబ్ బ్యాటర్లపై తీవ్ర ఒత్తిడి పెంచారు. భారీ షాట్లు ఆడే క్రమంలో పంజాబ్ కింగ్స్ వరుసగా వికెట్లు కోల్పోయింది. దీంతో నిర్ణీత ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించలేకపోయింది. ఆర్సీబీ బౌలర్ల సమష్టి కృషితో పంజాబ్ బ్యాటింగ్ లైనప్ కుప్పకూలింది. దీంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది.

**కోహ్లీకి ఆనందం... శ్రేయాస్‌కు నిరాశ!**

ఆర్సీబీ తరఫున ఆరంభం నుంచి ఆడుతున్న విరాట్ కోహ్లీకి ఈ విజయం ఎంతో ప్రత్యేకం. గతంలో మూడుసార్లు ఫైనల్ చేరినా, టైటిల్ గెలవలేకపోయిన ఆర్సీబీకి, కోహ్లీ నాయకత్వ పటిమ, అద్భుత ఆటతీరు ఈసారి ట్రోఫీని అందించడంలో కీలక పాత్ర పోషించాయి. మరోవైపు, పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌కు ఇది మూడో ఐపీఎల్ ఫైనల్ అయినప్పటికీ, మరోసారి నిరాశే ఎదురైంది. రెండు జట్లు తమ తొలి టైటిల్ కోసం తీవ్రంగా పోరాడిన ఈ మ్యాచ్, చివరికి ఆర్సీబీకి చిరకాల స్వప్నాన్ని నెరవేర్చింది. ఈ విజయంతో ఆర్సీబీ క్యాంప్‌లో సంబరాలు అంబరాన్నంటాయి.

# సే నో టూ ప్లాస్టిక్!

- పీసీబీ పోస్టరును మంత్రి కొండా సురేఖ విడుదల
- ఈ మహత్తర ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యవ్వాలని మంత్రి పిలుపు




**హైదరాబాద్ వెలుతురు జూన్ 03:**
తెలంగాణ రాష్ట్రాన్ని ప్లాస్టిక్ రహిత స్టేట్ గా చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. తెలంగాణలో ఎవరూ ప్లాస్టిక్ వాడొద్దని.. పర్యావరణాన్ని నష్టపరచొద్దని మంత్రి చెప్పారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) పోస్టరును మంగళవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2025 సందర్భంగా "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే థీమ్‌తో పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... ఈ పోస్టర్లు పర్యావరణం, వన్యప్రాణులు, మానవ ఆరోగ్యంపై ప్లాస్టిక్ కాలుష్యం వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయన్నారు. స్థిరమైన పద్ధతులను అవలంభించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, రీసైక్లింగ్ చేయడం, సరైన వ్యర్థాల నిర్వహణ అవసరాన్ని మంత్రి నొక్కి చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో సమాజ భాగస్వామ్యాన్ని, వ్యక్తులు పాల్గొనేలా ప్రోత్సహించి ప్లాస్టిక్ కాలుష్యానికి వ్యతిరేకంగా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ సూచించారు. పర్యావరణ సమస్యలను పరిష్కరించడంలో, స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో రాష్ట్రం ప్రభుత్వ నిబద్ధతను మంత్రి నొక్కి చెప్పారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో టీజీ పీసీబీ మెంబర్ సెక్రటరీ గుగులోత్ రవి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## సుపరిపాలన అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

- మాజీ మంత్రి, సీనియర్ నాయకులు మోత్కుపల్లి నరసింహులు



**హైదరాబాద్, వెలుతురు జూన్ 03:**
తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని మాజీ మంత్రి, సీనియర్ నాయకులు మోత్కుపల్లి నరసింహులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టి పిసిసి) రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహులు, ప్రముఖ విద్యావేత్త గిరెడ్డి ముకుంద రెడ్డి పిసిసి రాష్ట్ర నేత డాక్టర్ ప్రసాద్ సాగరపు లు మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా మోత్కుపల్లి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు మంచి పాలన అందిస్తుందని కొనియాడారు. ఈ అభివృద్ధిని ఇలాగే కొనసాగించి ప్రపంచంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ 1 స్థానంలో నిలపాలని ఆయన ఆకాంక్షించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలి.

- సంగారెడ్డి జిల్లా జడ్పీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి.

**సంగారెడ్డి వెలుతురు జూన్ 03:**



జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై జడ్పీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై జిల్లా లో అమలవుతున్న వివిధ పతకాల తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా లో జీరో విద్యుత్ సరఫరా, సబ్సిడీ గ్యాస్,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,సన్నబియ్యం ,విత్తనాలు, ఎరువులు, వానాకాలంలో ముందస్తు చర్యలు,నూతన రోడ్ల నిర్మాణాలు,గ్రామాల మధ్య రోడ్ల విస్తరణ,రోడ్ల అనుసంధానం, నూతన భవన నిర్మాణాలు,ఆరోగ్య కేంద్రాల్లో మందుల స్టాక్ వివరాలు, ధాన్యం కొనుగోళ్లు, ఇతర అంశాల పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ జీరో విద్యుత్ సరఫరా, సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అర్హులను ఇంకా గుర్తించి అందించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో ఇసుక కొరత లేదన్నారు. ఇంకా ఎవరైనా బేస్మెంట్ పూర్తి చేసిన వారికి చెక్కులు అందించక పోతే చెక్కులు త్వరగా అందించాలన్నారు. అర్హత గల పేదలందరికీ రేషన్ కార్డులు అందించి వారికి సన్నబియ్యం పతకం తో లబ్ది చేకూర్చాలనినారు. జిల్లా లో రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలు , అందుబాటులో ఉన్నాయన్నారు. వానాకాలం లో రైతాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గ్రామాలు ఆర్థికం గా బలోపేతం కావాలంటే రోడ్స్ ముఖ్యం అన్నారు. రోడ్స్ అనుసంధానం చేస్తే విద్య, ఉపాధి మార్గాలు పెరుగుతాయన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో మందులు పూర్తి స్థాయిలో నిల్వ ఉండాలన్నారు. అధికారుల సమన్వయంతో జిల్లా ను మరింత అభివృద్ధి వైపు నడపాలన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టరు చంద్రశేఖర్, మాధురి, జడ్పీసీఈఓ జానకి రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఎంపీగా బండి సంజయ్ ఏడాది ప్రోగ్రెస్ రిపోర్ట్....



**కరీంనగర్ వెలుతురు జూన్ 03:**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రెండోసారి కరీంనగర్ ఎంపీగా ఎన్నికై రేపటికి (జూన్ 4)





- వివిధ విద్యా సంస్థల, ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు చేయించిన సంజయ్
- ఒక్కో మండలానికి రూ.2 కోట్ల ఉపాధి నిధులతో రోడ్ల నిర్మాణం
- రెండు వారాల్లో కరీంనగర్ జగిత్యాల విస్తరణ పనులకు టెండర్ ప్రక్రియ ప్రారంభం
- రూ.5 కోట్ల సీఎస్సార్ నిధులతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య పరికరాల అందజేత
- సర్కార్ బడుల్లో టెన్త్ క్లాస్ చదివే అమ్మాయిలకు 6 వేల సైకిళ్ల పంపిణీకి రంగం సిద్ధం
- కేంద్ర మంత్రిగా బిజీగా ఉంటూ పార్లమెంట్ ప్రజలకు నిత్యం అందుబాటులో...
- పిలిస్తే పలికే నేత బండి సంజయ్...



సరిగ్గా ఏడాది కాలం పూర్తయింది. రెండోసారి ఎంపీగా ఎన్నికైన తరువాత బండి సంజయ్ కుమార్ ప్రధానమంత్రి నరేంద్రమోదీ మంత్రివర్గంలో చోటు దక్కింది. గత ఏడాది జూన్ 9న కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన బండి సంజయ్ ఒకవైపు హోంశాఖలో తనకు అప్పగించిన పనుల్లో బిజీబిజీగా ఉంటూనే తనకు రాజకీయ జన్మనిచ్చి రెండుసార్లు ఎంపీగా అవకాశం కల్పించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేశారనే అంశంపై ప్రజల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది. మంత్రిగా తనకు వచ్చిన అవకాశాన్ని నియోజకవర్గ అభివృద్ధి కోసం వినియోగించడంలో



బండి సంజయ్ కుమార్ చాలా మేరకు సక్సెస్ అయ్యారు. పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తొలిఏడాదిలోనే వేల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించగలిగారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కరీంనగర్ జగిత్యాల జాతీయ రహదారి విస్తరణ పనులకు మరో రెండు వారాల్లో టెండర్ ప్రక్రియను ప్రారంభించి...అతి త్వరలోనే విస్తరణ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. రూ.2 వేల కోట్లకుపైగా నిధులను జాతీయ రహదారి విస్తరణ పనులకు ఖర్చు చేయనున్నారు. అట్లాగే జాతీయ ఉపాధి హామీ పథకం కింద ప్రతి మండలానికి రూ.2 కోట్ల నిధులను ఖర్చు చేసి ఆయా మండలాల పరిధిలోని గ్రామాల్లో రోడ్లను నిర్మించారు. సగటున ఒక్కో గ్రామానికి రూ.5 లక్షల రూపాయలు అంతర్గత రోడ్లకు ఖర్చు చేశారు. ఆధునీకరణ పనుల్లో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం రూ.33 కోట్లకుపైగా ఖర్చు చేసి అద్భుతంగా తీర్చిదిద్దారు. ఇటీవలే కరీంనగర్ రైల్వే స్టేషన్ ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ గా ప్రారంభించిన విషయం తెలిసిందే. వీటితోపాటు కరీంనగర్, జమ్మికుంట ఆర్వోబీ నిర్మాణంలో జాప్యం జరుగుతున్న విషయాన్ని గుర్తించిన కేంద్ర మంత్రి పలుమార్లు సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై వాటిని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆగస్టు నాటికి జమ్మికుంట ఆర్వోబీ పనులు పూర్తి కాకపోతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన విషయం తెలిసిందే. అట్లాగే కరీంనగర్ తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణంలో ఇబ్బందులను అధిగమించేందుకు రైల్వేశాఖ, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి వాటిని అధిగమించేలా చేయడంతోపాటు పనులను వేగవంతం చేయించడంలో సఫలీక్రుతులయ్యారు. అట్లాగే కరీంనగర్ నుండి తిరుపతి వెళ్లే రైలు గతంలో వారానికి ఒకసారి మాత్రమే వచ్చేది. దానిని రెండుసార్లు పొడిగించేలా చేసిన కేంద్ర మంత్రి ఇకపై వారానికి 4 సార్లు రైలు నడిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతోపాటు ఈ మేరకు రైల్వే శాఖ ఉన్నతాధికారులకు లేఖ కూడా రాశారు. అతి త్వరలో దీనిపై సానుకూల నిర్ణయం రాబోతోంది.

ఇవిగాకుండా సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో సైనిక్ స్కూళ్ల ఏర్పాటు కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా క్రుషి చేశారు. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ బండి సంజయ్ వినతికి సానుకూలంగా స్పందించడంతోపాటు సైనిక్ స్కూళ్ల ఏర్పాటుకు సుముఖత తెలిపారు. అతి త్వరలోనే అవి కార్యరూపం దాల్చబోతున్నాయి. అట్లాగే సిరిసిల్ల, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో నవోదయ స్కూళ్ల ఏర్పాటు చేయించడంలోనూ బండి సంజయ్ చూపిన చొరవ మరువలేనిది. పలుమార్లు సంబంధిత కేంద్ర మంత్రి, అధికారులను కలవడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిపాదనలు తెప్పించి ఆయా స్కూళ్ల మంజూరు చేయించారు. అతి త్వరలోనే ఈ రెండు ప్రాంతాల్లో నవోదయ స్కూళ్లు ఏర్పాటు కాబోతున్నాయి. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో టెక్నికల్ యూనివర్శిటీ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినప్పటికీ అవి ఇంకా కార్యరూపం దాల్చలేదు. దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకునే అవకాశముంది. దీంతోపాటు వేములవాడ, కొండగట్టు, ఇల్లందకుంట ప్రసిద్ద ఆలయాలను టూరిజం సర్క్యూట్ గా మార్చాలని బండి సంజయ్ పలు ప్రతిపాదలను కేంద్రానికి పంపారు. అందులో భాగంగా సాక్సి (SACSI) పథకం కింద ఆయా ఆధ్యాత్మిక ప్రాంతాలను అభివ్రుద్ధి చేసేందుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసింది. అతి త్వరలోనే దీనిపై విధాన నిర్ణయం వెలువడనుంది.
అట్లాగే శాతవాహన వర్శిటీ పరిధిలో లా కళాశాల మంజూరు చేయించడంలోనూ బండి సంజయ్ సక్సెస్ అయ్యారు. సంబంధిత వర్శిటీ వీసీ, అధికారులు, మాజీ మేయర్ సునీల్ రావును వెంటబెట్టుకుని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ను కలిసి లా కాలేజీ మంజూరు చేయించారు. ఈ ఏడాది నుండి లాకాలేజీలో అడ్మిషన్లు కూడా ప్రారంభం కాబోతున్నాయి. అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ పార్క్, స్పోర్ట్స్ రిక్రియేషన్ సౌకర్యాల కల్పించాలని బండి సంజయ్ చేసిన ప్రతిపాదనకు కేంద్ర క్రీడా శాఖ సముఖత వ్యక్తం చేసింది.
అట్లాగే కరీంనగర్ లో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు కోసం బండి సంజయ్ క్రుషి మరువలేనిది. ఎట్టి పరిస్థితుల్లోనూ కరీంనగర్ లో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాల్సిందేనంటూ గట్టి పట్టుదలతో ఉన్న బండి సంజయ్ ఇదే విషయంపై పలుమార్లు ఈ అంశాన్ని కేంద్ర మంత్రితోపాటు సంబంధిత శాఖ ఉన్నతాధికారుల ద్రుష్టికి తీసుకెళ్లారు. బండి సంజయ్ ఒత్తిడితో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు కేంద్ర కార్మిక శాఖ సుముఖత వ్యక్తం చేసింది. అతి త్వరలోనే కరీంనగర్ లో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు కానుందని బండి సంజయ్ ఇటీవలే ప్రకటించిన విషయం విదితమే. కరీంనగర్ ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న డంప్ యార్డ్ సమస్యకు పరిష్కారం చూపడంలోనూ బండి సంజయ్ సక్సెస్ అయ్యారు. కేంద్ర పట్టణాభివ్రుద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కు కరీంనగర్ కు రప్పించి ఆ సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడంతోపాటు తగిన నిధులను కూడా మంజూరు చేయించేందుకు క్రుషి చేస్తున్నారు.
ఇగ సీఎస్సార్ నిధులను రాబట్టి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో వివిధ అభివ్రుద్ధి, సేవా కార్యక్రమాలకు బండి సంజయ్ శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఈ ఏడాది రూ.5 కోట్ల నిధులను రాబట్టి వేములవాడ, హుస్నాబాద్, హుజూరాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రులకు అత్యాధునిక వైద్య పరికరాలను అందించారు. వీటి ద్వారా పేదలకు ఆయా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య పరీక్షలు అందుబాటులోకి వచ్చాయి. అట్లాగే ఈ ఏడాది 10వ తరగతి చదివే 6 వేల మంది బాలికలకు ప్రత్యేకంగా సైకిళ్లను అందించేందుకు సిద్ధమయ్యారు. డ్రాపవుట్స్ తగ్గించడంతోపాటు 10వ తరగతి చదివే అమ్మాయిలు స్పెషల్ క్లాస్ లకు హాజరై ఆలస్యమైనా ఇంటికి వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకే ఈ సైకిళ్లను అందించనున్నారు. అందుకోసం ఎంత ఖర్చైనా వెనుకాడకుండా ప్రముఖ బ్రాండ్ కంపెనీ నుండి సైకిళ్లకు ఆర్డర్ ఇచ్చారు. అతి త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివే బాలికలందరికీ ఆయా సైకిళ్లను పంపిణీ చేయనున్నట్లు ఎంపీ కార్యాలయం వెల్లడించింది. ఇగ కేంద్ర మంత్రిగా బిజీబిజీగా గడుపుతున్నప్పటికీ తనకు ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించిన కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు మాత్రం నిత్యం అందుబాటులో ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా వారానికి రెండు, మూడు రోజులు కరీంనగర్ కు విచ్చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి క్రుషి చేస్తున్నారు.

## సోషల్ మీడియా ప్రొఫైల్ ఉండాల్సిందే

- లాక్ చేసినా అనుమానాస్పద కేసుగా పరిశీలన
- వీసా నిబంధనల్లో పేర్కొన్న అమెరికా

**వాషింగ్టన్,జూన 3( వెలుతురు):**
హార్వర్డ్ యూనివర్సిటీలో అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకునే విదేశీయుల సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తామని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో ఇటీవల తెలిపారు. ఈ మేరకు మార్గదర్శకాలను వివిధ దేశాల్లోని అమెరికా ఎంబసీలకు పంపించారు. సోషల్ మీడియాలో లేని వారు, తమ అకౌంట్‌లను బయటి వారు చూడకుండా ఆంక్షలు పెట్టేవారి వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. అంటే, సోషల్ మీడియాలో లేని



దరఖాస్తుదారులను కాన్సులార్ అధికారులు అనుమానాస్పదులుగా, తప్పించుకుని తిరిగే వారిగా భావించే ప్రమాదం ఉందని పరిశీలకులు అంటున్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు, కాంట్రాక్టర్‌లు, గెస్ట్ స్పీకర్లు, టూరిస్టులు.. ఇలా హార్వర్డ్‌ను సందర్శించాలనుకునే వారందరికీ తాజా నిబంధన వర్తిస్తుందని మంత్రి రూబియో తెలిపారు. విదేశీయుల విషయంలో అమెరికా నిబంధనలు మరింత కఠినం చేయనుందనే దానికి సంకేతంగా తాజాగా రూల్స్‌ను భావించాలని పరిశీలకులు చెబుతున్నారు. వీసా ఇంటర్వ్యూలకు సంబంధించి భద్రతా ప్రమాణాల పునఃపరిశీలన కోసం ఉద్దేశించిన పైలట్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ నిబంధనలను అమెరికా రూపొందించింది. ఈ నిబంధనలపై న్యాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త విధానంతో ఎవరికీ ప్రయోజనం ఉండదని చెబుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేక కం-టె-ంట్ పోస్టు చేయడంతో పాటు- ఆన్‌లైన్‌లో యాక్టివ్‌గా లేకపోయినా అభ్యర్థులు మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. వ్యక్తిగత గోప్యత, భావప్రకటనా స్వేచ్ఛ హద్దులను అతిక్రమించేలా తాజా నిబంధనలు ఉన్నాయని విమర్శిస్తున్నారు..

వెలుతురు ఎడిటోరియల్
https://epaper.velthuru.com

# సంపాదకీయం..

## వృధానీటి వినియోగం చేపట్టాల్సిందే !

అభివృద్ధి అంటే ఆర్థికాభివృద్ధి మాత్రమే అని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి జలవనరులు దోహదపడతాయి. వృధాగా పోతున్న నీటిని వాడుకోవాల్సిందే. బీళ్లకుమళ్లించాల్సిందే. అందుకు నదుల అనుసంధానం ముఖ్యం. ఎక్కడో ఒకచోట దీనికి అడుగు పడాలి. గోదావరి నదీ జలాలతో తెలుగు రాష్ట్రాలను సమగ్రంగా అభివృద్ధి చేయవచ్చు. అయితే ఇప్పటి వరకు కట్టిన ప్రాజెక్టులు ఏవీ గోదావరి జలాల వినియోగంలో పెద్దగా ఉపయోగపడడం లేదు. కాళేశ్వరం కేవలం ఎత్తిపోతలుకావడంతో దానివల్ల నీటిని నిల్వ చేయలేము. కేవలం పోలవరం మాత్రమే నీటిని నిల్వ చేయగలదు. విభజన చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం హడావిడి చేసింది. రూ.33 వేల కోట్లతో చేయవలసిన పునరావాస పనులకు ప్రాధాన్యత ఇవ్వలేదు. నూతన ప్రభుత్వం వాస్తవాలను ప్రజలకు వివరించి, పునరావాసంతో సహా ప్రాజెక్టును పూర్తి చేయాలి. గోదావరి నదీ జలాలను కృష్ణానదికి తరలింపుపై నిపుణులతో, అఖిలపక్షాలతో చర్చించిన తరువాత నిర్ణయాలు చేయాలి. బనకచర్లపై అనుమానాలు తొలగించాలి. కేంద్రానికి నివేదిక సమర్పించిన ఎపి ప్రభుత్వం తెలంగాణతో కూడా చర్చించి అనుమానాలు నివృత్తిచేసుకోవాలి. నీటిని ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు చర్చించాలి. ఇకపోతే ఉత్తరాంధ్రాలో వంశధార, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుల ను పూర్తి చేయాలి. ప్రకాశం జిల్లాకు ప్రాణప్రదమైన వెలిగొండ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. కానీ ఆ దిశగా కార్యాచరణ సాగలేదు. 1956లో ఏర్పడిన ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధిని హైదరాబాద్ చుట్టూ కేంద్రీకృతం చేశారు. ప్రభుత్వరంగంలో భారీ పరిశ్రమలు, ఫార్మాస్యూటికల్ కంపెనీలు, ఐ.టి పరిశ్రమలు, కేంద్ర కార్యాలయాలన్నీ హైదరాబాదు లోనే అభివృద్ధి చేశారు. రాష్ట్ర విభజన తరువాత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాజధాని అమరావతి పేరుతో కేంద్రీకరణకు పూనుకున్నది. రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాల భూసమీకరణ, నవ నగరాల నిర్మాణ ఆలోచనలు, సింగ్‌పూర్ కంపెనీలతో స్టార్టప్ ఒప్పందం, స్విస్ ఛాలెంజ్ పద్ధతి, ప్రైవేటు సంస్థలకు భూముల కేటాయింపు మొదలైన చర్యలన్నీ చేపట్టింది. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాయలసీమలో కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా ప్రకటించి, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని విభజన చట్టంపేర్కొన్నది. ఇతర జిల్లాలలో కూడా అనేక ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. ప్రకాశం, గుంటూరు జిల్లాలో పల్నాడు ప్రాంతం, తూర్పు గోదావరి జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం, పశ్చిమ గోదావరి జిల్లాలో గిరిజన ప్రాంతం, కృష్ణా జిల్లాలో ఎ. కొండూరు, గంపల గూడెం వంటి ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. విభజన చట్టంలో చెప్పిన విధంగా కడప ఉక్కు కర్మాగారం, దుగ్గరాజపట్నం/ రామాయపట్నం ఓడరేవు ప్రభుత్వ రంగంలో నిర్మాణం జరగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. నీటి వనరుల ఆధారంగా వ్యవసాయం, వెనుకబాటు తనం ఆధారంగా పరిశ్రమలు స్థాపించి నప్పుడే సమగ్ర అభివృద్ధి జరుగుతుంది. అందుకు చంద్రబాబు ప్రభుత్వం కంకణం కట్టుకోవాలి. ఇకపోతే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత మళ్లీ రాజధాని అమరావతికి ప్రాణప్రతిష్ట జరగడంతో పాటు..టెండర్లు ఖరారు కావడంతో పనులు వేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. రాజధాని అన్నది రాష్ట్రానికి, దేశానికి వెన్నముక లాంటిది. అదే లేకుంటే ఏం జరిగిందో గత ఐదేళ్ల జగన్ పాలనలో చూశాం. రాజధాని నిర్మిణం పూర్తయివుంటే ఆర్థిక లావాదేవీలు సాగుతాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగు తాయి. ఇవేవీ పట్టని జగన్ ఐదేళ్ల పాటు రాజధాని పేరుతో డ్రామాలు ఆడారు. రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం దాటింది.రెండు రాష్ట్రాల్లో పనితీరులో భేదం స్పష్టంగా కనిపిస్తోంది. ఉమ్మడి రాజధానికి కాలం చెల్లడంతో ఎపికి అమరావతిని చంద్రబాబు ప్రతిపాదించారు.ఆయన ఏది చూసినా ముందుచూపుతో చేస్తారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా చేస్తారు. అందుకు హైదరాబాద్‌లో ఐటి విస్తరణకు వేసిన పునాది చూడవచ్చు. ఇవాళ హైదరాబాద్ ఇంతగా అభివృద్ధిలో దూసుకుపోవడానికి చంద్రబాబు వేసిన తొలి అడుగే అని చెప్పక తప్పదు. ఐదేళ్ల జగన్ పాలనలో రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయింది. ఉమ్మడి ఎపితో పోలిస్తే తెలంగాణలో కొన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కళ్లకు కట్టాయి. ఉమ్మడి హైదరాబాద్‌లో పదేళ్లు ఉండే వీలున్నా..అమరావతి కోసం ఆనాటి సిఎం చంద్రబాబు మకాం మార్చారు. అమరావతి కోసం నానా కష్టాలు పడ్డారు. అద్భుత నగరంగా.. హైదరాబాద్‌ను తలదన్నేలా నిర్మించాలన్న సంకల్పాన్ని ప్రకటించారు. కానీ ఆయన కలలు కల్లలు అయ్యాయి. అధికారం కోల్పోవడంతో అమరావతని కాలదన్నారు. హైదరాబాద్ లో జరిగిన అభివృద్దిని దృష్టిలో పెట్టుకుని మరో విశ్వనగరం నిర్మించాలన్న చంద్రబాబు కలలు సాకారం కాలేదు. ఇప్పుడు తిరిగి కూటమి అధికారంలోకి రావడంతో రానున్నమూడేళ్ల కాలంలో అమరావతి పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. అమరావతితో పాటు, పోలవరం పూర్తి చేస్తే ఎపికి మహర్దశ పట్టనుంది. ఇదే సందర్భంలో గత జగన్ ప్రభుత్వంలో కాకుండా..అభివృద్ధి పేరుతో డబ్బుల పందేరానికి ఇక చెల్లుచీటి పలకాలి. లేకుంటే ఖజానా గుల్ల కాగలదు. ఎపిలో దశాబ్ద కాలంగా రాజధాని లేకుండా నెట్టుకు వచ్చారు.. రాజధాని ఏదంటే చెప్పలేని దైన్యంలో ప్రజలు ఉన్నారు. అమరావతి ఆగిపోయింది. పోలవరం నిలిచి పోయింది. భోగాపురం వరుసగా శంకుస్థాపనలకే పరిమితం అయ్యింది. ఈ క్రమంలో మళ్లీ అన్నీ పనులు వేగంగా పుంజుకుంటున్నాయి. రానున్న ఐదేళ్లలో ఎపి రూపురేఖలు మారుతాయనడంల సందేహం లేదు. మచిలీపట్టణం తదితర పోర్టులకు కూడా ఇప్పుడే అడుగులు పడ్డాయి. పదేళ్లలో ఎక్కడా గుర్తించదగ్గ అభివృద్ధి కానరాలేదు. ఓ రకంగా తెలంగాణతో పోలిస్తే అన్నింటా వెనకబాటే కనిపిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తాయి. అందుకే ప్రజలు తిరిగి తెలుగుదేశం కూటమికి అధికారం కట్టబెట్టారు. తెలంగాణలో 24 గంటల కరెంట్ అందుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సిఎం రేవంత్ కూడా అభివృద్ధిపై స్పష్టమైన విజన్‌తో ముందుకు సాగుతున్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉండగా చేపట్టిన అమరావతిలో అసలు నిర్మాణాలు జరగలేదని, డబ్బు వృధా చేశారని అన్న వాదనలను తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం ముమ్మరం చేసింది. అలాగే విశాఖకు రాజధాని తరలింపు ప్రక్రియను ముమ్మరం చేసింది. మూడు రాజధానులంటూ కనీసం ఒక్క రాజధానిని కూడా ప్రకటించలేక పోయారు. దీనికితోడు రైతులు ఆందోళనలు కొనసాగుతున్నా పట్టించుకోలేదు. భూములిచ్చిన రైతులు మోసపోయారు. ఆ భూముల్లో పేదలకు పట్టాలు ఇవ్వడంతో ఇప్పుడు రైతులు పరిస్థితి కక్కలేక మింగలేక అన్న చందంగా మారింది. తమ భూములను తమకిమ్మని అడిగే ధైర్యం కూడా లేకుండా పోయింది. నవ్యాంధ్ర మొదటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎన్నికైన తర్వాత రాజధాని అమరావతి నిర్మాణం కోసం రైతుల నుండి వేలఎకరాలు సమీకరించారు. నిర్మాణాలు చేపట్టినా, పూర్తి చేయడంలో తీవ్ర అలసత్వం చూపించారు. దీంతో ఎక్కడి వక్కడే ఆగిపోయాయి. ఈలోపు జగన్ ముఖ్యమంత్రి అయ్యారు. అమరావతిని పక్కన పడేశారు. కేవలం డైరెక్ట్ మనీ ట్రాన్స్‌ఫర్ అన్నదే అబివృద్ధి అన్నచందంగా సాగింది.

# అన్ని ప్రాంతాల్లో సమగ్రాభివృద్ధి

- **దళిత, గిరిజనుల పురోగతికి ప్రాధాన్యం**
- **కౌలురైతులకు అండగా నిలవాలి**

**విజయవాడ,జూన్3( వెలుతురు):**

సమాజంలో అన్ని తరగతుల ప్రజలు, వివిధ సామాజిక వర్గాలు అభివృద్ధి చెందితే సమ్మిళిత అభివృద్ధి అవుతుంది. అన్నివర్గాల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి. ముఖ్యంగా కేవలం పెన్షన్ల పంపిణీ, కిలో రూపాయి బియ్యం వంటివే అభివృద్ధి కావు. ఇవి ఓ రకంగా అభివృద్ధిని దెబ్బతీసేవిగానే చూడాలి. సంక్షేమంతో పాటు అభివృద్ధి జరిగినప్పుడే ఆర్థిక పురోగతి సాధ్యం.ఆంధ్రప్రదేశ్‌లో 17 శాతం దళితులు, 6 శాతం గిరిజనులు, 9 శాతం మైనారిటీలు, 47 శాతం బి.సిలు ఉన్నారు. సబప్లాన్ ఉన్నప్పటికి దళితులు, గిరిజనుల అభివృద్ధి ఆశించిన విధంగా లేదు. డెల్టా ప్రాంతాలలో దళితులకు కనీసం స్మశానాలు కూడా లేని ఎన్నో గ్రామాలు ఉన్నాయి. గిరిజన ప్రాంతాలలో వైద్య సదుపాయాలు అందక కిలోమీటర్ల దూరం నడచి వెళుతున్నారు. ఇవన్నీ పట్టింపులేని అంశాలుగా మారాయని లెఫ్ట్ నేతలు మండిపడుతున్నారు. రాష్ట్రంలో సహజ వనరులను ఉపయోగించుకొని సుస్థిర అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని సిపిఐ నేత రామకృష్ణ అన్నారు. సహజ వనరులు దోపిడీ చేయడానికి అభివృద్ధి పేరుతో పర్యావరణ విధ్వంసానికి ప్రయత్నం జరుగుతున్నది. రాష్ట్రంలో కడప జిల్లాతో సహా అనేక ప్రాంతాలలో జరుగుతున్న మట్టి,యేరునియం తవ్వకాలు దీనికి ఒక ఉదాహరణ. ఉత్తరాంధ్రలో బాక్సైట్ గనులను దోపిడీ చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారు. ఇసుక



మాఫియా ప్రకృతిని, నదులను నాశనం చేస్తున్నది. అటవీ ప్రాంతాన్ని విధ్వంసం చేస్తున్నారు. రాష్ట్రంలో అటవీ ప్రాంతం 19 శాతం మాత్రమే ఉన్నది. పర్యావరణ సమతుల్యానికి 33 శాతం అడవులు అవసరం. ప్రకృతి వనరులను కాపాడుకొంటూ భావితరాలకు ఉపయోగపడే విధంగా సుస్థిర అభివృద్ధి కొనసాగించాలి. భూసమస్యలపై నియమించిన కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు అమలు జరగలేదు. భూ కేంద్రీకరణ కొనసాగుతూనే ఉన్నది. భూ పంపిణీ గురించి ప్రభుత్వాలు మాట్లాడడం లేదు. ల్గ÷తు ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. ఆత్మహత్యలు చేసుకున్న వారిలో కౌలు రైతులే ఎక్కువ. 2011లో చేసిన కౌలు రైతుల రక్షణ చట్టం కౌలు రైతుల ప్రయోజనాలను కాపాడలేక పోయింది.

భూయజమానులు కౌలు రైతులతో రాత పూర్వక ఒప్పందానికి సిద్ధంగా లేరు. రైతు భరోసా పథకం కూడా కౌలు రైతులకు ఉపయోగకరంగా లేదు. దళితులు, గిరిజనులు మొదలగు సామాజిక వర్గాల అభివృద్ధి భూ సమస్యతో ముడిపడి ఉన్నది. విద్యారంగంలో రెండు సమాంతర వ్యవస్థలు కొనసాగుతున్నాయి. బడికి వెళ్లే 70 లక్షల మంది పిల్లలలో 38 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలలో, 32 లక్షల మంది ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్ట పరచాలి. 'అమ్మ ఒడి' వంటి పథకాలు విద్యా రంగంలో మౌలిక మార్పులకు దోహదపడవు. ఉన్నత విద్యారంగం, ఇంటర్ విద్యను మార్కెట్ శక్తుల నుంచి విముక్తి చేయాలన్న సూచనలు ఉన్నాయి. వైద్య, ఆరోగ్య రంగంలో రాష్ట్రంలో 1134 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 21 బోధన ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు పని చేస్తున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులలో మౌలిక వసతులు, డాక్టర్ల కొరత సమస్యలు వున్నాయి. ఆరోగ్యశ్రీ ఉన్నప్పటికీ ప్రజలకు ఉపశమనం లేదు. ప్రభుత్వం ఆస్పత్రులను పటిష్ట పరచాల్సి ఉంది. ÷ూష్ట్రంలో సమగ్రాభివృద్ధి సాధించాలంటే వివిధ ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలి.

# తొలకరితో సాగుకు రైతుల సన్నద్ధం

- **విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి**

**కర్నూలు,జూన్3( వెలుతురు):**

ఖరీఫ్ సీజన్ ఈ నెల నుంచే ప్రారంభం అవుతుంది. తొలకరి వర్షాలు పడడంతో రైతులు ఖరీఫ్ సేద్యాన్ని ప్రారంభించేందుకు రంగంలోకి దిగారు. ఇంకా ధాన్యం అమ్ముడు పని రైతులు అలు అసవ్థలు పడుతూనే కొత్త సాగుకు సిద్ధపడుతున్నారు. పంటల సాగు నిమిత్తం పెట్టుబడుల కోసం రైతుల వేట ప్రారంభం అవుతుంది.ఖరీఫ్ సీజన్ ఒకే సారి ప్రారంభం కావడంతో రైతులకు ఏటా భారం పడుతుంది. వ్యవసాయానికి సంబంధించి జూన్ నెల రైతులను కలవర పెడుతుంది. ఖరీఫ్ సీజన్ ఈ సమయంలోనే ప్రాంభం అవుతుంది. తొలకరి చినుకుల రాకతో పొలం పనులు ప్రారంభం అవుతాయి. ఇప్పటికే కురిసిన ముందస్తు వర్షాలతో రైతులు వేసవి దుక్కుల పనుల్లో నిమగం అయ్యారు. రాయలసీమలో సబ్సిడీ వేరుశనగ విత్తనకాయలకు సంబంధించి రిజస్ట్రేషన్ పనులు మొదలయ్యాయి. గతేడాది సరిగా పంటలు చేతికందక పెట్టుబడులు కూడా చేతికి రాలేదు. ఉద్యానవన రైతులు కూడా దిగుబడులు రాక నష్టాలను చవిచూశారు. ఈ నేపథ్యంలో రైతుల చేతిలో చిల్లిగవ్వలేకుండానే వ్యవసాయ పనులను ప్రారంభించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. విత్తనాలు, పురుగు మందుల కొనుగోలు, పొలం పనులు, కూలీలు ఇతరత్రా వాటికి ఎకరాకు రూ.30వేల వరకు పెట్టు-బడులు ఖర్చు చేయాల్సి ఉంది. చేతిలో చిల్లిగవ్వ లేక రైతులు పంట సాగుకోసం అప్పులు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇక అన్నదాత సుఖీభవ అమలు కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. కూటమి



ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు రైతుకు ఎలాంటి సాయం అందలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఖరీఫ్ పెట్టు-బడి రాయితీ కింద ఎకరాకు రూ.20వేలు సాయం అందించి పంట సాగును ప్రోత్సహించాలని రైతులు కోరుతున్నారు.

# మిస్ వరల్డ్ పోటీలపై దుష్ప్రచారం

- **హరీష్ వ్యాఖ్యలను ఖండించిన మంత్రి జూపల్లి**

**హైదరాబాద్,జూన్3( వెలుతురు):**



మిస్ వరల్డ్ పోటీలకు చాలా దేశాలతో పోటీపడి హైదరాబాద్ అవకాశం దక్కించుకుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. దీనిపై బిఆర్ఎస్ దుష్ప్రచారం చేయడం దారుణమని అన్నారు. ఈ పోటీలతో తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలు, హస్తకళల గొప్పతనం ప్రపంచానికి తెలిసిందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో జూపల్లి మాట్లాడారు. ఈ సందర్భంగా భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలపై మంత్రి స్పందించారు. భారాస చేసిన ప్రతి ఆరోపణపై బహిరంగ చర్చకు నేను సిద్ధం అని ప్రకటించారు. నిజాలు తెలుసుకోకుండా విమర్శలుచేయడం సరికాదన్నారు.. మిస్ వరల్డ్ పోటీల ఖర్చుపై హరీశ్‌రావు తప్పుడు ఆరోపణలు చేశారు. రూ.31కోట్ల ఖర్చులో 21 కోట్లు- స్పాన్సర్ల ద్వారానే వచ్చింది. మరో 12 కోట్ల ఆదాయంపై ఒప్పందాలు ఉన్నాయి. రూ.200 కోట్లు ఖర్చు చేసినట్లు హరీశ్‌రావు ఆరోపిస్తున్నారు. ఆ ఆరోపణలను ఆయన నిరూపిస్తారా? అని సవాల్ విసురుతున్నా. మిస్ వరల్డ్ కంటె-స్టెంట్లకు 30 తులాల బంగారం ఇచ్చారనేది అబద్ధం. 30 తులాలు కాదు.. 3 గ్రాములు కూడా ఇవ్వలేదని జూపల్లి అన్నారు.

# భారత్‌తో సంబంధాలు పునరుద్ధరించాలి

- **వేర్పాటువాదులకు మద్దతు ఇవ్వరాదు**
- **కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్**

**న్యూఢిల్లీ,జూన్3( వెలుతురు):**

గతంలో ట్రుడో ప్రభుత్వ హయంలో భారత్‌తో సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో వాటిని చక్కదిద్దుకునే ప్రయత్నాలు కనిపిస్తున్నాయి. భారత్‌ను టార్గెట్ చేస్తున్న వేర్పాటువాద శక్తులతో సంబంధాలు తెంచుకోవాలని కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్ ఆ దేశంలోని రాజకీయ పార్టీలకు సూచించారు. భారత్‌ను విభజించాలని చూసే అరాచక శక్తులకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని రాజకీయ పార్టీలకు సూచించారు. కెనడాలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ.. ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనుకునే ఏ పార్టీ అయినా భారత్‌తో సమస్యలు సృష్టించిన వేర్పాటువాదులతో సంబంధాలు తెంచుకోకపోతే న్యూదిల్లీతో.. కెనడా ఎప్పటికీ స్నేహపూర్వక మైన, బలమైన సంబంధాలను కొనసాగించలేదన్నారు. వేర్పాటువాదులతో సంబంధాలు తెంచుకోవడానికి ఇప్పటివరకు వివిధ రాజకీయ పార్టీలు ఎందుకు ఆలస్యం చేశాయో తనకు తెలియదని హార్పర్ అన్నారు. తన పదవీకాలంలో ఇటువంటి విషయాలకు దూరంగా ఉన్నామని.. ప్రస్తుత రాజకీయ పార్టీలు కూడా అదే విధానాన్ని పాటిస్తాయని తాను భావిస్తున్నానని తెలిపారు. ఎన్నోఏళ్లుగా కెనడాకు మిత్ర దేశంగా ఉన్న భారత్‌తో తిరిగి బలమైన సంబంధాలు ఏర్పరుచుకోవాలంటే ఇప్పటివరకు కెనడాకు, భారత్‌కు ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని, జిహాదీలు, యాంటీ-సెమిటిక్‌లు, ఖలిస్థానీలు వంటి విభజన సమూహాలను ప్రోత్సహించడం ఆపాలన్నారు. ఇవి మాత్రమే ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలకు పరిష్కారమని పేర్కొన్నారు. కన్జర్వేటివ్ పార్టీ నాయకుడు హార్పర్ 2006 నుంచి 2015 వరకు కెనడా ప్రధానమంత్రిగా ఉన్నారు. 1985 జూన్ 23న ఖలిస్థానీ ఉగ్రవాదులు ఎయిర్ ఇండియా విమానం కనిష్కపై బాంబు దాడి చేసిన ఘటనపై ఆయన



ప్రధానిగా ఉన్న సమయంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటుచేశారు. రి-టైర్డ్ జస్టిస్ జాన్ మేజర్ నేతృత్వంలోని ఆ కమిషన్ జులై 16, 2010న తన నివేదికను సమర్పించింది. ఈ దాడికి దారితీసిన వైఫల్యాలకు తమ ప్రభుత్వం తరఫున అప్పట్లోనే భారత్‌కు క్షమాపణలు తెలిపారు. దశాబ్దాలతరబడి మిత్ర దేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య గత కొంతకాలంగా సంబంధాలు దెబ్బతిన్నాయి. ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందంటూ ఆయన ఆరోపించడంతో.. భారత్, కెనడాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. అనంతరం కెనడా ఎన్నికల్లో జోక్యం చేసుకోవడానికి భారత్ యత్నిస్తోందంటూ కెనడియన్ సెక్యూరిటీ-ఇంటెలిజెన్స్ సర్వీసు డిప్యూటీ డైరెక్టర్ సంచలన ప్రకటన చేశారు. దీంతో ఇరుదేశాల మధ్య దూరం మరింత పెరిగింది. కెనడా ప్రధానిగా ఉన్న మార్క్ కార్నీ ఎన్నికయిన తర్వాత ఆయన మాట్లాడుతూ.. భారత్‌తో సంబంధాలు పునరుద్ధరించుకోవడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పుడు మాజీ ప్రధాని వ్యాఖ్యలు కూడా తోడవ్వంతో సంబంధాల పునరుద్దరణలో అడుగు పడ్డట్లుగానే భావిస్తున్నారు.

# అభివృద్ధిని తట్టుకోలేకే వెన్నుపోటు దినం

- **ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు**

**భీమవరం,జూన్3( వెలుతురు):**

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ నేతలపై ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రజలకు కనిపించకూడదనే వైసీపీ నేతలు వెన్నుపోటు దినం చేస్తున్నారని మండిపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లాలో మంతెన రామరాజు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వెన్నుపోటు జగన్మోహన్‌రెడ్డి తాతా రాజారెడ్డి దగ్గర నుంచే ప్రారంభమైందని ఆరోపించారు. బీసీల దగ్గర నుంచి మైన్స్ రాజారెడ్డి లాక్కోవడం, బాబాయిని హత్య చేయడం అనేది వెన్నుపోటు- అనరా అని ప్రశ్నించారు. బాబాయ్, చెల్లి, కుటు-ంబ సభ్యుల విషయంలో జగన్మోహన్‌రెడ్డి వెన్నుపోటు- పొడిచారని ఆరోపించారు. సంవత్సరం క్రితం ఆంధ్రప్రదేశ్‌లో దారుణమైన వాతావరణం ఉందని తెలిపారు. రెండున్నర సంవత్సరాల్లో రాష్ట్రంలో అభివృద్ధి చేసి చూపిస్తామని మంతెన రామరాజు పేర్కొన్నారు.

# సైకోలను సిద్ధం చేస్తున్న జగన్

- **మండిపడ్డ ధూళిపాల్ల నరేంద్ర**

**అమరావతి,జూన్3( వెలుతురు):**

జగన్ మరోసారి సైకోలను మానసికంగా సిద్ధం చేస్తున్నారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందుల శాసనసభ్యుడు వైఎస్ జగన్ తెనాలి పర్యటనలో పోలీసు వాహనం మీద ఎక్కి వికృత చేష్టలకు పాల్పడిన సైకో అని వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి పైశాచిక సైకోలకు మద్దతు పలకడానికి వెళ్లేందుకు సిగ్గుండాలని ఫైర్ అయ్యారు. ప్రజలు దిక్కరించినా జగన్ వైఖరిలో మార్పు లేదన్నారు. జగన్ లాంటి వ్యక్తులు ప్రజల్లో తిరిగే నైతిక హక్కు, ప్రజాస్వామ్యంలో ఉండే హక్కు లేదన్నారు. జగన్ 2.0 చూపిస్తానంటూ సైకోలను ఉసిగొల్పి అరాచకాలను మళ్ళీ మొదలెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. పోలీసుల వాహనం మీద హల్‌చల్ చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ధూళిపాళ్ల నరేంద్ర డిమాండ్ చేశారు.

## వరద నీరు ఇండ్లలోకి చేరకుండా తగు జాగ్రత్తలు తీసుకొని సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి...

- కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..



**కూకట్ పల్లి జూన్ 3 వెలుతురు:**

వరద నీరు ఇండ్లలోకి చేరకుండా తగు జాగ్రత్తలు తీసుకొని సీసీ రోడ్డు నిర్మించాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సంబంధిత అధికారులకు సూచించారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో పదిహేను లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను కార్పొరేటర్ మంగళవారం కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. కాలనీ లో కొన్ని ఇండ్లు తక్కువ ఎత్తులో ఉండడంతో రోడ్డు నిర్మిస్తే ఎత్తు పెరిగి వర్షాకాలంలో ఇబ్బంది అవ్వుతుందని కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ వరద నీరు ఇండ్లలోకి చేరకుండా తగు జాగ్రత్తలు తీసుకొని సీసీ రోడ్డు నిర్మించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, మరేళ్ల శ్రీనివాస్, జి.రవి, పోశెట్టిగౌడ్, షౌకత్ అలీ మున్నా, ముజీబ్, సంగమేష్, అగ్రవాసు, మోజెస్, ఫారూఖ్, ఖలీమ్, రాజుగౌడ్, గౌస్, శ్రీను, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వెబ్ సిరీస్ ముహూర్తం షాట్ ను కెమెరా స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...

**కూకట్ పల్లి జూన్ 3 వెలుతురు:**



కృష్ణ ప్రసాద్ ప్రొడక్షన్ లో చిత్తజల్లు ప్రసాద్ దర్శకత్వం వహిస్తున్న నూతన వెబ్ సిరీస్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్ లో గల కనకదుర్గమ్మ టెంపుల్ లో తొలిరోజు షూటింగ్ జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ముహూర్తం షాట్ కు కెమెరా స్విచ్ ఆన్ చేసి, వెబ్ సిరీస్ షూటింగ్ ను ప్రారంభించి, యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, మోజెస్, సత్యనారాయణ, ప్రసాద్, ఫారూఖ్, ఖలీమ్, రాజుగౌడ్, వెబ్ సిరీస్ యూనిట్ సభ్యులు హీరో పరమేష్, హీరోయిన్ వర్ణిక, కో డైరెక్టర్ మురళీకృష్ణ, దేవకి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మరణించిన జన సైనికుల కుటుంబాలకి భీమా చెక్కులను అందజేసిన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్..



**కూకట్ పల్లి జూన్ 3 వెలుతురు:**

తెలంగాణలో ప్రమాదవశాత్తు మరణించిన జనసైనికుల కుటుంబాలకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ కూకట్పల్లి లోని జనసేన పార్టీ కార్యాలయంలో భీమా చెక్కులను అందజేశారు. జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ , ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, ఆర్కే సాగర్ చేతుల మీదుగా నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంకు చెందిన కేతావత్ హరి సింగ్, మహబూబ్ నగర్ జిల్లా గద్వాల్ నియోజకవర్గానికి చెందిన బొప్పల జమున, నల్గొండ జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గకు చెందిన కుర్ర సైదులు జన సైనికుల కుటుంబాలకు బాధిత కుటుంబానికి 5 లక్షల చొప్పున బీమా చెక్కులనును అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మరణించిన జన సైనికుల కుటుంబాలకు ఆసరా ఉండాలన్న ఆలోచనతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీసుకువచ్చిన ఈ బీమా సౌకర్యం ఎంతోమంది జనసైనికుల కుటుంబాలకు భరోసాను కల్పిస్తుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళ విభాగం కావ్య మండపాక, యడమ రాజేష్, కొల్లా శంకర్, సరి కొప్పుల నాగేశ్వరరావు, సాంబశివుడు , మహబూబ్ , శ్రీను నియోజకవర్గ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా డలాస్ లో మహాత్మా గాంధీకి నివాళులర్పించిన కార్పొరేటర్ రోజా దేవి రంగారావు..

**కూకట్ పల్లి జూన్ 3 వెలుతురు:**

అమెరికా డలాస్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ కార్యక్రమ వేడుకల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తన్నీరు మహేష్ ,జెడ్పిటిసి మాజీ చైర్మన్ గండ్ర జ్యోతి లతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు మహాత్మగాంధీ మెమోరియల్ పార్క్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.



## లిక్కర్ స్కాం కేసులో జైలుకు వెళ్లి వచ్చిన కవిత నీతులు చెబుతుంటే...

# దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది...

సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఎంతటి వారైనా అవినీతి చేస్తే శిక్ష తప్పదు

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం....



**కూకట్ పల్లి జూన్ 3 వెలుతురు:**

100 కోట్ల లిక్కర్ స్కామ్ కేసులో జైలుకు వెళ్లి వచ్చిన కవిత నీతులు చెప్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. మంగళవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ నీ బాపుకు నోటీసులు ఇస్తే నీకెందుకు అంత ఉలుకు.. విచారణకి రమ్మంటే ఎందుకింత గుబులు, వెళితే ఎక్కడ దొరికిపోతామో అని టెన్షన్ పట్టుకుందా ...? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు పది సంవత్సరాలు మీ డ్రామాలు, రాచరిక పోకడలు భరించారు మీకు గుణపాఠం చెప్పారు ఇకనైనా కవిత మీ డ్రామాలు బంద్ చేయాలి అని మళ్లి కొత్త డ్రామాలు తెరలేపొద్దని సత్యం శ్రీరంగం అన్నారు. మీ నాయన కు నోటీసులు ఇచ్చారని ఇందిరా పార్క్ దగ్గర ధర్నా చేస్తా అనడంపై మీ హయాంలో మీ నాయన ధర్నా చౌక్ ఎత్తేసారు కదా, దేనికి ధర్నా చేస్తావు కొత్తగా అమరవీరులు గుర్తుకొస్తున్నారు ధర్నా చౌక్ గుర్తుకొస్తుంది అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మీ కుటుంబం, మీరు ధర్నా చౌక్ దగ్గర ధర్నా చేయాలంటే ఇప్పటి నుండి రోజు మార్చి రోజు చేయాల్సిందే ఇంకా నోటీసులు వస్తానే ఉంటాయి అంత అవినీతి చేశారని ఆయన పేర్కొన్నారు. నువ్వు మీ నాయన తో రాజకీయం చేసుకో డబ్బుల కోసం, అధికారం కోసం అంతే గాని తెలంగాణ అమర వీరులను పావులుగా చేయొద్దు అన్నారు. మీ నాయన మేధస్సు రంగరించి ప్రజా ప్రయోజనాల కోసం కట్టిన ప్రాజెక్ట్ అయితే.. కట్టిన మూడేళ్ల కే ఎందుకు కుంగింది చెప్పాలని, మిషన్ కాకతీయ, ధరణిలో, మిషన్ భగీరథ, ప్రాజెక్ట్ కట్టడాల్లో, లిక్కర్ స్కాం ఎన్ని కోట్లు దోచుకున్నారో చెప్పాలి, అంతే కానీ కొత్తగా ధర్నా డ్రామాలు చేయొద్దు మీ అవినీతి విషయం ప్రజలందరికి తెలుసు అన్నారు. మీకు అమరవీరుల ఉసురు తగిలిందన్నారు. రేపు ఈ తెలంగాణ రాష్టంలో ప్రజాస్వామ్య చరిత్రలో తెలంగాణ రాష్టం ఆవిర్భావం తరువాత ఒకప్పటి ప్రతిపక్ష నాయకుడు, ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోజు చెప్పిందే జరుగుతుంది ఎంతటి అవినీతి పరులైన సరే ఎక్కడ దాక్కున్నా సరే పిలిపించి న్యాయస్థానం ముందు నిలబెడతానని ప్రభాకర్ రావు మీరు ఏ దేశంలో దాక్కున్నా తెలంగాణకు పిలిపిస్తా చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది అని అన్నాడని గుర్తు చేశారు. ఈ రోజు అదే జరుగుతుంది అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అయినాసరే కమిషన్ ముందు, అమెరికా నుండి వస్తూ సిట్ ముందు ఫోన్ ట్యాపింగ్ నిందితుడు ప్రభాకర్ రావు హాజరు కాబోతున్నారు అని, కెసిఆర్ 5 తేదీన కాదు 11 తేదీన వస్తానని చెప్పారని అన్నారు. మీ నిజాయితీని నిరూపించుకోవడానికి మీకు ఒక మంచి అవకాశం వచ్చిందని అన్నారు. ఈ కాళేశ్వరం ప్రాజెక్టు స్కాములో పాలు పంచుకున్న ఈటెల రాజేందర్, హరీష్ రావు, మీ నిజాయితీ నిరూపించుకొనే అవకాశం దొరికిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏదో ఒక దగ్గర ముగింపు పలకాలి కొత్తగా రాష్టం ఏర్పడితే ఇన్ని లక్షల కోట్ల అవినీతి జరిగి, ఫోన్ ట్యాపింగ్ చేసి అనేక కుటుంబాలలో చిచ్చు పెట్టి, బ్లాక్ మెయిల్ చేసి, ప్రతిపక్ష నాయకులకు నిద్రలేకుండా చేసి, వారు చేసే పనులను తెలుసుకోని రాజకీయంగా వాడుకున్న దుర్మార్గమైన చర్య ఈ తెలంగాణ రాష్టంలో జరిగితే దేశం మొత్తం ఉలిక్కిపడింది అని అన్నారు. ఈ రోజు ముఖ్యమంత్రిగా ప్రభుత్వ నేతగా వారిని చట్టం ముందు ఎవరైనా సమానులే చట్టం తనపని తాను చేసుకుపోతుంది అని మాజీ ముఖ్యమంత్రి అయిన, ఎంతటి అధికారులైన ఒకటేనని ఈ ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతుంది ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో శుభా పరిణామం అని అన్నారు. కల్వకుంట్ల కుటుంబంలో కలహాలు ముక్కలైన కారు పార్టీ కేటీఆర్, కవిత మధ్య కొట్లాట, తీర్చలేక తల పట్టుకున్న కేసీఆర్, భారత సమితి అందుకే ఫాంహౌస్కే పరిమితమైన దొర. ఇంటినే సక్కదిద్దనోడు రాష్ట్రాన్ని మళ్ళీ ఏలుతాడంట ! అని విమర్శించారు. ఇప్పుడు వెనకడుగు వేస్తే ఇలాంటి అవకాశం రాక పోవచ్చని కవిత ఆలోచన గా కనిపిస్తుంది అని అన్నారు. వత్తిడులకు లొంగిపోతే భవిష్యత్తులో పార్టీ లో తనకు స్థానం ఉండదని కవిత భయం పట్టిందని బీఆర్ఎస్ వీక్ అయితే బీజేపీ లబ్ధి పొందుతుందని తెలంగాణ రాక ముందు వసూళ్ల కోసం వాడుకున్న సంస్థ జాగృతి అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ వచ్చాక రైతులకు సహాయం చేస్తామని అన్నారని కవిత ఇప్పటిదాకా బీసీ, ఎస్సీలకు నయాపైసా సహాయం చేయలేదని స్వార్ధ రాజకీయాల కోసమే బిసి నినాదం ఎత్తుకుందన్నారు. బీసీల కోసం మాట్లాడుతున్న కవిత జాగృతిని బీసీల చేతిలో పెట్టలేదని ప్రశ్నించారు. కవిత చేయని దందా, స్కాం లేదని విమర్శించారు. బతుకమ్మ పేరుతో కవిత బతుకనేర్చిందని.. కేసుల నుండి బయట పడాలంటే కవితకి బీజేపీ సహకారం అవసరం ఉందన్నారు. తాగుడు వల్ల ఆడబిడ్డల పుస్తేలతాడులు తెగుతున్నాయని అన్నారు. జై తెలంగాణ అని పిడికిలి బిగించి దోచుకున్నది కేసీఆర్ ఫ్యామిలీ కదా అని ప్రశ్నించారు. కవిత ఏ వ్యాపారం చేసిందని కోట్ల రూపాయలు సంపాదించిందన్నారు. అవినీతి సొమ్మును జాగ్రత్తగా కాపాడుకోవడానికే కవిత జాగృతిని బలోపేతం చేస్తోందని, సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్, కేటీఆర్, కవిత మీ బ్రతుకులు ఎలా ఉండేవి అని ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు.

# వ్యాధుల నియంత్రణపై ముందస్తు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 03**

వర్షాకాలం సమీపిస్తున్నందున జిల్లాలో కీటకజనిత వ్యాధులు, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. హరీప్రజ్యోతో కలిసి గూగుల్ మీట్ ద్వారా పంచాయతీరాజ్, మున్సిపల్, సంక్షేమం, వెనుకబడిన తరగతులు అభివృద్ధి, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి శాఖల అధికారులు, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, విద్య, వైద్య శాఖల అధికారులు, వైద్యాధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కీటకజనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్గున్యా ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ జ్వరం బాధితులకు తమ పరిధిలోనే వైద్య సేవలు అందించాలని, రక్త పరీక్ష కిట్లు, మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో ఆశ, ఆరోగ్య కార్యకర్తల ద్వారా ఇంటింటికి తిరిగి ఫ్రై డే డ్రై డే నిర్వహించేలా చైతన్యపరచాలని, నివాస పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా మున్సిపల్, గ్రామపంచాయితీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నమోదైన జ్వరం బాధితుల వివరాలను మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులకు సమాచారం అందించాలని, తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న హైరిస్క్ ప్రాంతాలలో ఫాగింగ్, ఆయిల్ బాల్స్ పిచికారీ కార్యక్రమాలు చేపట్టాలని, యాంటీ ల్వారాలను నిరోధించేందుకు ఇంటి చుట్టూ, పరిసర ప్రాంతాలలోని నీటి నిల్వలను తొలగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, త్రాగునీటి వనరులలో క్లోరినేషన్ చేయాలని తెలిపారు. సంక్షేమశాఖల అధికారులు తమ పరిధిలోని వసతి గృహాలలో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తి చేసేలా దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో 20 పడకలతో ప్రత్యేకంగా జ్వరం వార్డును ఏర్పాటు చేయాలని, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, చెన్నూర్ సామాజిక ఆసుపత్రులలో సైతం తగు చర్యలు తీసుకోవాలని, వైద్య శిబిరాలలో, వసతిగృహాలలో కాలపరిమితి ముగిసిన మందులను ఉంచకూడదని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులలో పాము, తేలు, కుక్క కాటు మందులను అందుబాటులో ఉంచాలని, జిల్లాలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ను ఏర్పాటు చేయాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ఆధ్వర్యంలో ఎపిడమిక్ టీమ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జ్వరం కేసులు అధికంగా నమోదవుతున్నందున వార్డుల వారిగా చర్యలు చేపట్టాలని, మున్సిపల్, వైద్య శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి, సామాజిక ఆరోగ్య కేంద్రాల ఆర్.ఎం.ఓ. వివరాలు, మొబైల్ నంబర్లు ఆయా ఆసుపత్రులలో ప్రజలకు తెలిసే విధంగా ప్రదర్శించాలని తెలిపారు. పారిశుద్ధ్యం, వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై మున్సిపాలిటీలు, గ్రామాలలో ప్రజలకు తెలిసే విధంగా టాం-టాం నిర్వహించాలని, ప్రసార, ప్రచార సాధనాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని, కళాజాత కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను నిబంధనల ప్రకారం త్వరగా భర్తీ చేసి ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య-ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ అధికారులు, సబ్-యూనిట్ అధికారులు, వైద్యాధికారులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు విత్తన వినియోగంపై అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 03**

రానున్న వానాకాలం పంటల సాగులో రైతులకు విత్తన వినియోగంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి కల్పనతో కలిసి మండల వ్యవసాయ అధికారులు, ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందుల డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు, రిటైలర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వానాకాలం పంటల సాగులో విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల కొనుగోలు, వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. సీజన్లో పంట సాగుకు అవసరమైన వరి, పత్తి విత్తనాల లభ్యతను పరిశీలించుకొని ఏదైనా కొరత ఉన్నట్లయితే ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. వర్షాలు, విత్తనాలు నాటడం, ఎరువుల వినియోగం అంశాలపై రైతులకు అవసరమైన మెళకువలను అందించాలని, నకిలీ /నిషేధిత విత్తనాలు, ఎరువుల వినియోగం కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. విత్తనాలు, ఎరువుల దుకాణాలలో రైతులు కొనుగోలు చేసిన సమయంలో సంబంధిత అంశాలతో కూడిన రశీదు జారీ చేయాలని, ప్రతి షాపులో ఉన్న నిల్వలు, విక్రయ వివరాలు, రిజిస్టర్లో నమోదు చేయాలని, రైతులకు తెలిసే విధంగా ధరల పట్టిక, పూర్తి వివరాలు నోటీస్ బోర్డు ద్వారా ప్రదర్శించాలని తెలిపారు. ఈ-పాస్ యంత్రంలో నమోదు చేసి ప్రకారం నిల్వలు ఉండాలని, ఎలాంటి తేడాలు ఉండకూడదని తెలిపారు. జిల్లాలో అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఒక్కసారిగా విక్రయించకుండా అవసరం తెలుసుకొని తదనుగుణంగా విక్రయాలు జరుపాలని తెలిపారు. ఎరువులు, క్రిమిసంహారక మందుల విక్రయ సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, అర్హత గల రైతులకు మాత్రమే విక్రయించాలని తెలిపారు. ఇప్పటి వరకు దాదాపుగా పత్తి విత్తనాలు అందించడం జరిగిందని, సరిపడా నిల్వలు ఉన్నాయని, అవసరమైన రైతులు తీసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వంచే గుర్తించబడిన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు మాత్రమే విక్రయించాలని, నకిలీ / నిషేధిత అంశాలను విక్రయించినట్లయితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నెక్స్ట్ వేవ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐఏటి) వర్సిటీ పై చర్యలు తీసుకోవాలి.

- బీసీ నేత జాజుల లింగంగౌడ్ డిమాండ్

**హైదరాబాద్ వెలుతురు జూన్ 03:**

ఇంజనీరింగ్ విద్య పేరుతో నకిలీ బీటెక్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసి లక్షల రూపాయలు దోచుకుంటూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్న ఇంజనీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ అఖిల భారత సాంకేతిక మండలి (ఏఐసిటిఈ) నుంచి గాని జేఎన్టీయూ నుంచి గాని ఎలాంటి అనుమతులు లేకుండా క్యాంపస్లు తెరిచి వందలాది మంది విద్యార్థుల నుంచి లక్షల రూపాయలు కట్టించుకుని అడ్మిషన్లు తీసుకుంటు,కమర్షియల్ కాంప్లెక్స్ లలో ప్రైవేట్ అపార్ట్మెంట్లలో ప్రైవేట్ యూనివర్సిటీతో ఎంఓయూ (మెమొరండమ్ ఆఫ్ అండర్ స్టాండింగ్) కూర్చుకొని సిఎస్సి కోర్సుల్లో అడ్మిషన్లు తీసుకుంటూ క్లాసులు సైతం నిర్వహిస్తున్నారు ఇలా కుదుర్చుకొని కోలాబరేషన్లు అడ్మిషన్లు తీసుకోవడం ఉన్నత విద్యా మండలికి వ్యతిరేకం అని తెలిసినా ఉన్నత విద్యా మండలి అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

# సింగరేణి భవిష్యత్ కు బంగారు బాటలు

- సంస్థ సీఎండీ ఎన్.బలరామ్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 03**

సింగరేణి భవిష్యత్ కు బంగారు బాటలు వేద్దాం అన్ని ఏరియాల్లోనూ నూతన గనుల సాధనకు ముమ్మర ప్రయత్నాలు కంపెనీ అభివృద్ధికి ప్రతీ ఏరియా జీఎం ప్రణాళికలు సిద్ధం చేయాలి ఉత్పత్తి, నాణ్యత, బొగ్గు రవాణాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి ఉద్యోగుల, అధికారుల పని గంటలపై, క్రమశిక్షణపై శ్రద్ధ వహించాలి ప్రాజెక్టులను త్వరితగతిన ప్రారంభించేందుకు అటవీ, ఇతర అనుమతులు సత్వరమే సాధించుకోవాలి ఆయా ఏరియాల ప్రస్తుత భవిష్యత్ ప్రాజెక్టులపై జీఎం లకు సీఎండీ ఎన్.బలరామ్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించరు కంపెనీ తొలిసారిగా కొత్తగూడెం ప్రధాన కార్యాలయం నుంచి ఒక్కో జీఎంతో ప్రత్యక్ష సమీక్ష సింగరేణి హెడ్డాఫీసు, కొత్తగూడెం, జూన్ 3, 2025 సింగరేణి సంస్థలోని 12 ఏరియాల ప్రస్తుత గనుల పరిస్థితి, భవిష్యత్ లో చేపట్టబోయే గనుల సాధన కు అవలంబించాల్సిన కార్యాచరణపై సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లి సమీక్షలు నిర్వహిస్తూ అధికారులు, ఉద్యోగులకు కర్తవ్య బోధచేస్తున్నారు. ఇందులో భాగంగా సంస్థ ప్రధాన కార్యాలయమైన కొత్తగూడెంలోనే ఉంటూ ఉద్యోగులందరినీ కలుస్తూ వారిలో స్ఫూర్తి నింపుతున్నారు. ఇటీవల కంపెనీలోని మేనేజర్ స్థాయి అధికారులతో, అలాగే కంపెనీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ లైసన్ అధికారులతో, ఉద్యోగ సంఘాల నాయకులతో మాట్లాడిన సీఎండీ... మంగళవారం ఏరియా జీఎంలతో ఎప్పుడూ లేని విధంగా ఒక్కొక్కరితో ప్రత్యక్షంగా సమీక్ష నిర్వహించి భవిష్యత్ పై దిశా నిర్దేశం చేశారు. ఏరియా జీఎంలతో తొలిసారిగా




సుదీర్ఘంగా 10 గంటల పాటు ప్రత్యక్ష సమీక్ష నిర్వహించారు. కంపెనీ విస్తరణపై అలాగే కంపెనీ ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారంలో ఏరియా జీఎం లు పోషించాల్సిన పాత్రను కూలంకశంగా వివరించారు. ఆయా ఏరియాల్లో ఉన్న సమస్యలు, వాటికి సంబంధించిన పరిష్కారాలను సూచిస్తూ సమీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా ఉత్పత్తి సాధనలో కీలకమైన ఓవర్ బర్డెన్ తొలగింపులోనూ ఎదురయ్యే సమస్యలను తొలగించేందుకు సంబంధిత కాంట్రాక్టర్లతోనూ అప్పటికప్పుడే మాట్లాడి వారి ఇబ్బందులను తొలగించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఏరియాల్లో బొగ్గు ఉత్పత్తితో పాటు రవాణాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బొగ్గు నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని స్పష్టం చేశారు. పనుల్లో సమర్థత ప్రదర్శించని వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే నూతన గనులు లేకపోతే ఇల్లందు, మణుగూరు, బెల్లంపల్లి తదితర ఏరియాల భవిష్యత్ ఉండదని, ఈ నేపథ్యంలో నూతన గనుల కోసం కూడా ప్రయత్నాలు సాగించాలన్నారు. ముఖ్యంగా అటవీ అనుమతుల సాధనలో ఎలాంటి జాప్యం జరగకూడదన్నారు. భూ గర్భ గనుల్లోనూ నష్టాల నివారణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కంపెనీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శాంతిఖని, అడ్రియాలా లాంగ్ వాల్ ప్రాజెక్టులో నష్టాల నివారణకు ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉద్యోగులు యంత్రాలతో షిఫ్ట్ లో పూర్తి పనిగంటలు పనిచేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండే వారిని అవసరమైతే తొలగించాలని కూడా ఆయన ఆదేశించారు. గైర్హాజరు శాతాన్ని గణనీయంగా తగ్గించాలని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని కూడా ఆయన సూచించారు. నైనీ లో బొగ్గు ఉత్పత్తి పైనా ఈ సందర్భంగా సమీక్షించారు. బొగ్గు రవాణాను సాఫీగా చేయాలన్నారు. నాణ్యత పెంపుదల చర్యలో భాగంగా సత్తుపల్లి వద్ద ఒక కోల్ వాషెరీ ఏర్పాటుకు గల అవకాశాలను కూడా పరిశీలించాలని కోరారు. కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారా యణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ మరియు పర్సనల్ కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్మెంట్ యస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ సి.పి.పి. ఎ.మనోహర్, ఏరియాల జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.



# రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసిల్దార్ లాల్ బహదూర్

- **రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి**
- **రామన్నపేట తాసిల్దార్ లాల్ బహదూర్**

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 03**

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ లాల్ బహదూర్ అన్నారు. మంగళవారం మండలంలోని బోగారం గ్రామంలో, నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు ఆయన పాల్గొని మాట్లాడారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు




ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూసమస్యలు, సర్వేనంబర్ మిస్సింగ్, పట్టా పాస్‌బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం,సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్- బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారుల క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు పరిష్కరించడం జరుగు తుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో కూడా అప్లై చేసుకోవచ్చన్నారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ధి త ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శోభ, సీనియర్ నాయకులు గాలయ్య, సిబ్బంది స్రవంతి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వంఇచ్చిన హామీలు అమలు చేయాలి

- మేకపోతుల వెంకటరమణ

**హైదరాబాద్ వెలుతురు జూన్ 03:**

ప్రమాద నివారణకు సేఫ్టీ మోకులు తక్షణమే ఇవ్వాలి.560 జీవో ప్రకారం ప్రతి సొసైటీ కి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలి.కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ డిమాండ్.రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది. మంగళవారం రోజున హైదరాబాద్ సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ బెల్లంకొండ వెంకటేశ్వర్లు హాజరై ప్రసంగించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు.ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు గారికి, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారికి రాష్ట్ర ప్రతినిధి బృందం ఇప్పటికే రెండుసార్లు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కానీ ఎలాంటి పురోగతి లేదన్నారు. వృత్తిలో ప్రమాదం వలన




వందలాదిమంది గీత కార్మికులు చెట్టు పై నుండి పడి చనిపోవడం, వికలాంగులు కావడం జరుగుతుంది. ప్రమాదానికి గురి అయ్యి వందలాది మంది చనిపోయారంటే ఎంత ప్రమాదమో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వంవీటి నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. టాడి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఐఏఎస్ గారి చొరవతో సేఫ్టీ రోప్ 2022 లో యాదగిరిగుట్టలో రూపొందినప్పటికీ గత ప్రభుత్వం ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం కూడా జాప్యం చేస్తుంది. తక్షణమే ఇచ్చి గీత కార్మికులకు ప్రాణ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు పది లక్షలు రూపాయలు ఎక్స్ గ్రేషియా నెలరోజుల లోపు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడుస్తున్నఇప్పటివరకు ఎవరికీ ఇవ్వలేదు.ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదు. మెడికల్ బోర్డు విధానం తొలగించలేదు. ఎక్సైజ్ మినిస్టర్ జూపల్లి కృష్ణారావు తక్షణమే వీటిపై స్పందించాలి, టాడి కార్పొరేషన్ నుండి ఇచ్చే తక్షణ సహాయం తీవ్ర జాప్యం జరిగింది వాటిని వెంటనే అందివ్వాలి. ప్రతి జిల్లాలో నీరా, తాటి ,ఈత ,ఉత్పత్తుల పరిశ్రమ లనుఏర్పాటు చేసి యువతి యువకులకు ఉపాధి కల్పించాలనీ అన్నారు.చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి జీవో నెంబర్ 560 ప్రకారం 5 ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలి. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఆగస్టు 18 లోపు నిర్మించాలి. జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలి.50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుని కి 4,000 రూపాయల పెన్షన్ ఇవ్వాలి. ఏజెన్సీ ప్రాంతాలలో కల్లు సొసైటీలను పునరుద్ధరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీల అమలుకై జూన్, జూలై నెలలలో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది కల్లుగీత కార్మికులతో ఆందోళన పోరాటాలు చేస్తామని ఆ న్నారు ఈ సమావేశం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు వి వెంకట నర్సయ్య గౌని వెంకన్న బాల్న వెంకట మల్లయ్య పామనుగుళ్ల అచ్చాలురాష్ట్ర కార్యదర్శులు చౌగానీ సీతారాములు బూడిద గోపి ఎస్ రమేష్ గౌడ్ మడ్డి అంజిబాబుతదితరులు పాల్గొన్నారు.

# నేడు మన్ననూరులో భూభారతి రెవెన్యూ సదస్సు

- **పాల్గొననున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



**వెలుతురు న్యూస్, అమ్రాబాద్:**

మండలంలోని మన్ననూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి రెవెన్యూ సదస్సు గ్రామంలోని రైతు వేదికలో ఉదయం 11 గంటలకు జరుగుతుందని రైతుల యొక్క భూ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించడం కోసం రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిట్టల సురేష్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అచ్చంపేట గౌరవ శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరవుతున్నారని హాయ్ అన్న తెలిపారు. ఏమైనా భూ సమస్యలు ఉంటే భూభారతి రెవెన్యూ సదస్సు ద్వారా రెవిన్యూ అధికారుల ద్వారా ప్రజలు, రైతులు, భూభాధితులు, భూమి సమస్యలు దరఖాస్తు ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నేతన్నకు భరోసా పథకం

- **రూ. 48.00 కోట్లు కేటాయింపు**
- **మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి**

**హైదరాబాద్,జూన్ 3( వెలుతురు):**

నేత కార్మికుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులోభాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన తెలంగాణ చేనేత అభయహస్తంలో భాగంగా తెలంగాణ నేతన్నకు భరోసా పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇందుకోసం బడ్జెట్ రూ. 48.00 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా జియో ట్యాగ్ చేయబడిన మగ్గాలపై పనిచేస్తున్న కార్మికులకు మరియు అనుబంధ కార్మికులకు వేతన ప్రోత్సాహకం కింద గరిష్టంగా సంవత్సరానికి నేత కార్మికులకు రూ. 18,000 , అనుబంధ కార్మికులకు రూ. 6,000 అందించడం జరుగుతుందన్నారు. దీంతో దాదాపు 40,000 మంది చేనేత మరియు అనుబంధ కార్మికులు లబ్ధి పొందుతారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలకు ప్రత్యేకంగా తయారుచేయబడిన యూనిక్ లోగోను జతచేయడం జరుగుతుందని, తద్వారా చేనేత ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలను మరియు నేత కార్మికుని వివరాలను వినియోగదారులు తెలుసుకోవచ్చు. దీంతో తెలంగాణ చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ పెరిగే అవకాశాలు ఏర్పడతాయని మంత్రిగారు తెలియజేశారు. ఈ పథకం నేత



మరియు అనుబంధ కార్మికులందరికీ వర్తిస్తుంది. 18 సంవత్సరాలు నిండి జియో ట్యాగ్ చేయబడిన మరమగ్గాలపై పనిచేసే కార్మికులు మరియు ప్రీలూమ్, ప్రిపరేటరి పనులైన డైయింగ్, – టైయింగ్, డిజైనింగ్, వార్పింగ్, వైండింగ్, సైజింగ్ మొదలైన అనుబంధ పనులు చేసే కార్మికులు, చేనేత వృత్తి ద్వారా వారి వార్షిక ఆదాయంలో కనీసం 50 శాతం పొందుతున్నవారు అర్హులు. ఈ పథకం కింద జియో ట్యాగ్ చేయబడిన మగ్గాల ద్వారా వార్పులలో కనీసం 50 శాతం కంటే ఎక్కువ పూర్తి చేసిన నేత మరియు అనుబంధ కార్మికులకు నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలోకి వేతన ప్రోత్సాహకం కింద సంవత్సరానికి రెండు విడతలుగా ఏప్రిల్ నుండి సెప్టెంబర్ మరియు అక్టోబర్ నుండి మార్చి నేత కార్మికునికి రూ. 9,000, అనుబంధ కార్మికునికి రూ. 3,000 జమ చేయడం జరుగుతుంది. అయితే మొదటి విడతలో 50 శాతం వార్పులు పూర్తి చేయని వారు, రెండో విడతలో పూర్తి చేసినట్లతే మొత్తం ప్రోత్సాహకం సంవత్సరాంతంలో చేనేత మరియు అనుబంధ కార్మికులకు అందించబడుతుందని మంత్రి తెలిపారు.

# షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారిగా దుర్గాప్రసాద్ కు పూర్తి అదనపు బాధ్యతలు

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 03**



జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారిగా షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్ పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. కాగా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులుగా పని చేసిన పోటు రవీందర్రెడ్డి మే 31వ తేదీన పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒక్కరు మృతి, మరొక్కరికి గాయాలు

- **తాండూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కిరణ్ కుమార్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 03**



తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం పెగడపల్లి సమీపంలోని పత్తి జిన్నింగ్ మిల్లు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో భూక్య రాజేశ్ ట్రాక్టర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం బెల్లంపల్లి నుండి ఆసిఫాబాద్ కు వెళ్తున్న ట్రాక్టర్ వెనుక నుండి వస్తున్న లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది.ఈ ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ రాజేష్ అక్కడికక్కడే మృతి చెందగా ప్రక్కన ఉన్న రాజు అనే వ్యక్తికి గాయాలు కాగా చికిత్స కోసం బెల్లంపల్లి ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. మృతి చెందిన రాజేశ్ సోమ గూడెం గ్రామానికి చెందిన వ్యక్తి కాగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

# బోగారం గ్రామంలో బొడ్రాయి మరియు శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం మహోత్సవం

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగకు ఆహ్వానం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 03**

బోగారం గ్రామ బొడ్రాయి మరియు శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం మహోత్సవ తృతీయ పండుగ కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను ఆహ్వానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బోగారం గ్రామ మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్, రామన్నపేట మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ యాదవ్, తాజా మాజీ ఉపసర్పంచ్ జెల్ల శ్రీనివాస్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు కోడి పాండు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అంతటి మల్లేష్ గౌడ్, కోనూరు శ్రీనివాస్ గౌడ్, బొడ్డుపల్లి రాజు, కడారి మల్లేష్, మేడి కృష్ణ, పంజాల నరేష్ గౌడ్, కోనూరు మల్లేష్( బొంత) తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆదిలాబాద్ పట్టణంలో నీటి ఎద్దడి లేకుండా ఇప్పటికే 8 నీటి ట్యాంకులను అమృత్ పథకం కింద మంజూరు చేసుకోవడం జరిగింది

- ఏమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు జూన్ 03:**

ఆదిలాబాద్ పట్టణంలో నీటి ఎద్దడి లేకుండా ఇప్పటికే 8 నీటి ట్యాంకులను అమృత్ పథకం కింద మంజూరు చేసుకోవడం జరిగిందని ఏమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. దాదాపు 5 ట్యాంకు నిర్మాణ పనులు వివిధ దశలో జరుగుతున్నాయని పేర్కొన్నారు,దఇందులో భాగంగా మంగళవారం బంగారిగూడలో ఆరు లక్షల నీటి సామర్థ్యంతో ట్యాంక్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. దీంతో బంగారిగూడలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. అదేవిధంగా పైప్ లైన్ నిర్మాణ పనుల సైతం పూర్తి చేస్తామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం చేపడతామన్నారు. కోట్ల నిధుల వ్యయంతో అదిలాబాద్ పట్టణాభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ఆదిలాబాద్ కు అమృత్ పథకం మంజూరు చేసిన ప్రధాని నరేంద్ర మోడీ గారికి సహకారం అందించిన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. అధికారుల సైతం పనులు త్వరగా చేయాలని సూచించారు.. కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్ యాదవ్ ముఖ్యరా శ్రీనివాస్ కృష్ణ అజయ్ జోగురవి మోహన్ తదితరులు పాల్గొన్నారు

# టూరిజం పర్యాటకులకు కనిపించిన పెద్దపులి

**వెలుతురు న్యూస్, అమ్రాబాద్:**



అమ్రాబాద్ మండల పరిధిలోని వటవర్లపల్లి గ్రామ పరిధిలోని అభయారణ్యంలో సఫారీ పర్యటనలకు వెళ్లిన పలువురి పర్యాటకులకు పులి కనిపించిందని అన్నారు. సఫారీ వాహనంలో వెళుతున్న పర్యాటకులకు తమ ముందు రోడ్డుపై పులి నడుచుకుంటూ వెళ్లడం దగ్గర నుండి చూసామని వారు సంతోషం వ్యక్తం చేశారు. నల్లమల పర్యటక స్థలాలలో కొన్ని రోజులుగా ప్రతిరోజు పర్యటకులకు పెద్ద పులులు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం నల్లమల అడవులలో పెద్ద పులుల సంఖ్య పెరిగిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు కోరుతున్నారు.

https://epaper.velthuru.com

హైదరాబాద్ వెలుతురు

## అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు

- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్



**మునుగోడు వెలుతురు జూన్ 03:**
అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని జీతాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని.ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల్లో మెజార్టీ బడుగు బలహీన వర్గాల ప్రజలే ఉంటారని ఎస్సీ.ఎస్టీ.బిసి హాస్టల్ లో గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్లు కు కొన్ని నెలలుగా జీతాలు రాకపోతే ఎన్ని ఇబ్బందులు పడతారో ఒక సారి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అర్థం చేసుకోవాలని.గోడ్డు చాకిరీ చేసుకుంటు సమయానికి జీతాలు ఇవ్వకపోవడం సిరి కాదన్నారు వేంటనే జీతాలు మంజూరు చేయాలని కోరారు.

## డివిజన్ లోని అన్ని చోట్ల మున్సిపల్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 03:**
మంగళవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆదేశాల మేరకు డివిజన్ లోని అన్ని చోట్ల మున్సిపల్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఫుట్పాత్ మీద ఉన్న చెత్త మరియు ట్రిమ్మింగ్ స్ట్రీట్ లైట్స్ ఇలా అన్ని డిపార్ట్మెంట్స్ తో కలిసి హిమాయత్ నగర్ డివిజన్ ఒక రోల్ మోడల్ గా చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిఎంసి మారుతీ దివాకర్, ఏఎంహెచ్ఓ డాక్టర్ హేమలత, మున్సిపల్ సిబ్బంది మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి స్వచ్ఛందంగా అసైన్డ్ పట్టా భూమిని ఇచ్చిన రైతును సన్మానించి ప్రత్యేకంగా అభినందించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు వెలుతురు జూన్ 03:**
మునుగోడు నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మునుగోడులోనే నిర్మించాలనే గౌరవ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి సంకల్పానికి ఒక్కొక్క అడుగు తోడవుతుంది. సర్వే నెంబర్ 78లో నిర్మించ తలపెట్టిన ఈ పాఠశాలకు రైతులు స్వచ్ఛందంగా తమ అసైన్డ్ పట్టా భూములను ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. మునుగోడు పట్టణానికి చెందిన మేడి ముత్తయ్య తమకున్న మూడు ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి ఇవ్వడంతో మునుగోడు లోని క్యాంపు కార్యాలయానికి మేడి ముత్తయ్యను పిలిపించుకుని సన్మానించి, ప్రత్యేక అభినందనలు తెలిపిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం- యధా భీజం తథా సస్యం కార్యక్రమంలో రైతులకు మేలు రకం జొన్నలు వడ్లు విత్తనాలను పంపిణీ చేసిన మండల వ్యవసాయ అధికారి మహేష్ రెడ్డి



**వెలుతురు న్యూస్, అమ్రాబాద్:**
అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూరులో రైతు వేదిక ప్రాంగణంలో రైతులకు "నాణ్యమైన విత్తనం రైతుకు నేస్తం-యధాబీజం తథా సస్యం" అనే కార్యక్రమం నిర్వహించామని మండల వ్యవసాయ అధికారి మహేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అమ్రాబాద్, పదర మండలాల్లోని 48 మంది రైతులకు కూనారం 1638 వడ్లు పాలెం పచ్చ జొన్నలు ఒక ఎకరానికి సరిపడా విత్తనాలు అందించామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ చరణ్ రైతులకు అవగాహన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు అందించిన ఈ నాణ్యమైన విత్తనాలను రైతులు పండించి వచ్చే సంవత్సరం రైతులు వాడుకొని తమ తోటి రైతులకు కూడా అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ మండల వ్యవసాయ అధికారి జి. మహేష్ రెడ్డి, పదర మండల వ్యవసాయ అధికారి ఈ.సూరజ్ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారులు భార్గవి, రమేష్, దేవి, మానస తదితరులు పాల్గొన్నారు.

## జైషే టాప్ కమాండర్ మౌలానా ఇసార్ మృతి

- అనుమానాస్పద స్థితిలో మృతదేహం గుర్తింపు

**ఇస్లామాబాద్,జూన 3( వెలుతురు):**
జైషే మహమ్మద్ టాప్ కమాండర్ మౌలానా అబ్దుల్ అజీజ్ ఇసార్ హతమయ్యాడు. పాకిస్థాన్‌లోని పంజాబ్ జిల్లాలో అనుమానాస్పద స్థితిలో అతను మరణించినట్టు- పలు మీడియా సంస్థలు వెల్లడించాయి. ఇండియాలో పలు ఉగ్రదాడుల ప్రధాన సూత్రధారిగా ఇసార్ ఉన్నాడు. జైషే వర్గాల సమాచారం ప్రకారం, జూన్ 2న ఇసార్ మరణించాడని, అతని మృతదేహాన్ని మంగళవారం తెల్లవారుజామున గుర్తించారని తెలుస్తోంది. గుండెపోటుతో ఆయన మరణించి ఉండచ్చని చెబుతున్నారు. అయితే నిర్దిష్టమైన కారణం ఏమిటనేది ఇంకా తెలియలేదు. పంజాబ్‌లోని బహావాల్‌పూర్‌లో ఉన్న జైషే ప్రధాన కార్యాలయం వద్ద అంత్యక్రియలు జరగనున్నాయి. ఇండియాలో పలు భారత్ వ్యతిరేక కార్యకలాపాలు, ఉగ్రదాడుల వ్యూహరచనలో ఇసార్ ప్రమేయం ఉంది. అతని మరణం వెనక అనుమానించదగిన కారణాలు ఉండొచ్చని పలువురు భద్రతా విశ్లేషకులు చెబుతున్నారు. జైషే అత్యున్నత వ్యూహకర్తలలో ఒకరైన ఇసార్ 2016 నగ్రోటా దాడితో సహా ఇండియాలో పలు ఉగ్ర కుట్రల వెనుక ఉన్నాడు. భారత వ్యతిరేక భావాలను రెచ్చగొట్టడమే లక్షంగా ఆయన ప్రసంగాలు ఉంటాయని చెబుతారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్‌తో భారత్ జరిపిన దాడిలో బహావాల్‌పూర్ జైషే ప్రధాన కార్యాలయం కూడా ఉండటం విశేషం.

# మన కష్టం మనం చేసుకుంటూ ఆత్మగౌరవంతో జీవించేదే వ్యవసాయం

- వ్యవసాయానికి ప్రధాన వనరు నీరు, ఆ నీటిని తీసుకొచ్చే బాధ్యత నాది
- కురిసిన ప్రతి వర్షపు చుక్కను ఒడిసి పట్టడానికి మొదటి దశలో 148 చెరువుల అభివృద్ధికి ఎస్టిమేషన్స్ పంపించాం
- మరోవైపు శివన్న గూడెం రిజర్వాయర్కు నీటిని తీసుకొచ్చి అక్కడి నుండి నారాయణపూర్, చౌటుప్పల్ మండలాలకు లిఫ్ట్ ద్వారా నీటిని తరలిస్తాం
- వ్యవసాయంలో కొత్త విధానాలను అవలంబిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న యువ రైతులకు శుభాకాంక్షలు
- మునుగోడులోని యువ రైతుల శిక్షణ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





**మునుగోడు వెలుతురు జూన్ 03:**
మునుగోడు లోని రైతు వేదికలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యువ రైతులకు పంటల సాగు మెలకువల పై ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ రైతుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు... మన కష్టం మనం చేసుకుంటూ ఆత్మగౌరవంతో జీవించేది వ్యవసాయమని, ఆధునిక పద్ధతులు అవలంబిస్తూ రైతులు ఎక్కువ రాబడిని పొందాలని ఆకాంక్షించారు... వ్యవసాయానికి ప్రధాన వనరు నీరెనని... ఆ నీటిని తీసుకొచ్చే బాధ్యత నాది అన్నారు... మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే విధంగా యజ్ఞం చేస్తున్నామని... ఒకవైపు శివన్న గూడెం రిజర్వాయర్ కి నీటిని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తూనే... మరోవైపు చిన్న నీటి వనరుల ద్వారా భూగర్భ జలాలు పెంచే విధంగా మొదటి దశగా 148 చెరువులను అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు.... ఉద్యానవన శాఖ రైతులు కొన్ని సమస్యలను గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు... అనంతరం ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేస్తూ ఎక్కువ దిగుబడిని సాధిస్తున్న యువ రైతులను గౌరవ ఎమ్మెల్యే సన్మానించారు... ఈ సమావేశంలో ఆధునిక పద్ధతులను అనుసరిస్తూ సాగు చేస్తూ ఎక్కువ దిగుబడిని, అధిక రాబడి ని పొందుతున్న యువ రైతుల విజయ గాధలను ఇతర రైతులకు పరిచయం చేస్తూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు... ఆధునిక పద్ధతుల ద్వారా ఉద్యానవన శాఖ సలహాలు సూచనలతో వ్యవసాయం చేస్తే అధిక రాబడి పొందవచ్చని ఈ సమావేశం ద్వారా రైతులకు విన్నవించారు... ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనంతరెడ్డి, మునుగోడు నియోజకవర్గ ఉద్యానవన శాఖ అధికారి విద్యాసాగర్, నియోజకవర్గంలోని యువ రైతులు అందరూ పాల్గొన్నారు....

# అధికారంలో లేకుంటే ఆవిర్భావంలో పాల్గొనరా

- బిజెపి-బిఆర్ఎస్ కుట్ర రాజకీయాలపై జవాబివ్వండి
- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**హైదరాబాద్,జూన్3( వెలుతురు):**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద పండగలా నిర్వహించినట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. జూన్ 2న భారాస మాత్రమే ఈ వేడుకలను నిర్వహించలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం గుర్తుంటుందా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. జూన్ 2న కేసీఆర్ బయటికి రాలేదు. కనీసం అమరవీరులకు నివాళు లర్పించలేదు. కేటీఆర్ అమెరికాకు వెళ్లారు.. ఆయనా రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనలేదు. అధికారం లేకపోతే ఈ వేడుకల్లో పాల్గొనరా,అధికారం ఇవ్వకుంటే ప్రజల్లోకి వచ్చేది లేదని భారాస నేతలు ఒక సంకేతం ఇచ్చారు. రాష్ట్రంలో 25.35 లక్షల మంది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ చేసింది. గతంలో భారాస ప్రభుత్వం రుణమాఫీని సక్రమంగా ఎప్పుడూ పూర్తి చేయలేదని ఆది శ్రీనివాస్ విమర్శించారు. బీఆర్ఎస్ బీజేపీలో విలీనం అవుతుందని ఎమ్మెల్సీ కవిత లేఖలో పేర్కొందని ఆది శ్రీనివాస్ తెలిపారు. పొత్తు పెట్టుకోకుండా ఉండటానికి బీఆర్ఎస్ ఉండాలి కదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కేడర్‌ను మభ్య పెట్టేందుకే మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతున్నారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు కలిసి కాంగ్రెస్‌ని దొంగదెబ్బ తీయాలని చూస్తున్నారని ఆరోపించారు. కవిత చెప్పిన దెయ్యాలు ఎవరో హరీష్‌రావు సమాధానం చెప్పాలని అన్నారు. పార్టీ ఇంటర్నల్ విషయాలు బయటకి చెప్పిన కవితపై చర్యలు తీసుకుంటారా అని నిలదీశారు. మాజీ సీఎం కేసీఆర్‌కి అధికారం లేకపోతే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం కూడా చేయరా అని ఆది శ్రీనివాస్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఇకపోతే వేములవాడ రాజన్న ఆలయంలో ఇటీ-వల కోడెలు మృతిచెందాయి. ఈ సంఘటన తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది. భక్తులు ఇచ్చిన కోడెలు మృతిచెందడంపై పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అయితే ఈ సంఘటనపై వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడారు. కోడెల రక్షణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అయితే కోడెలు మృతిచెందిన సంఘటనపై తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. రాజన్న ఆలయంలో కోడెల మృతిపై సమీక్ష చేశామని ఆది శ్రీనివాస్ తెలిపారు. వర్షాకాలం వ్యాధుల వల్ల కోడెలు చనిపోవడం బాధాకరమని తెలిపారు. కొందరు భక్తులు పాలు కూడా మరువని కోడెలను తీసుకువస్తున్నారని చెప్పారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని విస్తరణ చేస్తున్నామని వెల్లడించారు. పాత ఆలయం, పాత మండపాలు యధావిధిగా ఉంటాయని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

# దళిత విద్యార్థుల పేరుతో లూటీ

- ఆఎస్ ప్రవీణ్ కుమార్‌పై కాగ్ నివేదిక
- ఈ వ్యవహారంపై విజిలెన్స్ విచారణ చేయాలి
- పీసీసీ అధికార ప్రతినిధి సామా రామ్మోహన్ రెడ్డి



**హైదరాబాద్,జూన్ 3( వెలుతురు):**
తెలంగాణలో రాజకీయ వాతావరణం మరోసారి వేడెక్కింది. పీసీసీ అధికార ప్రతినిధి సామా రామ్మోహన్ రెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌పై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆర్ఎస్ ప్రవీణ్ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. దళిత విద్యార్థుల సంక్షేమ పథకాల పేరుతో నిధులను పక్కదారి మళ్లించారని ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దళిత పిల్లల పేర్ల మీద వారికి అందాల్సిన సంక్షేమ పథకాలను ఈ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లూటీ చేశారని ఆరోపించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు చెప్పి...ఆయన రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 240 మంది విద్యార్థులకు కోడింగ్ నేర్పించడానికి ఏకంగా నాలుగు కోట్లు- ఖర్చు చేశారని చెబుతున్నారని, ఇది నమ్మదగిన విషయం కాదన్నా సామా రామ్మోహన్ రెడ్డి. మూడు సంస్థల పేరుతో కోడింగ్ శిక్షణ చేపడతామన్నా, కేవలం రెండు సంస్థలకే అనుమతులు తీసుకున్నారు అంటూ మండిపడ్డారు. ఈ--టెండర్ ప్రక్రియ చేపట్టకుండా కోర్సులకు ఖర్చులు చేసినట్టు రామ్మోహన్ ఆరోపించారు. ఐఐటీ-, జేఈఈ ఆన్‌లైన్ కోర్సుల పేరుతో రూ. 20 కోట్లు ఖర్చు చేశారు. ఆర్థిక శాఖ అనుమతి లేకుండా నిధులు విడుదలయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కూడా లక్షా ఇరవై వేల మందికి ఉచితంగా కోడింగ్ శిక్షణ ఇస్తున్నామని, ఇది ప్రభుత్వం చేపట్టిన పారదర్శక కార్యక్రమమని వివరించారు. ఈ ఆరోపణలన్నీ కేంద్రం కాగ్ నివేదికలో పేర్కొన్న విషయాలేనని తెలిపారు. దళిత విద్యార్థుల పేరుతో భారీగా నిధులు మళ్లించారని, అంబేద్కర్ పేరు చెప్పుకుంటూ, ఆయన రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వమే విజిలెన్స్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇతర అంశాలపై కూడా ఆయన స్పందించారు. గత పదకొండు ఏళ్లలో ఎస్సీ గురుకులాల్లో 100 శాతం ఆక్యుపెన్సీ సాధించలేకపోయారని, ప్రస్తుతం మాత్రం అన్ని సీట్లు భర్తీ అవుతున్నాయని తెలిపారు. యూనిఫాం, దుప్పట్ల వంటి అవసరమైన సదుపాయాలనూ మరవకుండా ప్రవీణ్ వదిలి పెట్టలేదని విమర్శించారు. కంఎ÷-ట్రోల్రర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదికలో కేంద్రం పొందు పరిచిన అంశాలనే తాము బయట పెడుతున్నామన్నారు. కోడింగ్ విధానంపై ఏడాదికి రూ. 4 కోట్లు- ఖర్చు చేశారని వివరించారు. 240 మంది పిల్లలకు కోడింగ్ చేస్తే రూ. 4 కోట్లు అవుతాయా..? అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. మూడు సంస్థల పేరుతో కోడింగ్ నేర్పిస్తానంటూ రెండు సంస్థల నుంచే అనుమతి తీసుకున్నారని గుర్తు చేశారు. దీనికి ఆర్థిక శాఖ అనుమతి కూడా లేదన్నారు. దీనిపై విజిలెన్స్ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఐఐటీ-.. జేఈఈ ఆన్‌లైన్ కోర్స్‌కి రూ.20 కోట్లు- ఖర్చు పెట్టారని.. దీనికి -టెండర్ లేదు.. ఆర్థిక శాఖ అనుమతి సైతం లేదని వివరించారు.ఇప్పుడు కూడా లక్ష 20 వేల మందికి కోడింగ్‌కి తమ ప్రభుత్వం శిక్షణ ఇస్తుందని చెప్పారు. అదీ కూడా తమ ప్రభుత్వం నేర్పిస్తుందని చెప్పారు. ఆర్ ఎస్ ప్రవీణ్ ఫ్రాడ్‌పై ప్రభుతాన్ని కాగ్ నివేదిక కోరిందన్నారు. అదే విధంగా సమ్మర్ క్యాంప్‌ల పేరు మీద కూడా నిధులు పక్కదారి పట్టించారని పేర్కొన్నారు.చివరకు యూనిఫాం..దుప్పట్లు- కూడా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ వదిలి పెట్ట లేదని చెప్పారు.

## రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం

తెనాలిలో పర్యటించిన ఆయన.. నడిరోడ్డులో యువకులపై పోలీసుల థర్డ్ డిగ్రీ దాష్టికాన్ని ఖండిస్తూ మీడియాతో మాట్లాడారు. మా హయాంలో ప్రతీ వర్గానికి సంక్షేమం అందింది. కానీ, చంద్రబాబు ప్రభుత్వంలో ప్రతి వ్యవస్థ నీరుగారింది. ఫీజురీయింబర్స్‌మెంట్ కింద 3,600 కోట్ల రూపాయిలు బకాయిలు పేరుకుపోయాయి. విద్యారంగం పూర్తిగా నాశనమైంది. వైద్యరంగం దివాళా తీసింది. రైతు భరోసా లేదు. ఉచిత పంటల బీమా, ఈ-క్రాప్ లేదు. ఇలాంటి ప్రభుత్వం కొనసాగడం ఏమాత్రం మంచిది కాదు. ఎంత త్వరగా సాగనంపితే ప్రజలకు అంత మేలు. రేపు రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నాం. ప్రతీ ఒక్కరూ ఈ నిరసనల్లో పాల్గొనాలి అని జగన్ పిలుపు ఇచ్చారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పిందని.. పోలీస్ వ్యవస్థ దిగజారిపోయిందని జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. పోలీసుల చేతిలో హింసకు గురైన యువకుల కుటుంబాలను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంతో చంద్రబాబు పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు. ప్రశ్నించే గొంతులను అణగ దొక్కుతున్నారు. మాజీ మంత్రులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారు. రెడ్‌బుక్‌తో వేధించి హింసిస్తున్నారు. పోలీస్ వ్యవస్థ వికృత రూపానికి తెనాలి ఘటనే సాక్ష్యం అన్నారు. తెనాలి పోలీసుల చేతిలో దళితులు, మైనారిటీల ముగ్గురు పిల్లలు దెబ్బలు తిన్నారు. రాకేష్ హైదరాబాద్‌లో జొమాటోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఆ యువకుడు తెనాలిలోనే ఉండడం లేదు. పాత కేసులో వాయిదా కోసం తెనాలికి వచ్చాడు. రాకేష్‌ను చూడడానికి అతని స్నేహితులు వచ్చారు. వాళ్లు కూడా మంగళగిరి నుంచి వచ్చారు. జాన్ విక్టర్ జూనియర్ అడ్వకేట్. బార్ కౌన్సిల్‌లో సభ్యత్వం కూడా ఉంది. ఐతా నగర్‌లో సివిల్ డ్రెస్‌లో ఉన్న కానిస్టేబుల్ ఎవరితో గొడవ పడుతుంటే ఈ యువకులు అడ్డుకున్నారు. గొడవ పడుతున్న కానిస్టేబుల్‌ను వీళ్లు ప్రశ్నించారు. కేవలం కానిస్టేబుల్‌ను ప్రశ్నించడం వీళ్లు చేసిన తప్పా?. ఏప్రిల్ 24న కానిస్టేబుల్‌ను యువకులు ప్రశ్నించారు. 25న పోలీసులు మంగళగిరి వెళ్లి జాన్ విక్టర్, కరీముల్లాను కొట్టుకుంటూ తీసుకొచ్చారు. తెనాలి పీఎస్‌లో కూడా పడేసి కొట్టారు. ఏప్రిల్ 26న ఐతానగర్‌లో నడిరోడ్డు మీద పడేసి ముగ్గురిని చితకబాదారు. కొట్టొద్దని వేడుకున్నా పోలీసులు వదల్లేదు. యువకుల పరువు ప్రతిష్టలతో ఆడుకుంటూ పడేసికొట్టారు. విక్టర్ జేబులో కత్తి పోలీసులే పెట్టారు. ఈ వ్యవహారంలో తెనాలి టూటౌన్ సీఐ, మరో పీఎస్ సీఐ కూడా ఉన్నారు. ఇద్దరూ వీఆర్వో సమక్షంలో పంచనామా రాసుకున్నారు.

అరెస్ట్ చేసిన వాళ్లను సకాలంలో కోర్టు ముందు ప్రవేశపెట్టలేదు. ఇది చట్టాన్ని ఉల్లంఘించడం కాదా అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఈ ఘటన జరిగిన తర్వాతే ముగ్గురి మీద రౌడీషీట్ తెరిచారు. పోలీసులు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారనేది అర్థమవుతోంది. పోలీసులే తీర్పులు ఇస్తున్నారు. జరుగుతున్నది అన్యాయం అని తెలిసి కూడా.. ఎల్లో మీడియా బ్యాచ్ దారుణంగా కథనాలు ఇచ్చింది. గంజాయి బ్యాచ్, రౌడీ షీటర్లంటూ పరువు తీస్తూ కథనాలు ఇచ్చాయి. కేసులు ఎవరి మీదా అయినా ఉండొచ్చు. ఆ వ్యహారాన్ని కోర్టులు చూసుకుంటాయి. చంద్రబాబుపై 24 కేసులున్నాయని నడిరోడ్డు మీదకు తీసుకొచ్చి తన్నడం ధర్మమేనా?. పోలీసులే చట్టాన్ని ఉల్లంఘిస్తారా?. ఇలా చేసే నైతికత పోలీసులకు ఉందా? ఇది ధర్మమేనా?. పరువు, ప్రతిష్టలు తీసే హక్కు పోసులకు ఉందా?. నడిరోడ్డుపై కొట్టే హక్కు పోలీసులకు ఎవరిచ్చారు? పోయిన ఆ కుటుంబాల పరువును ఎవరు తీసుకొస్తారని జగన్ ప్రశ్నించారు. జగన్ వెంట అంబటి రాంబాబు తదితరులు ఉన్నారు.

# సార్ సైలెన్స్ వెనుక స్ట్రాటజీ..



**మెదక్, జూన్ 3 ( వెలుతురు)**

బీఆర్ఎస్. కేసీఆర్ సారథ్యంలో నడుస్తున్న ఆ పార్టీ అధికారంలో ఉన్నా..అపోజిషన్‌లో ఉన్నా..25 ఏళ్లుగా లైమ్‌లైట్‌లో ఉంటూ వస్తోంది. 14 ఏళ్ల పోరాటం, 10 పదేళ్ల అధికారమంతా..బీఆర్ఎస్, కేసీఆర్ చుట్టే తిరిగింది. ఇప్పుడు ఏడాదిన్నరగా అసలు సిసలు అపోజిషన్ రోల్‌లో ఉన్న బీఆర్ఎస్ సెంట్రిక్‌గానే రాష్ట్రంలో రాజకీయ రచ్చ నడుస్తోంది. కాకపోతే ఇప్పుడు బీఆర్ఎస్ కాస్త క్లిష్టమైన పరిస్థితులను ఫేస్ చేస్తోంది. అధికార పక్షం నుంచి కేసులు, ఆరోపణల బెడద ఓ వైపు ఉంటే..పార్టీలో ఇంటర్నల్ రచ్చ కాకరేపుతోంది. అయితే ఏం జరిగినా..ఎంత పెద్ద రచ్చ జరుగుతున్నా రెస్పాండ్ కాకపోవడం మాత్రం చర్చకు దారితీస్తోంది.కవిత లెటర్ రాశారు. ఆ లేఖ బయటికి వచ్చింది. ఆ తర్వాత ఆమె మీడియాతో మాట్లాడుతూ కోవర్టులు, దెయ్యాలన్న ప్రస్తావన తెచ్చారు. అంతటితో ఆగకుండా మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ నాతో పెట్టుకోవద్దంటూ వార్నింగ్ ఇచ్చారు.పైగా బీజేపీలో బీఆర్ఎస్ విలీనం కుట్ర అన్నారు..అయినా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం స్పందించడం లేదు. ఇది ఒక్కటే కాదు చాలా విషయాల్లో కేసీఆర్ మౌనంగానే ఉంటూ వస్తున్నారు. ఏ విషయంలోనూ ఆయన పెద్దగా రెస్పాండ్ కావడం లేదు. పార్టీలో ఇంత హడావుడి నడుస్తున్నా ఆయన ఎందుకు రియాక్ట్ కావడం లేదో ఆ పార్టీ నేతలకు అస్సలు అంతు చిక్కడం లేదట.కూతురు కవిత లిక్కర్ కేసులో విచారణ ఎదుర్కోవడం, తీహార్ జైలుకు వెళ్లి రావడం జరిగినా కేసీఆర్ పెద్దగా స్పందించలేదు. కేటీఆర్ ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ, ఈడీ విచారణను ఫేస్ చేశారు. ఇప్పుడు మరోసారి ఆయనకు ఏసీబీ నుంచి పిలుపొచ్చింది. అయినా ఈ కార్ రేస్ కేసుపై కేసీఆర్ ఒక్కసారి కూడా మాట్లాడలేదు. ఇక కాళేశ్వరం కమిషన్ ఏకంగా కేసీఆర్‌కే నోటీసులు జారీ చేసింది. జూన్ 5న వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసుల్లో పేర్కొంది. ఎప్పటిలాగే కాళేశ్వరం కమిషన్ నోటీసులు, విచారణపై కూడా కనీసం ఒక్క మాట కూడా మాట్లాడలేదు కేసీఆర్మొన్నా మధ్య వరంగల్‌లో నిర్వహించిన పార్టీ సిల్వర్ జూబ్లీ సభలో కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన కేసీఆర్ మళ్లీ ఫాంహౌస్‌కే పరిమితం అయ్యారు. ఏడాదిన్నర కాలంగా ప్రతిపక్ష నేతగా కేసీఆర్ మౌనంగానే ఉంటున్నారు. సాధారణంగా అధికారంలో ఉన్నప్పటి కంటే అపోజిషన్‌లో ఉన్నప్పుడే స్ట్రాంగ్ వాయిస్ వినిపిస్తుంటారు లీడర్లు. పైగా ప్రధాన పక్ష పార్టీ అధినేత, లీడర్ ఆఫ్ అపోజిషన్ అంటే రెగ్యులర్ ప్రెస్‌మీట్లు, అధికారాన్ని కార్నర్ చేయడం వంటివి ఉంటాయి.అలాంటిది ప్రతిపక్షంలోకి వచ్చినప్పటి నుంచి మౌనంగా ఉంటూనే అంతా నడిపించుకుంటూ వస్తున్నారు కేసీఆర్. అయితే ఇప్పటివరకు ఎలా ఉన్నా ఇప్పుడు మాత్రం కేసీఆర్ మాట్లాడాల్సిన అవసరం ఉందంటున్నారు పార్టీ నేతలు. కవిత లెటర్, బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అంటూ ఆమె చేసిన ఆరోపణలు, ఆ తర్వాత జరిగిన పరిణామాలు అన్నింటిపై కేసీఆర్ మాట్లాడితేనే అన్నింటికి తెరపడుతుందన్న అభిప్రాయం గులాబీ లీడర్ల నుంచి వినిపిస్తోంది.కాంగ్రెస్, బీజేపీ విమర్శలకు చెక్ పెట్టాలంటే కేసీఆర్ నోరు తెరవాల్సిందే అంటున్నారు నేతలు. ఇదే సమయంలో కేసీఆర్ మౌనం కూడా ఓ వ్యూహమే అన్నది మరి కొందరు నేతల వాదన. మరోవైపు కేసీఆర్ సైలెన్స్‌గా ఉండటం బీఆర్ఎస్‌కు లాభమా.? నష్టమా.? అనేదానిపై పార్టీలో ఒక్కొక్కరు ఒక్కో ఒపీనియన్ వ్యక్తం చేస్తున్నారట.కుటుంబంలో విభేదాలంటూ హడావుడి నడుస్తున్న టైమ్‌లో కేసీఆర్ మౌనంగా ఉండటం రాజకీయంగా పార్టీకి అంత మంచిది కాదంటున్నారు మరికొందరు లీడర్లు. అందుకే ఇంకా ఆలస్యం చేయకుండా బాస్ స్పందించి అవసరమైతే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని, లేదంటే ఈ వ్యవహారాన్ని తాడో పేడో తేల్చేయాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. లేదంటే అధికార కాంగ్రెస్‌తో పాటు బీజేపీకి ఈ వ్యవహారం అస్త్రంగా మారుతుందని..అంది బీఆర్ఎస్‌కు నష్టం చేస్తుందని పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారట.

# ఏం చేయాలి...

## కేసీఆర్ అంతర్మధనం

**హైదరాబాద్, జూన్ 3 ( వెలుతురు)**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్), గతంలో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్), కేసీఆర్ రాజకీయ విజన్‌కు కేంద్ర బిందువు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఈ పార్టీ కీలక పాత్ర పోషించింది. 2001లో స్థాపితమైన ఈ పార్టీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను రాజకీయంగా సమీకరించి, 2014లో రాష్ట్ర సాధనను సాకారం చేసింది. కేసీఆర్ బీఆర్ఎస్‌ను గ్రామీణ, పట్టణ ఓటర్లను ఆకర్షించే విధంగా నిర్మించారు. సంక్షేమ పథకాలు, రైతు సమస్యలపై దృష్టి, రాష్ట్రాభివృద్ధి కార్యక్రమాలు దీని బలం. 2022లో టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి, జాతీయ రాజకీయాల్లో పాత్ర పోషించాలనే కేసీఆర్ లక్ష్యం స్పష్టమైంది. అయితే, 2023 ఎన్నికల్లో ఓటమి, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకపోవడం పార్టీకి సవాళ్లను తెచ్చింది.తెలంగాణ జాగృతి, కేసీఆర్ కుమార్తె కవిత నేతృత్వంలో, తెలంగాణ సంస్కృతి, ఆకాంక్షలను బలోపేతం చేసే సాంస్కృతిక ఉద్యమం. ఇది కేసీఆర్ రాజకీయ దృష్టికి భావజాల బలాన్ని జోడించింది. తెలంగాణ జాగృతి సాహిత్యం, కళలు, సంప్రదాయాలను పరిరక్షించడం, ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో రాష్ట్ర గుర్తింపును బలపరిచింది. ఇది బీఆర్ఎస్‌కు భావజాల ఆధారాన్ని అందించింది. జాగృతి కార్యక్రమాలు యువత, మహిళలను ఆకర్షించడంలో కీలకంగా ఉన్నాయి. అయితే, కవిత రాజకీయ పరిణామాలు, ఇటీవలి ఆరోపణలు ఈ సంస్థ ప్రభావాన్ని కొంత దెబ్బతీశాయి.కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్), కేసీఆర్ కుమారుడిగా, బీఆర్ఎస్‌లో రెండవ అతి ముఖ్యమైన నాయకుడిగా ఉన్నారు. ఆయనను 'మూడో కన్ను'గా పేర్కొనడం ఆయన వ్యూహాత్మక దృష్టి, ఆధునిక రాజకీయ సాంకేతికతలో నైపుణ్యాన్ని సూచిస్తుంది. కేటీఆర్ బీఆర్ఎస్‌లో యువ నాయకుడిగా, సామాజిక మాధ్యమాలను వినియోగించడంలో, పార్టీ సందేశాన్ని ఆధునిక ఓటర్లకు చేరవేయడంలో నైపుణ్యం కనబరిచారు. ఐటీ, పరిశ్రమల మంత్రిగా హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ హబ్‌గా మార్చడంలో ఆయన పాత్ర గణనీయం. కేటీఆర్ పార్టీలో ఆధునికీకరణకు, యువతను ఆకర్షించడానికి కృషి చేస్తున్నారు. ఆయన సోషల్ మీడియా వేదికల్లో చురుకైన ఉనికి, ప్రతిపక్షాలపై సమర్థవంతమైన విమర్శలు బీఆర్ఎస్‌కు కొత్త ఊపును తెచ్చాయి. అయితే 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత, కేటీఆర్‌పై పార్టీని పునరుద్ధరించే బాధ్యత ఉంది. ప్రతిపక్షంలో ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం, పార్టీ క్యాడర్‌ను ఏకతాటిపైకి తీసుకొచ్చే సవాల్ ఆయన ముందుంది.కేసీఆర్ రాజకీయ వ్యూహం బీఆర్ఎస్ (రాజకీయ శక్తి), జాగృతి (సాంస్కృతిక బలం), కేటీఆర్ (వ్యూహాత్మక ఆధునిక దృష్టి) కలయికతో బలపడింది. ఈ మూడు అంశాలు కేసీఆర్ నాయకత్వానికి సమగ్రతను అందిస్తాయి.: కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ స్థానిక సమస్యలను జాతీయ స్థాయిలో లేవనెత్తడం, జాగృతి ద్వారా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేయడం, కేటీఆర్ ద్వారా ఆధునిక రాజకీయ సాంకేతికతలను వినియోగించడం ఈ వ్యూహం బలాలు. 2023 ఎన్నికల ఓటమి, జాతీయ స్థాయిలో పార్టీ విస్తరణలో ఆటంకాలు, కవితపై ఆరోపణలు వంటివి బీఆర్ఎస్‌కు సవాళ్లుగా ఉన్నాయి. కేటీఆర్ ఈ సవాళ్లను అధిగమించి, పార్టీని మళ్లీ బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.

# టాలీవుడ్‌లో మారిన సీన్...

## తెలంగాణకు దగ్గర.. ఏపీకి దూరం..

**హైదరాబాద్, జూన్ 3 ( వెలుతురు)**


మీరు సరిగ్గా గమనిస్తే ఒక్క వారంలో ఏపీ తెలంగాణ ప్రభుత్వాలకు టాలీవుడ్ తో ఉన్న సంబంధాల్లో వచ్చిన మార్పు క్లియర్ గా కనబడుతుంది. టాలీవుడ్‌కు అత్యంత సన్నిహితంగా ఉండే కూటమి ప్రభుత్వం ప్రస్తుతం థియేటర్ల ఇష్యూ లో నిర్మాతలతో గ్యాప్ తెచ్చుకుంటే మరోవైపు తెలంగాణ సర్కార్ గద్దర్ అవార్డుల ప్రకటన తో దగ్గరయ్యే పనిలో పడింది. తెలుగు ప్రజలకు సినిమాతో అవినాభావ సంబంధం ఉంది.హీరోలకు అతిపెద్ద ఫాలోయింగ్ ఆంధ్ర ప్రాంతంలో ఉంటే కలెక్షన్ల పరంగా నైజాం ప్రాంతం ముందు వరుసలో ఉంటుంది. అందుకే ప్రభుత్వాలు ఎప్పుడూ సినీ ప్రపంచంతో దగ్గరగా ఉండే ప్రయత్నం చేస్తాయి. అలాగే టాలీవుడ్ కూడా ప్రభుత్వం గుడ్ లక్స్ లో ఉండేందుకు తాపత్రయపడుతుంది. రిలీజ్ టైం లో టికెట్ ధరలు పెంచుకోవడానికి కొన్ని ప్రత్యేక సినిమాలకు ట్యాక్స్ బెనిఫిట్ పొందడానికి ముఖ్యమంత్రుల పర్మిషన్ తప్పనిసరి కావడంతో బడా హీరోలు పెద్ద నిర్మాతలు ప్రభుత్వాలతో వివాదం కొనితెచ్చుకునే ప్రయత్నం చేయరు. కానీ గడిచిన వారంలో అనూహ్య పరిస్థితులు టాలీవుడ్ లో ఒక గందరగోళ ఎట్మాస్ఫియర్ని క్రియేట్ చేశాయి. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన కొత్త సినిమా "హరిహర వీరమల్లు " ను అడ్డుకోవడానికి కొంతమంది కుట్ర చేస్తున్నారంటూ సీరియస్ అయ్యారు. టాలీవుడ్ లోని కొందరు నిర్మాతలు కావాలనే థియేటర్ల బంద్ ఇష్యు తెరపైకి తెచ్చి తనకు ఇబ్బంది కలుగ చేస్తున్నారని సినిమా హాళ్ల కేటాయింపు వెనక ఉన్నది "ఆ నలుగురు నిర్మాతలు " అంటూ అనుమానం వ్యక్తం చేయడంతో ఒక్కసారిగా టాలీవుడ్ ఉలిక్కిపడింది. ప్రెస్ మీట్ లు పెట్టి అల్లు అరవింద్, 'దిల్ 'రాజు అలాంటివాళ్లు తమకు ఈ గొడవకు సంబంధం లేదన్నట్టు చెప్పుకొచ్చారు. మరోవైపు పవన్ కళ్యాణ్ ఏపీ లోని థియేటర్లలో సౌకర్యాలు ఉన్నాయా లేదా అన్న విషయంపై దర్యాప్తు చేస్తున్నారు.ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ కూడా జనసేన చేతుల్లోనే ఉండడంతో ప్రస్తుతం ఏపీ ప్రభుత్వాన్ని మంచి చేసుకునే పనిలో టాలీవుడ్ బడా బాబులు పడ్డారు. అయితే ఆర్ నారాయణ మూర్తి లాంటి కొందరు ప్రముఖులు మాత్రం పవన్ వ్యాఖ్యలను తప్పుపడుతున్నారు. ఇక సినీ రంగానికి ఎప్పుడు దగ్గరగా ఉండే టీడీపీ ఈ వ్యవహారంలో ఆచితూచి వ్యవహరిస్తుంది. దానితో అసలు ఈ వివాదం ఎప్పుడు ఫుల్ స్టాప్ పడుతుంది అంటూ టాలీవుడ్ ఎదురుచూస్తుంది. ఏదేమైనా సినీ ప్రపంచంతో దగ్గరగా ఉండే ఏపీలోని కూటమి ప్రభుత్వంతో ఇలాంటి వివాదం రావడం టాలీవుడ్ కి మింగుడు పడడం లేదు. "పుష్ప 2" సినిమా విడుదల సమయంలో జరిగిన పరిణామాలు ఎంతటి సంచలన సృష్టించాయో అందరికి తెలిసిందే. ప్రీమియర్ షో సమయంలో తొక్కిసలాట జరగడం ఒక మహిళ మృతి చెందడం దానికి కారణం అల్లు అర్జున్ ఆ ప్రీమియర్ షో కి వెళ్లడం అంటూ ఆయన్ని ఒకరోజు జైల్లో పెట్టడం దేశవ్యాప్తంగా వివాదాస్పదమైన అంశాలతో టాలీవుడ్ పట్ల రేవంత్ సర్కార్ అంటి ముట్టనట్లు వ్యవహరిస్తుంది అన్న ప్రచారం జరిగింది. కానీ అలాంటి గ్యాప్ ఏది లేదని తాజాగా ప్రకటించిన గద్దర్ అవార్డులతో తేలిపోయింది. ముఖ్యంగా "పుష్ప 2" లో నటనకు అల్లు అర్జున్ కు అవార్డు ప్రకటించారు. అదే సమయంలో తెలంగాణ నుంచి స్టార్ గా ఎదిగిన విజయ్ దేవరకొండ కు కూడా అవార్డు లభించింది. ఒకేసారి పదేళ్ల పెండింగ్ అవార్డు లు ప్రకటించడం తో దాదాపు టాలీవుడ్ లోని అగ్రహీరోలు ఏదో ఒక క్యాటగిరిలో అవార్డు పొందారు. ఇది కచ్చితంగా రేవంత్ సర్కార్ తో టాలీవుడ్ కి సంబంధాలు మరింత పెరుగుపడే విషయమే.ప్రస్తుతం దేశంలోనే అతిపెద్ద బడ్జెట్ సినిమాలు నిర్మించే వ్యవస్థగా మారిన టాలీవుడ్ కి రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల సహకారం అలాగే ప్రభుత్వాలకు టాలీవుడ్ నుంచి లభించే ఆదాయం రెండూ ముఖ్యమే. అయితే ఇందులో ఏపీ ప్రభుత్వం ముందంజలో ఉండేది అని ఒక అభిప్రాయం మొన్నటి వరకు ఉండేది. లేనిపోని వివాదాల నడుమ టాలీవుడ్ తో ఏపీ తెలంగాణ ప్రభుత్వాలు సత్సంబంధాల వైఖరి కుడి ఎడమయింది. మరి వీలైనంత త్వరగా ఈ థియేటర్ల వివాదం కూడా ముగిసిపోయి ఏపీ ప్రభుత్వం టాలీవుడ్ ల స్నేహం కూడా ఒకప్పటి స్థితికి వెళ్లాలని సినీ ప్రపంచం కోరుకుంటుంది.

# తలనొప్పిగా మారిన మేఘా వేమూరి

## పాలస్తీనాకు మద్దతు పలికిన తెలుగు అమ్మాయి

**హైదరాబాద్, జూన్ 3 ( వెలుతురు)**

అమెరికా భారతీయ విద్యార్థులకు ఉన్నత విద్యకు ఒక ప్రధాన గమ్యస్థానంగా ఉంది. అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలు, అధునాతన పరిశోధన సౌకర్యాలు, ఉపాధి అవకాశాలు లక్షలాది భారతీయ విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. 2024లో, 3 లక్షల మందికి పైగా భారతీయ విద్యార్థులు అమెరికాలో విద్యనభ్యసిస్తున్నారని అంచనా. అయితే, ఇటీవలి సంవత్సరాలలో, వీసా నిబంధనలు, రాజకీయ వాతావరణం, మరియు క్యాంపస్ వివాదాలు ఈ ప్రయాణాన్ని సంక్లిష్టం చేస్తున్నాయి.అమెరికాలో చదువుకోవాలనే ఆకాంక్ష ఉన్న భారతీయ విద్యార్థులకు వీసా పొందడం అతిపెద్ద సవాలుగా మారింది. ట్రంప్ పరిపాలనలో అమలైన కఠిన ఇమ్మిగ్రేషన్ విధానాలు ఊ–1 విద్యార్థి వీసాల ప్రక్రియను కఠినతరం చేశాయి. మరోవైపు చిన్న నిబంధన ఉల్లంఘనలు, ఉదాహరణకు, ట్రాఫిక్ జరిమానాలు లేదా తరగతులకు హాజరు కాకపోవడం వంటి కారణాలతో వీసాలు రద్దు చేయబడుతున్నాయి. 2023లో, దాదాపు 7 వేల మంది భారతీయ విద్యార్థులు వీసా గడువు ముగిసిన తర్వాత కూడా అమెరికాలో ఉండిపోయారని నివేదికలు తెలిపాయి. చదువు పూర్తయిన తర్వాత ఉపాధి కోసం ఏ%–%1ఆ వీసా పొందడం కూడా కష్టతరమైంది, ఇది భారతీయ విద్యార్థులకు ఆర్థిక ఒత్తిడిని పెంచుతోంది.ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ØØF) పథకం భారతీయ విద్యార్థులకు చదువు తర్వాత అమెరికాలో పని అనుభవం పొందే అవకాశాన్ని అందిస్తుంది. అయితే, ఈ పథకాన్ని రద్దు చేయాలనే ప్రతిపాదనలు విద్యార్థులలో ఆందోళన కలిగిస్తున్నాయి. ØØF రద్దు అయితే, విద్యార్థులు చదువు పూర్తయిన వెంటనే దేశం విడిచి వెళ్లవలసి ఉంటుంది,





ఇది వారి కెరీర్ ఆకాంక్షలను దెబ్బతీస్తుంది. ఈ విధానం ముఖ్యంగా F–M (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్) విద్యార్థులను ప్రభావితం చేస్తుంది, ఎందుకంటే భారతీయ విద్యార్థులలో ఎక్కువ మంది ఈ రంగాల్లో చదువుతున్నారు.అమెరికా విశ్వవిద్యాలయాలలో రాజకీయ ఆందోళనలు, వివాదాలు భారతీయ విద్యార్థులను కూడా ప్రభావితం చేస్తున్నాయి. ఉదాహరణకు, పాలస్తీనా%–%ఇజ్రాయెల్ సంఘర్షణ సంబంధిత ఆందోళనలలో పాల్గొన్న విద్యార్థులు క్రమశిక్షణా చర్యలను ఎదుర్కొంటున్నారు.ఇటీవలి కొన్ని సంఘటనలలో, ఆందోళనలలో పాల్గొన్న విదేశీ విద్యార్థుల వీసాలపై చర్యలు తీసుకోవడం లేదా విశ్వవిద్యాలయ అడ్మిషన్లపై ఆంక్షలు విధించడం జరిగింది.ఈ విధమైన సంఘటనలు విద్యార్థులను క్యాంపస్ కార్యకలాపాలలో పాల్గొనడానికి భయపడేలా చేస్తున్నాయి, ఇది వారి విద్యా అనుభవాన్ని పరిమితం చేస్తుంది.అమెరికాలో చదువు ఖర్చు ఎక్కువగా ఉండటంతో, భారతీయ విద్యార్థులు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఒక సంవత్సరం ట్యూషన్ ఫీజు, జీవన ఖర్చులు సగటున 50 వేల డాలర్ల నుంచి 70 వేల డాలర్ల వరకు ఉంటుంది. ఇది చాలా మంది భారతీయ కుటుంబాలకు భారమైనది.తాజాగా ఎంఐటీ యూనివర్సిటీలో చదువుతున్న తెలుగు మూలాలు ఉన్న అమ్మాయి మెఘా వేమూరి గ్రాడ్యుయేషన్ సందర్భంగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు భారతీయ విద్యార్థుల అమెరికా చదువులను మరింత జఠిలం చేసే అవకాశం కనిపిస్తోంది. అమెరికా పౌరసత్వం ఉన్న మెఘా మేమూరి గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా పాలస్తీనాకు మద్దతుగా మాట్లాడారు. ఇజ్రాయెల్ పాలస్తీనాను కనుమరుగు చేయాలని చూస్తోందని విమర్శించారు. ఎంఐటీ యూడా ఈ హింసలో భాగస్వామి అని పేర్కొన్నారు. అయితే విద్యార్థులకు మాత్రం వర్సిటీ మద్దతు ఇస్తుందని తెలిపారు. అయితే ఈ వ్యాఖ్యలు ఇప్పుడు అమెరికాలో చదువులోకవాలనుకుంటున్న, చదువుకుంటున్న, అమెరికా వెళ్లాలనుకుంటున్నవారి అవకాశాలకు ఆటంకంగా మారాయి. మెఘా వేమూరి మాట్లాడడానికి ఎన్నో అంశాలు ఉన్నాయి. ఇక్కడ మరో విషయం ఏమిటంటే అమె అండర్ గ్రాడ్యుయేట్. అంటే టీనేజీ అమ్మాయే. అయినా అంత మెచ్యూరిటీగా ఆలోచించడం అభినందనించాల్సిన అంశం. చాలా మంది మెఘాను అభినందిస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రశంసలు కురుస్తున్నాయి. అయితే ఎంఐటీ యాజమాన్యం మాత్రం ఆమె గ్రాడ్యుయేషన్ సెర్మనీకి రాకుండా నిషేధించింది. ఇక మెఘా వేమూరికి మాట్లాడడానికి ఉక్రెయిన్ %–% రష్యా, పహల్గాంతోపాటు అనేక అంశాలు ఉన్నాయి. కానీ ఆమె తనకు గుర్తింపు తెచ్చే అంశాన్ని మాత్రమే ఎంచుకుంది. సాధారణంగా గ్రాడ్యుయేషన్ సెర్మనీలో అందరూ ప్రశంసనీయమైన ప్రసంగం చేస్తారు. మెఘా మాత్రం వివాదాస్పద అంశం ఎంచుకుని తాను గుర్తింపు తెచ్చుకుంది. కానీ, భారతీయుల అమెరికా చదువుల కలకు ఆటంకాలు సృష్టించింది.

# టర్కీ ఆర్థికం..అతలాకుతలం

**న్యూఢిల్లీ, జూన్ 3 ( వెలుతురు)**

టర్కీ ఇటీవలి సంవత్సరాలలో పాకిస్థాన్‌తో రాజకీయ, సైనిక సంబంధాలను బలోపేతం చేసింది. 2024లో టర్కీ భారత్‌కు ఆయుధాలు, రక్షణ సామగ్రి ఎగుమతులపై రహస్య నిషేధం విధించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ చర్యలు భారత్–టర్కీ సంబంధాలను మరింత దిగజార్చాయి. అదనంగా, టర్కీ కాశ్మీర్ విషయంలో పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వడం, భారత్‌కు వ్యతిరేకంగా దౌత్యపరమైన వైఖరి అవలంబించడం వంటివి ఈ నిర్ణయానికి కారణమయ్యాయి.భారత ప్రభుత్వం ఇండిగో ఎయిర్‌లైన్స్‌ను టర్కిష్ ఎయిర్‌లైన్స్‌తో ఉన్న విమాన లీజు ఒప్పందాన్ని ఆగస్టు 31, 2025 నాటికి ముగించాలని ఆదేశించింది. ఈ నిర్ణయం టర్కీ ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా దాని ఏవియేషన్ రంగానికి గణనీయమైన ఆఘాతం కలిగిస్తుంది. ఇండిగో భారత్‌లో అతిపెద్ద ఎయిర్‌లైన్ కావడంతో, ఈ ఒప్పందం ముగింపు టర్కిష్ ఎయిర్‌లైన్స్‌కు ఆర్థిక నష్టాన్ని తెస్తుంది.టర్కీ పాకిస్థాన్‌కు అందిస్తున్న డ్రోన్‌లు, ఇతర సైనిక సామగ్రి భారత భద్రతకు ముప్పుగా భావించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్ ఈ చర్యను తీసుకుంది. వాణిజ్య, విద్యా సంబంధాలు: భారత్ టర్కీతో వాణిజ్యం, విద్యా రంగాలలో సంబంధాలను సైతం తాత్కాలికంగా నిలిపివేసే అవకాశం ఉందని కొన్ని సోషల్ మీడియా పోస్ట్‌లు సూచిస్తున్నాయి. ఐఐటీ బొంబాయి, జేఎన్‌యూ వంటి సంస్థలు టర్కీతో సహకారాన్ని పునఃపరిశీలించే అవకాశం ఉంది.ఈ నిర్ణయం భారత్–టర్కీ దౌత్య సంబంధాలపై మరింత ఒత్తిడిని కలిగిస్తుంది. టర్కీ యొక్క పాకిస్థాన్ అనుకూల వైఖరి దీనికి ప్రధాన కారణంగా చెప్పబడుతోంది.భారత్ ఈ నిర్ణయం ద్వారా జాతీయ భద్రతను పరిరక్షించడంతో పాటు, టర్కీ యొక్క పాకిస్థాన్ మద్దతు వైఖరికి గట్టి సందేశం పంపింది. ఈ చర్య భారత్ యొక్క దృఢమైన విదేశాంగ విధానాన్ని, జాతీయ ఆసక్తులను కాపాడుకోవడంలో దాని నిబద్ధతను సూచిస్తుంది.టర్కీతో విమాన లీజు ఒప్పందాన్ని




ముగించాలని ఇండిగోకు భారత్ ఆదేశించడం ద్వారా టర్కీ ఆర్థిక, వాణిజ్య రంగాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది. ఈ చర్య భారత్–టర్కీ సంబంధాలలో కొత్త ఒత్తిడిని సష్టించినప్పటికీ, జాతీయ భద్రత, దౌత్య సమతుల్యతను కాపాడుకోవడంలో భారత్ యొక్క స్పష్టమైన వైఖరిని ప్రతిబింబిస్తుందిభారత ప్రభుత్వం టర్కీతో వాణిజ్య సంబంధాలపై కఠిన నిర్ణయం తీసుకుంది. జాతీయ భద్రతా ఆందోళనలు, టర్కీ యొక్క పాకిస్థాన్‌కు మద్దతు నేపథ్యంలో, ఇండిగో ఎయిర్‌లైన్స్‌ను టర్కిష్ ఎయిర్‌లైన్స్‌తో విమాన లీజు ఒప్పందాన్ని మూడు నెలల్లో ముగించాలని కేంద్రం ఆదేశించింది. ఈ నిర్ణయం టర్కీ యొక్క ఇటీవలి చర్యలు, ముఖ్యంగా పాకిస్థాన్‌కు డ్రోన్‌లు, సైనిక సహాయం అందించడం వంటి వాటిపై భారత్ ఆందోళనలకు ప్రతిస్పందనగా వచ్చింది.టర్కీ ఇటీవలి సంవత్సరాలలో పాకిస్థాన్‌తో రాజకీయ, సైనిక సంబంధాలను బలోపేతం చేసింది. 2024లో టర్కీ భారత్‌కు ఆయుధాలు, రక్షణ సామగ్రి ఎగుమతులపై రహస్య నిషేధం విధించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ చర్యలు భారత్–టర్కీ సంబంధాలను మరింత దిగజార్చాయి. అదనంగా, టర్కీ కాశ్మీర్ విషయంలో పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వడం, భారత్‌కు వ్యతిరేకంగా దౌత్యపరమైన వైఖరి అవలంబించడం వంటివి ఈ నిర్ణయానికి కారణమయ్యాయి.భారత ప్రభుత్వం ఇండిగో ఎయిర్‌లైన్స్‌ను టర్కిష్ ఎయిర్‌లైన్స్‌తో ఉన్న విమాన లీజు ఒప్పందాన్ని ఆగస్టు 31, 2025 నాటికి ముగించాలని ఆదేశించింది. ఈ నిర్ణయం టర్కీ ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా దాని ఏవియేషన్ రంగానికి గణనీయమైన ఆఘాతం కలిగిస్తుంది. ఇండిగో భారత్‌లో అతిపెద్ద ఎయిర్‌లైన్ కావడంతో, ఈ ఒప్పందం ముగింపు టర్కిష్ ఎయిర్‌లైన్స్‌కు ఆర్థిక నష్టాన్ని తెస్తుంది.టర్కీ పాకిస్థాన్‌కు అందిస్తున్న డ్రోన్‌లు, ఇతర సైనిక సామగ్రి భారత భద్రతకు ముప్పుగా భావించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్ ఈ చర్యను తీసుకుంది. వాణిజ్య, విద్యా సంబంధాలు: భారత్ టర్కీతో వాణిజ్యం, విద్యా రంగాలలో సంబంధాలను సైతం తాత్కాలికంగా నిలిపివేసే అవకాశం ఉందని కొన్ని సోషల్ మీడియా పోస్ట్‌లు సూచిస్తున్నాయి. ఐఐటీ బొంబాయి, జేఎన్‌యూ వంటి సంస్థలు టర్కీతో సహకారాన్ని పునఃపరిశీలించే అవకాశం ఉంది.ఈ నిర్ణయం భారత్–టర్కీ దౌత్య సంబంధాలపై మరింత ఒత్తిడిని కలిగిస్తుంది. టర్కీ యొక్క పాకిస్థాన్ అనుకూల వైఖరి దీనికి ప్రధాన కారణంగా చెప్పబడుతోంది.భారత్ ఈ నిర్ణయం ద్వారా జాతీయ భద్రతను పరిరక్షించడంతో పాటు, టర్కీ యొక్క పాకిస్థాన్ మద్దతు వైఖరికి గట్టి సందేశం పంపింది. ఈ చర్య భారత్ యొక్క దృఢమైన విదేశాంగ విధానాన్ని, జాతీయ ఆసక్తులను కాపాడుకోవడంలో దాని నిబద్ధతను సూచిస్తుంది.టర్కీతో విమాన లీజు ఒప్పందాన్ని ముగించాలని ఇండిగోకు భారత్ ఆదేశించడం ద్వారా టర్కీ ఆర్థిక, వాణిజ్య రంగాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది. ఈ చర్య భారత్–టర్కీ సంబంధాలలో కొత్త ఒత్తిడిని సష్టించినప్పటికీ, జాతీయ భద్రత, దౌత్య సమతుల్యతను కాపాడుకోవడంలో భారత్ యొక్క స్పష్టమైన వైఖరిని ప్రతిబింబిస్తుంది.

# వెలుతురు

జనరల్ వార్తలు

https://epaper.velthuru.com


# సర్వే బాట పట్టిన పవన్



విజయవాడ, జూన్ 3 ( వెలుతురు)

ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు ఏం చేసినా కొన్ని గణాంకాలు, పద్ధతులు పాటిస్తారు. ప్రతి విషయంలో ప్రజల నుంచి సంతృప్తిని కోరుకుంటారు. చివరికి మద్యంపైనా ఆయన సంతృప్తి పాళ్లను లెక్కించుకున్నారు. అంటే ఇది తప్పుకాదు, ప్రజల అభిప్రాయాలను అన్ని విషయాల్లోనూ తెలుసుకునే ప్రక్రియ. తద్వారా ప్రభుత్వ విధానాలను సమీక్షించి, అవసరమైతే మార్చుకునే ప్రయత్నం చేస్తారు. ఇదే విధంగా ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరును కూడా చంద్రబాబు అంచనా వేస్తూనే ఉన్నారు.ప్రజల అభిప్రాయాల మేరకు మార్పులు చేసుకుంటూ పాలనపై సంతృప్తిని సాధిస్తున్నారు. ఈ పరంపరలోనే కూటమి పార్టనర్ అయిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా సర్వేలు చేపడుతున్నారు. తన పార్టీ తరపున ఆయనతో పాటు ముగ్గురు మంత్రులు ఉన్నారు. వారికి అప్పగించిన శాఖలు సహా తానే చూస్తున్న మూడు నాలుగు శాఖలలో అధికారుల పనితీరును తెలుసుకుంటున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారు? తాము ఏమి చేస్తున్నారు? అన్న విషయాలను సర్వే రూపంలో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.తద్వారా ప్రజలకు – పాలనకు మధ్య తేడాలు ఉంటే వాటిని అరికట్టేందుకు, మరింత మంచి పాలనను అందించేందుకు అవకాశం ఉందని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. ఈ క్రమంలో సొంత పార్టీ ఎమ్మెల్యేలపై కూడా పవన్ కళ్యాణ్ దృష్టి పెట్టారు. మంత్రులుగా ఉన్న ముగ్గురిని తీసేస్తే, జనసేనకు 18 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో నలుగురు నుంచి ఐదుగురి వ్యవహారం వివాదంగా మారిందని జనసేన కార్యాలయానికి ఫిర్యాదులు వచ్చినట్లు సమాచారం. వ్యక్తిగతంగానే కాకుండా కూటమి పరంగా కూడా ఈ అంశాలు సమస్యలుగా ఉన్నాయి.కూటమి పార్టీలతో కలిసిపనిచేయకపోవడం, స్థానిక నాయకులతో సంబంధాలు లేకపోవడం, నియోజకవర్గంలో ఆధిపత్య రాజకీయాలు వంటి అంశాలు జనసేన నేతల దృష్టికి వెళ్లాయి. వచ్చే ఎన్నికల్లోనూ కూటమితోనే కలసి పోటీ చేస్తున్నామన్న క్లారిటీ రావడంతో పవన్ కళ్యాణ్ నియోజకవర్గాల ఇన్ ఛార్జిల విషయంలోనూ ఆచి తూచి వ్యవహరిస్తున్నారట. అనవసరంగా ఎక్కువ మందిని నియమించుకుని, వారు ఏదో వివాదంలో చిక్కుకుని పార్టీకి, తనకు చెడ్డపేరు తెస్తారన్న భయం మాత్రం పవన్ కళ్యాణ్ లో కనిపిస్తుంది.అందుకే ముందుగా ఎంపిక చేసుకున్న నియోజకవర్గాల్లో నమ్మకమైన నేతలను, సుదీర్ఘకాలం నుంచి పార్టీతో నడుస్తున్న వారికి మాత్రమే ఇన్ ఛార్జి పదవులును కట్టబెడుతున్నారు. అంతే తప్ప 175 నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జుల నియమించి, అక్కడ టీడీపీ, జనసేన లేదా బీజేపీ, జనసేనలకు మధ్య అనవసర వివాదాలు తలెత్తుతాయని భావిస్తున్నారు. అందుకే ఇప్పటి వరకూ చాలా నియోజకవర్గాల్లోనూ ఇన్ ఛార్జులు లేరు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ స్థానాలు పెరిగితే తాను తీసుకోవాల్సిన స్థానాలపై కూడా అంచనా రావడానికి ఒక సర్వే చేయించాలని కూడా పవన్ కళ్యాణ్ సిద్ధమవుతున్నారని తెలిసింది. పేరున్న సంస్థ చేత సర్వేచేయించి జనసేనకు బలం ఉన్న యాభై నియోజకవర్గాల పేర్లను ఆయన తెప్పించుకోవాలని భావిస్తున్నారు.ఢిల్లీకి చెందిన సంస్థకు ఈ బాధ్యతలను అప్పగించాలని పవన్ కళ్యాణ్ నిర్ణయించినట్లు సమాచారం. సర్వేలో వచ్చిన స్థానాలను అడిగి తీసుకునేందుకు ఆయన సిద్ధమయ్యారు. ఆ సర్వే వచ్చిన తర్వాత ఆ స్థానాల్లో ఇన్ ఛార్జులు లేకపోతే అప్పుడు అక్కడ నమ్మకమైన వారిని నియమించడమా? లేదా తనకు దగ్గరగా ఉన్న నేతలను అక్కడ ఇన్ ఛార్జులుగా పెట్టడమా? అన్నది చేస్తారని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. యాభై నుంచి అరవై బలమైన అసెంబ్లీ స్థానాలతో పాటు ఐదు పార్లమెంటు స్థానాల పేర్లను కూడా తనకు సర్వే చేసి ఇవ్వాలని సదరు సంస్థకు పవన్ కళ్యాణ్ బాధ్యత అప్పగించినట్లు తెలిసింది. అదే నిజమైతే వచ్చే ఎన్నికల్లో జనసేన ఐదు పార్లమెంటు, యాభై శాసనసభ నియోజకవర్గాల్లో పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో ఆ 18 మంది ఎమ్మెల్యేల పనితీరుపై జనసేన సర్వే చేపట్టాలని నిర్ణయించినట్టు సమాచారం. తద్వారా విమర్శలు వస్తున్న ఎమ్మెల్యేలు, కలిసిపనిచేయని ఎమ్మెల్యేలు కూడా మార్పు దిశగా తమను తాము మార్చుకుంటారని అంచనా వేస్తున్నారు. మరి ఈ సర్వేలో ఏం జరుగుతుందో చూడాలి.

# వంశీ స్థానంలో పంకజశ్రీ

విజయవాడ, జూన్ 3 ( వెలుతురు)

టీడీపీ టికెట్ పై ఎమ్మెల్యేగా గెలిచి.. ఆ తర్వాత అధికార వైసీపీ పంచన చేరి లెక్కలేనన్ని అక్రమాలకు పాల్పడ్డ గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ రాజకీయ ప్రస్థానం ముగిసిందన్న వాదనలు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. నిన్నటి దాకా అసలు రాజకీయం అంటేనే ఏమిటో తెలియకుండా%ూ% బయటి ప్రపంచానికే కనంపించకుండా ఉండిపోయిన ఆయన సతీమణి పంకజశ్రీ ఇప్పుడు ఆయన స్థానాన్ని భర్తీ చేసేందుకు సిద్ధమైపోయారన్న వార్త మరింత ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ మేరకు శనివారం జరగనున్న గన్నవరం వైసీపీ నియోజకవర్గస్థాయి సమావేశానికి మాజీ మంత్రి పేర్ని నానితో పాటు పంకజశ్రీ కూడా హాజరు కానున్నారని, ఇందులోనే పంకజశ్రీ తన రాజకీయ రంగప్రవేశాన్ని ప్రకటిస్తారని సమాచారం.గన్నవరం నియోజకవర్గంలో ఏడాదిగా అసలు వైసీపీ కార్యక్రమాలే జరిగిన దాఖలా లేదు. 2024 ఎన్నికల్లో తనతో పాటు వైసీపీ కూడా చిత్తుగా ఓడటంతో గన్నవరం వదిలిన వంశీ నియోజకవర్గం వైపే చూడలేదు. తాజాగా పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న ఆయనను పోలీసులు హైదరాబాద్ వెళ్లి మరీ అరెస్టు చేసి విజయవాడ తరలించారు. కోర్టు ఆదేశాల మేరకు ఆయనను బెజవాడ జిల్లా జైలుకు తరలించారు. వంద రోజులకు పైగా వంశీ ఈ జైల్లోనే ఉంటున్నారు. అయితే అప్పటికే పలు అనారోగ్య సమస్యలు ఉన్న వంశీ జైలు జీవితం కారణంగా మరింత అనారోగ్యానికి గురయ్యారు. గుర్తు పట్టలేనంతగా ఆయన మారిపోయారు. జైలు నుంచి బయటకు వచ్చినా వంశీ రాజకీయాల్లో యాక్టివ్ గా పాలుపంచుకుంటారా? అన్న దానిపై అందరిలోనూ అనుమానాలు ఉన్నాయి.వంశీ ఆరోగ్య పరిస్థితి, ఆయనపై నమోదై ఉన్న కేసులు, వాటి తీవ్రత తదితర అంశాలన్నింటినీ పరిశీలించిన వైసీపీ అధిష్ఠానం వంశీ స్థానంలో పంకజశ్రీని రంగంలోకి దించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇదే విషయాన్ని వంశీతో పాటు పంకజశ్రీకి చెప్పిన పార్టీ పెద్దలు వారిని అందుకు ఒప్పించినట్లు సమాచారం. అయితే ఈ ప్రతిపాదనకు వంశీ తొలుత ఒప్పుకోకున్నా ప్రస్తుత పరిస్థితులను ఆయన ముందు పెట్టగా అయిష్టంగానే ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. ఇక పంకజశ్రీ తన భర్తను కేసుల నుంచి కాపాడుకునేందుకు తాను రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వడం ఒక్కటే మార్గమన్న వైసీపీ నేతల వాదనలతో ఏమాత్రం ఆలోచించకుండానే ఒప్పేసుకున్నట్లు తెలుస్తోంది. విద్యావంతురాలైన పంకజశ్రీకి రాజకీయాలు కొత్తే అయినా.. పార్టీ మద్దతు ఉంటే రాణించే అవకాశాలున్నట్లు విశ్లేషణలు సాగుతున్నాయి.వంశీని రిటైర్డ్ హర్ట్ చేసి పంకజశ్రీని రంగంలోకి దింపే దిశగా వైసీపీ కూడా భారీ వ్యూహాన్నే రచించినట్టు సమాచారం. 2024 ఎన్నికలు ముగిసిన నాటి నుంచి గన్నవరంలో వైసీపీ పేరే వినిపించడం లేదు. అసలు పార్టీ కార్యాలయం తలుపులు తీస్తున్నారో, లేదో కూడా తెలియదు. వంశీతో పాటు ఆయన ముఖ్య అనుచరులంతా కేసుల్లో ఇరుక్కుని అరెస్టు కావడమో..లేదంటే పరారీలో ఉండటమో చేస్తున్నారు. ఈ కారణంగా అసలు వైసీపీ మాటే గన్నవరంలో వినిపించడం లేదు. ఇలాంటి క్రమంలో వంశీ అనుచర గణమంతా ఇప్పటికే టీడీపీ బాట పడుతున్నారు. ఈ వలసలను ఆపాలంటే%ూ% నియోజకవర్గంలో ఎవరినో ఒకరిని రంగంలోకి దించాలి. అది వంశీ కుటుంబం నుంచి ఆయన సతీమణి పంకజశ్రీ అయితే మరీ మంచిదన్న వాదనతోనే ఈ వ్యూహం రచించినట్లుగా తెలుస్తోంది.

# రాహుల్ గాంధీ, ప్రియాంకలను చూస్తే...

## మనకు కనిపించని ఆదర్శ నీతి

న్యూఢిల్లీ, జూన్ 3 ( వెలుతురు)



రాహుల్ గాంధీ, ప్రియాంకా వాద్రా పరిచయం అక్కరలేని పేర్లు. రాహుల్‌గాంధీ ఎప్పటి నుంచో ప్రత్యకక్ష రాజకీయాల్లో ఉంటున్నారు. ఇక మొన్నటి వరకు పరోక్ష రాజకీయాలో కీలక పాత్ర పోసించిన ప్రియాంక వాద్రా కూడా ఇప్పుడు ప్రత్యేక రాజకీయాలోఅడుగు పెట్టారు. లోక్‌సభ ఉప ఎన్నికల్లో పోటీచేసి గెలిచారు. భారత రాజకీయాల్లో అత్యంత ప్రముఖమైన నెహ్రూ-గాంధీ కుటుంబానికి చెందిన సోదరులు. వీరి తాత జవహర్‌లాల్ నెహ్రూ, అమ్మమ్మ ఇందిరా గాంధీ, తండ్రి రాజీవ్ గాంధీభారత ప్రధానమంత్రులుగా పనిచేసిన వారసత్వంలో భాగంగా, రాహుల్ మరియు ప్రియాంకా రాజకీయ జీవనం కూడా సమాజ సేవ, నాయకత్వంతో నిండి ఉంది. వీరికి ప్రాంతీయ పార్టీల వారసుల తరహాల్లో అధికార ఆకాంక్ష లేదు. పదవుల కోసం పోటీ కన్నా, ఒకరికోసం ఒకరు నిలబడటం, త్యాగాలు చేయడం ద్వారా ఆదర్శంగా నిలుస్తారురాహుల్ గాంధీ 2004లో అమేథీ నుంచి లోక్‌సభ సభ్యుడిగా రాజకీయ జీవనం ప్రారంభించారు, అదే సమయంలో ప్రియాంకా తన తల్లి సోనియా గాంధీ, సోదరుడి తరపున ఎన్నికల ప్రచారాల్లో కీలక పాత్ర పోషించారు. 2019లో ప్రియాంకా అధికారికంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియమితులై, ఉత్తర ప్రదేశ్‌లో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశారు. 2024లో రాహుల్ వయనాడ్ స్థానాన్ని వదులుకోవడంతో, ప్రియాంకా ఆ స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికై, కాంగ్రెస్ పార్టీకి మరో బలమైన స్వరంగా మారారు. ఈ సందర్భంలో రాహుల్, ప్రియాంకా కోసం ప్రచారం చేస్తూ, వయనాడ్‌ను కేరళలో అత్యుత్తమ పర్యాటక కేంద్రంగా మార్చాలని సవాల్ విసిరారు, ఇది వారి సోదర బంధాన్ని మరింత హైలైట్ చేసింది..ప్రాంతీయ పార్టీల్లో పదవులు కూడా వారసత్వంగానే వస్తుంటాయి. కొడుకు, కూతురునే అధినేతలు వారసులుగా ప్రకటించే సంప్రదాయం ఉంది. అలా ఇవ్వని పక్షంలో గొడవలు పార్టీని చీల్చినవారూ ఉన్నారు. కానీ, రాహుల్, ప్రియాంకా మధ్య అధికార ఆధిపత్యం కోసం ఎలాంటి పోటీ లేదు. రాహుల్ 2024 ఎన్నికల్లో రాయ్‌బరేలీ, వయనాడ్ రెండు స్థానాల్లో గెలిచినప్పుడు, వయనాడ్ స్థానాన్ని ప్రియాంకా కోసం వదిలిపెట్టారు, ఇది వారి నిస్వార్థ స్వభావాన్ని చాటుతుంది. ప్రియాంకా కూడా రాయ్‌బరేలీ, అమేథీలలో తన తల్లి, సోదరుడి కోసం నిరంతరం కృషి చేస్తూ, పార్టీ కార్యకర్తల మధ్య విభేదాలను సమన్వయం చేసేందుకు తన వంతు కృషి చేశారు. వీరి ఈ త్యాగ గుణం, ఒకరి విజయం కోసం మరొకరు వెనక్కి తగ్గడం ద్వారా, రాజకీయాల్లో అరుదైన సోదర బంధానికి ఉదాహరణగా నిలుస్తుంది.రాహుల్, ప్రియాంకా బంధం కేవలం రాజకీయ సహకారానికే పరిమితం కాదు, ఇది వ్యక్తిగత స్థాయిలో కూడా లోతైన ప్రేమను ప్రతిబింబిస్తుంది. రాహుల్ తన సోదరి కోసం వయనాడ్ స్థానాన్ని వదులుకోవడం, ప్రియాంకా తన సోదరుడి ఎన్నికల ప్రచారాల్లో అండగా నిలవడం, ఈ చర్యలు వారి పరస్పర గౌరవాన్ని, ప్రేమను చాటుతాయి. వారి త్యాగాలు, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, సమాజ సేవ కోసం చేసిన కృషి, వారి బంధానికి గుర్తుగా నిలుస్తాయి.మొన్నటి వరకు షర్మిల, ప్రస్తుతం కల్వకుంట్ల కవిత రాజకీయ వారసత్వం కోసం అంతర్గత విషయాలను బయట పెడుతున్నారు. పార్టీలో చిచ్చుర పడుతున్నారు. అయితే వారసత్వ రాజకీయాలపై తరచూ విమర్శలు వచ్చినప్పటికీ, రాహుల్, ప్రియాంకా తమ నాయకత్వంతో ఆ విమర్శలను తిప్పికొడుతున్నారు. అధికార దాహం కంటే, పార్టీ లక్ష్యాలను సమాజ సేవను ప్రాధాన్యతగా భావించే వీరి వైఖరి రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తుంది. ప్రియాంకా ఉత్తర ప్రదేశ్‌లో మహిళా సాధికారత కోసం "లడ్కీ హూం, లడ్ సక్తీ హూం" ప్రచారం, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా సామాజిక సామరస్యం కోసం చేసిన కృషి వీరి నీతి ఆధారిత రాజకీయాలకు నిదర్శనం.

# గులాబీని దూరం పెట్టేసిన కవిత



అదిలాబాద్, జూన్ 3 ( వెలుతురు)

బీఆర్ఎస్ నాయకులు మీడియాతో మాట్లాడినా, ప్రజల్లోకి వెళ్లి ఏదైనా కార్యక్రమాలు చేసినా, లేక పార్టీ కార్యక్రమాలు చేపట్టినా తప్పనిసరిగా ధరించేది బీఆర్ఎస్ కండువానే! ఈ విషయంలో సందేహం లేదు. ఏదైనా మర్చిపోతే తప్ప, లేకపోతే నాయకులు ఎంతటి వారైనా, ఎంత ఉన్నత పదవిలో ఉన్నా ఖచ్చితంగా కండువా వేసుకోవాలనీ గతంలో కేసీఆర్ కూడా ఆదేశించారు. అలా చేయకపోతే వారిని పార్టీ నాయకులుగా ఎలా గుర్తించాలని ఆయన కఠినంగానే హెచ్చరించారుదీనికి కారణం ఉంది. తొలి విడత ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత కొందరు ధిక్కార స్వరం వినిపించారు. అయినా పార్టీలోనే ఉన్నారు. కానీ వారు కండువాను విస్మరించారు. తద్వారా తమ నిరసనను పార్టీ నాయకుడికి చెప్పాలన్నదే వారి వ్యూహం అయి ఉండొచ్చు. కానీ కేసీఆర్ ఈ విషయంలో స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. "మీరు ఏం చేసినా కండువా వేసుకోండి. అదే మనకు గుర్తింపు. మీరు మర్చిపోయానని చెబితే కేసీఆర్ క్షమిస్తాడు, కానీ తెలంగాణ సమాజం క్షమించదు," అని అన్నారు.కట్ చేస్తే తాజాగా కేసీఆర్ కుమార్తె కవిత కండువాను పక్కన పెట్టారు. గురువారం ఆమె మీడియాతో చిట్‌చాట్ చేసినప్పుడు కానీ, అదే సమయంలో కొందరు యువకులు తెలంగాణ జాగృతిలో చేరినప్పుడు కానీ, ఆమె వారికి జాగృతి జెండాలనే కప్పారు తప్ప, బీఆర్ఎస్ జెండాలను మెడలో వేయలేదు. తాను కూడా వేసుకోలేదు. వాస్తవానికి గులాబీ వర్ణంలో మెరిసిపోయే బీఆర్ఎస్ కండువాపై కేసీఆర్, కారు గుర్తులు ముద్రించి ఉంటాయి. వీటిని ధరించడం నాయకులు గౌరవంగా కూడా భావిస్తారు.ఇక తాజాగా మంచిర్యాలలో పర్యటిస్తున్న సమయంలో కూడా కవిత బీఆర్ఎస్ కండువాను పక్కన పెట్టారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై తాను జైల్లో ఉన్నప్పుడు బిజెపి లో కలుపుతామనీ పార్టీ నేతలు కొందరు చెప్పారు. అయితే బీజేపీలో బీఆర్ఎస్ విలీనానికి నేను అప్పుడే ఒప్పుకోలేదు. ఇప్పుడు ఎందుకు ఆ నిర్ణయాన్ని సమర్థిస్తాను. పార్టీ అధినేత కేసీఆర్ కు తాను లెటర్ రాయడం లో నా తప్పేం లేదన్నారు. తన తండ్రి కేసీఆర్ ను కలిసే అవకాశం వచ్చింది , కానీ కలవలేకపోయాను. ఈ క్రమంలో ఆయనకు కొన్ని విషయాలు స్పష్టం చేసేందుకు లేఖ రాసినట్లు స్పష్టం చేశారు. కేసీఆర్ తనకు అధినేత, గురువు అని.. పార్టీ అధినేతకు తాను గతంలో పలు లేఖలు రాసినట్లు తెలిపారు. కానీ వాటిని వదిలిపెట్టి, కేవలం ఈ లెటర్ బయటికి తెచ్చిన వారు ఎవరు, ఈ కుట్ర వెనుక ఉన్న వారిని పట్టుకోండి అని ఛాలెంజ్ విసిరారు. మంచిర్యాలలో జరుగుతున్న వివాహానికి వెళ్తున్న సందర్భంగా కవిత పెద్దపల్లి పట్టణంలో అయ్యప్ప టెంపుల్ చౌరస్తా వద్ద ఆగారు. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేశారు. పెద్దపల్లిలో ఎమ్మెల్సీ కవితకు పెద్దపల్లి నియోజకవర్గం BRS నాయకురాలు దాసరి ఉష ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్ లు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.ఆమె తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించినప్పుడు కానీ, యువకులతో ముచ్చటించేప్పుడు కానీ ఎక్కడా బీఆర్ఎస్ కండువా ఆమె మెడలో కనిపించలేదు. మరి ఆమె ఉద్దేశపూర్వకంగానే ఇలా చేశారా? లేక మరిచిపోయారా? అనేది చర్చగా మారింది. మరిచిపోయినా, ఉద్దేశపూర్వకంగా చేసినా కేసీఆర్ గతంలో చెప్పినట్లు అది సీరియస్ మ్యాటరే. సో ఏం జరుగుతుందో చూడాలి.

# ఈటెల, హరీష్ భేటీ..

## కాళేశ్వరం వ్యవహారమేనా





హైదరాబాద్, జూన్ 3 ( వెలుతురు)

కాళేశ్వరం కమిషన్ ఎదుట వీరంతా కూడా హాజరవుతారని వార్తలు వస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాజకీయాలలో సంచలనం నెలకొంది. అయితే దీనికంటే ముందు ఇటీవల ఎర్రవల్లి లోని తన వ్యవసాయ క్షేత్రంలో హరీష్ రావుతో కెసిఆర్ భేటీ అయ్యారు. గంటలపాటు మంతనాలు జరిపారు. ఆ తర్వాత విశ్రాంత ఇంజనీర్లతో కూడా భేటీ అయ్యారు. నాడు కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో చోటుచేసుకున్న పరిణామాలపై చర్చించారు. అయితే మొదట్లో కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు కేసిఆర్ హాజరుకాబోరని గులాబీ మీడియా వార్తలు ప్రచురించింది. ఆ తర్వాత కేసీఆర్ మనసు మార్చుకోవడంతో.. ఆయన విచారణకు హాజరవుతారని చెప్పింది. ఇక హరీష్ రావు, కెసిఆర్ భేటీ కావడం సంచలనం సృష్టించింది. అయితే దీనికంటే సంచలనమైన వార్తను.. సంచలనమైన విషయాలను వెల్లడించారు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.నాటి ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ఈటెల రాజేందర్ కు కూడా కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో మొన్న షామీర్ పేట లోని ఓ వ్యవసాయ క్షేత్రంలో హరీష్ రావు, ఈటల రాజేందర్ రహస్యంగా కలుసుకున్నారని పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు.. అనంతరం వాళ్ళిద్దరూ కేసీఆర్ తో మాట్లాడారని విమర్శించారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యే ముందు వారిద్దరు అనేక విషయాలు చర్చించుకున్నారని.. అత్యంత రహస్యంగా ఈ భేటీ జరిగిందని.. నాడు కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నిర్మాణంలో అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడ్డారని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. వారిద్దరు పైకి ప్రత్యర్థులుగా కనిపిస్తున్నారని.. కానీ లోపల మాత్రం ఒకటేనని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. " కాళేశ్వరం విషయంలో కమిషన్ కు వాస్తవాలు చెప్పి ఈటెల రాజేందర్ మోడీ మనిషి అనిపించుకుంటారా లేదా కెసిఆర్ కు అనుకూలంగా చెప్పి బిజెపి వ్యతిరేకి అనిపించుకుంటారా"అనేది ఈటెల రాజేందర్ తేల్చుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు..కాళేశ్వరం పథకం నిర్మాణంలో ఇష్టానుసారంగా వ్యవహరించారు. అక్రమాలకు పాల్పడ్డారు. దాని ఫలితమే ప్రస్తుతం ఈ పర్యవసనాలు. ఇవన్నీ కూడా ప్రజలకు కనిపిస్తున్నాయి. అందువల్లే కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరుకావాలని నోటీసులు పంపింది. తద్వారా నాటి ప్రభుత్వ పెద్దల అవినీతి ప్రజల ముందు బహిర్గతమవుతుంది.. ఇదంతా కూడా మేము కక్షతో చేస్తున్నది కాదు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే కమిషన్ విచారణకు హాజరు కావాలంటున్నది.. ఈ వ్యవహారంలో ఇప్పటికే మామా అల్లుడు తీవ్రస్థాయిలో చర్చలు సాగించారు. చివరికి కమిషన్ ఎదుట విచారణకు హాజరు కాకపోతే ఇజ్జత్ పోతుందని భావించి వస్తున్నారని" మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. మహేష్ కుమార్ సంచలన ప్రెస్ మీట్ తెలంగాణ రాజకీయాలలో ప్రకంపనలు సృష్టిస్తోంది. మరి దీనిపై గులాబీ పార్టీ ఎలాంటి కౌంటర్ ఇస్తుందో.. ఈటల రాజేందర్ వర్గీయులు ఇలాంటి సమాధానం చెప్తారో చూడాల్సి ఉంది.

# ఎనిమిదేళ్ల చిన్నారిపై అత్యాచారం

ఆకివీడు, జూన్ 3 ( వెలుతురు)

ఆకివీడులో ఒకటో తరగతి చదువుతున్న 8 సంవత్సరాల బాలికను సమీపాన నివసిస్తున్న మాంసం వ్యాపారి షేక్ మీరా అనే వ్యక్తి అత్యాచారం చేశాడు. బాలిక కడుపు నొప్పితో బాధపడుతూ ఉండడంతో ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా విషయం బయటపడింది. బాలిక తల్లిదండ్రులు తిరపతి నుంచి ఇక్కడికి వచ్చి బడ్డీ కొట్టు నడుపుకుంటున్నారు. ఆకివీడు సంత మార్కెట్ ప్రాంతంలోని పడాల వారి వీధిలో నివసిస్తున్నారు. బాలికను ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. పోలీసులు నిందితుడి ని అదుపులోకి తీసుకున్నారు. బాలికకు ఆకివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేస్తున్నారు. బంధువులు. ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. ఆకివీడు ఎస్ఐ హనుమంత నాగరాజు సంఘటన స్థలానికి చేరి వివరాలు సేకరించారు.

# డ్రైవింగ్ స్కూల్స్ దందా

నల్గొండ, జూన్ 3 ( వెలుతురు)




కారు అంటే ప్రతి ఒక్కరికి నడపాలని ఉంటుంది. అందుకే ఉద్యోగులు, యువత, గృహిణులు డ్రైవింగ్ నేర్చుకునేందుకు ఆసక్తి కనబరుస్తుంటారు. దీన్ని అదునుగా చూసుకొని నల్లగొండ జిల్లాలో డ్రైవింగ్ శిక్షణా కేంద్రాలు రెచ్చిపోతున్నాయి. ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్నారు. డ్రైవింగ్ నేర్పిస్తే రూ.4 వేలు నుంచి రూ.5 వేలు వసూలు చేస్తున్నారు. లైసెన్స్ ఇప్పిస్తామని చెప్పి అదనంగా మరో రూ.3 వేలు నుంచి రూ.4 వేలు వరకు వసూలు చేస్తున్నారు. వాస్తవంగా చెప్పాలంటే లైసెన్స్ ఇచ్చే అధికారం శిక్షణ కేంద్రాలకు లేదు. ఆర్డీఏ కార్యాలయంలో పెట్టే పరీక్షలో ఇబ్బంది లేకుండా ఉండేందుకు తామే ఇప్పిస్తామంటూ నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం నల్లగొండ జిల్లాలో ఉన్న అన్ని డ్రైవింగ్ స్కూళ్లలో ఇదే తంతు జరుగుతుంది.డ్రైవింగ్ స్కూళ్లలో చేరేవారికి 20 రోజులు వివిధ రకాల అంశాల్లో శిక్షణ ఇవ్వాలి. మొదట సి మ్యులేట్ప నేర్పించడంతో పాటు తరగతిలో పాఠాలు బోధించాలి. చివరి దశలో మాత్రమే వాహనంలో కూర్చోబెట్టి ప్రాక్టికల్ శిక్షణ ఇస్తారు. కానీ జిల్లాలో చాలా శిక్షణ కేంద్రాల్లో ఇవేమీ పాటించట్లేదు. వారం నుంచి 10 రోజుల పాటు రహదారులపై స్టీరింగ్ అప్పగించి తిప్పుతున్నారు. చాలా తక్కువ సమయంలో ఎక్కువ మందికి నేర్పిస్తున్నారు.ఆర్టీఏ కార్యాలయంలో ఎలాంటి పరీక్ష పెట్టకుండా డబ్బులకు ఆశపడి లైసెన్సు ఇప్పిస్తున్నారు. శిక్షణ ఇచ్చే ముందు రవాణా శాఖ అనుమతి కలిగిన రిజిస్టర్డు నంబరు వాహనాన్ని వినియోగించాలి. కానీ చాలా చోట్ల ఫిట్నెస్ లేని వాటిని రోడ్డెక్కిస్తున్నారు. నంబరు ప్లేట్ లేనివి, కాలపరిమితి తీరిన వాటిపై శిక్షణ ఇస్తున్నారు. ఒకే వాహనానికి అనుమతి ఉంటే రెండు, మూడు కార్లకు బోర్డులు పెట్టి శిక్షణ ఇస్తున్నారు.కరోనా తర్వాత ప్రైవేట్ వాహనాల వినియోగం అధికమైంది. కార్ల అమ్మకాలు భారీగా పెరిగా యి. ఇటీవలె కాలంలో ఆడా, మగ తేడా లేకుండా డ్రైవింగ్ నేర్చుకుంటున్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని శిక్షణ కేంద్రాల నిర్వాహకులు వ్యవహరిస్తున్నారు.పూర్తి స్థాయిలో నడవడం నేర్పకుం డానే, భద్రతా సూచికలపై అవగాహన కల్పించకుండానే లైసెన్సు ఇప్పిస్తున్నారు. వాహనాన్ని ఎలా నడపాలని మాత్రమే చెబుతూ రహదారి నిబంధనలపై పూర్తి స్థాయిలో చెప్పట్లేదు. ఈ కారణంగా ఇటీవల కాలంలో రహదారి ప్రమాదాలు పెరుగుతున్నాయి.అనుమతి పొందిన డ్రైవింగ్ స్కూళ్లలో శిక్షణ ఎలా ఇస్తున్నారు. డ్రైవింగ్కు వినియోగిస్తున్న వాహనాల స్థితి, ఫీజుల తీరుపై రవాణా శాఖ అధికారులు నిఘా పెట్టాలి. జిల్లాలో ఎక్కడా ఇలాంటి తనిఖీలు జరగడం లేదు. దీంతో శిక్షణ ఇస్తున్నవారు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. రికార్డుల్లో పేర్కొన్న నంబరు కలిగిన వాహనం రోడ్లపై కనిపించదు. శిక్షణ కేంద్రాలను ఆన్లైన్ చేయకపోవడం నియంత్రనణ చేయడం లేదు.కొన్ని డ్రైవింగ్ స్కూళ్లలో అనుమతి గడువు దాటినా శిక్షణలు ఇస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో కీలకమైన డ్రైవింగ్ శిక్షణపై పర్యవేక్షణ పెంచాల్సిన అవసరం ఉందని నిపుణులు తెలుపుతున్నారు. డ్రైవింగ్ స్కూళ్లలో శిక్షణ, వినియోగిస్తున్న వాహనాల స్థితి, ఫీజుల తీరుపై రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేపట్టాలి.డ్రైవింగ్ నేర్పిస్తున్న వాహనం ఎన్ని కిలోమీటర్లు తిరిగిందో పరిశీలించడం లేదు. రికార్డుల్లో పేర్కొన్న నంబరు కలిగిన వాహనం రోడ్లపై కనిపించదు. కొన్ని స్కూళ్లకు అనుమతి గడువు దాటినా శిక్షణలు ఇస్తున్నారు. ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో కీలకమైన డ్రైవింగ్ శిక్షణపై పర్యవేక్షణ పెంచాల్సిన అవసరముంది.

# పచ్చదనం కరవవుతున్న ప్రకృతి వనాలు

మహబూబ్ నగర్, జూన్ 3 ( వెలుతురు)

బీఆర్ ఎస్ ప్రభుత్వం..అధికారులు, ప్రజలు, పాలకుల భాగస్వామ్యంతో ప్రతి మారుమూల ప్రాంతం, గిరిజన గూడెలలో సైతం పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు అయ్యాయని చెప్పవచ్చు. అంతేకాదు రహదారులు, ప్రభుత్వ, ప్రైవేటు యునిస్ట్యూషన్లో మొక్కలు నాటడంలో ముందుకు వెళ్ళింది. ఈ కార్యక్రమం ఓ యజ్ఞంలా.. ప్రభుత్వ లక్ష్యంలో ప్రతి ఒక్కరు పాలు పంచుకున్నారు. గ్రామాలలో పచ్చదనం పెంచడం..ఆరోగ్యకర వాతావరణం లక్ష్యంగా పల్లె ప్రజలకు దూర ప్రాంతాలకు వెళ్ళకుంగా ఆ గ్రామములోనే పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలనే గత ప్రభుత్వం కంకణం కట్టుకుంది. అందుకు పల్లె ప్రకృతి వనం ఏర్పాటుకు ప్రతి గ్రామములో పచ్చదనం పెంచడం.. ఆరోగ్యకర వాతావరణం లక్ష్యంగా పల్లె ప్రజలకు దూర ప్రాంతాలకు వెళ్ళకుంగా ఆ గ్రామములో పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలనే గత ప్రభుత్వం కంకణం కట్టుకుంది.అందుకు పల్లె ప్రకృతి వనం ఏర్పాటుకు ప్రతి గ్రామములో ప్రభుత్వ స్థలం ఉన్న చోట, అసలు స్థలం లేని చోటకూడా దాతల సహాకారంతో కావాల్సిన స్థలాన్ని సేకరించి ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది . ఈస్థలాలలో ఆకర్షనీయమైన పూల మొక్కలు, ఫలాలు, నీడను అందించే మొక్కలు, భవిష్యత్లో ఆర్థికమూలాలు అందించే ఎర్రచందనం, టేకు, ఆయుర్వేద మూళికలు సంబందించి మొక్కలు, వాకింగ్ చేయడానికి రెలింగ్ మార్గం, కూర్చోడానికి సిమెంట్ బెంచీలు, గుర్తు పట్టుకోవడానికి దిక్సూచి బోర్డులను రూ. లక్షలు వెచ్చించి నందనవనాలుగా 'పల్లె ప్రకృతి వనాలను రూపొందించింది అప్పటి ప్రభుత్వం.అంతేకాకుండా ఈ మొక్కలను సంవరక్షణ భాద్యతలో కూడా గ్రామ పంచాయతీ, అధికారులు సామూహికంగా పాలుపంచుకుంది. అందుకోసం గ్రామ పంచాయతీ ఆద్వర్యంలో 15వ, ఆర్థిక సంఘం నిధులు, పల్లె ప్రకృతి వనాల నిర్వహణ నిధులు, జీపీ నిధులలో అవసరమైనప్పుడల్లా వెచ్చించి ప్రకృతి వనాల సంవరక్షణ, కోసం మొక్కల కోనుగోలుతో పాటు నాటిన మొక్కలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించడం, చుట్టు పెన్సింగ్ ఏర్పాటు చేశారనాటి ప్రభుత్వం హాయంలో పల్లె ప్రకృతి వనాలకు సరిపడనిధులు, మొక్కలు ఏర్పాటు, పోషణ కోసం శ్రమ ఈపథకం ప్రారంభం నుంచి అన్ని పుస్కలంగా సమకూరాయి. అయితే పల్లె ప్రకృతి వనాల నిర్వహణ కోసం మండలంలోని 29 గ్రామాలలో ఉపాధిహామీ పథకం కింద కూలీలకు రూ.35.92 లక్షలు, అలాగే మెటీరియల్ వరక్స్ కోసం రూ.22.07లక్షలు ఖర్చు చేసింది అప్పటి ప్రభుత్వం.అంతేకాకుండా ఆయా పల్లె వనాలలో సుమారు 53వేల మొక్కలు నాటగా పచ్చని పల్లెలకు చూడ ముచ్చడగా నిలిచాయి ఈ పల్లె వనాలు. నేడు నిధులు లేక కనీసం పోషణ, పట్టింపు లేక పోయింది.ఒక ప్రభుత్వం ఓపథకాన్ని తీసుకువస్తే ఏ ప్రభుత్వం వచ్చినా తీసి వేయకుండా కొనసాగుతుంటాయో ఈ పల్లె ప్రకృతి వనాల సంవరక్షణ కోసం దీర్ఘకాలిక ప్రణాళికలకు లేక పోవడంతో గ్రామాలలోనే కాదు పట్టణాలలో ప్రకృతి వనాలు 'మసక' బారుతున్నాయని చెప్పవచ్చు. దీంతో లక్షలు వెచ్చించి తెచ్చిన మొక్కలకు నీళ్ళు పోషణ లేక ఎండి పోవడం.. పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి చిట్టడివిగా మారడం..కొన్ని గ్రామాలలో ప్రకృతి ఆనవాలు లేకుండా పోయాయి. అంతేకాకుండా ఏపుగా ఉన్న చెట్లను పార, గొడ్డలి కాముల కోసం చెట్లను మొండాలుగా నరికినారు. కొన్ని చోట్ల పార్క్ సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ పూర్తిగా ద్వంసం అయి పశువులు, మేకలు, గొర్లు పచ్చని చెట్లను తినడం వల్ల 'పల్లె వనాలు' పూర్తిగా నాశనం అయ్యాయి. పథకం ప్రారంభంలో పల్లె ప్రకృతి వనాలు చూడ ముచ్చటగా ఉండగా..నేడు అధికారులు, ప్రభుత్వం(పాలకుల) నిర్లక్ష్యం మూలంగా పల్లె ప్రకృతి వనాలు పచ్చదనం లేక కళతప్పాయి. ఇప్పటికైనా అధికారులు.. పాలకులు స్పందించి పర్యావరణాన్ని పెంపొందించే లక్ష్యంలో మసకబారుతున్న పచ్చెని పల్లెలను రూపుదిద్దాలని యావత్ ప్రజానికం ఆకాంక్షిస్తుంది.

# అడ్డంగా బుక్కైన సన్నీ...

హైదరాబాద్, జూన్ 3 ( వెలుతురు)



భయ్యా సన్నీ యాదవ్ .. ఈపేరు తెలుగు రాష్ట్రాల్లో పెను దుమారం రేపుతోంది. మీడియా ఛానెల్స్ అయితే వరుస కథనాలతో ఓ రేంజ్ లో ఉతికి ఆరేస్తున్నాయి. తెలంగాణలో నల్గొండ జిల్లాకు చెందిన ఇతను ఓ యూట్యూబర్. బైక్ రైడర్. దేశ , విదేశాలకు బైక్ పై తిరుగూ అక్కడ సంస్కృతీ సంప్రదాలను ఎక్స్ ఫ్లోర్ చేస్తూ వీడియోలు చేస్తుంటాడు. అలా తీసిన వీడియోలను భయ్యా సన్నీ యాదవ్ పేరుతో ఉన్నయ్యూట్యూబ్ ఛానెల్ లో పబ్లిష్ చేస్తుంటాడు. ఈ నేపథ్యంలో ఇటీవల సన్నీ బైక్ పై పాకిస్థాన్ వెళ్లాడు. అక్కడ వివిధ ప్రాంతాలు తిరుగూ వీడియోలు చేసాడు. ఇప్పుడు ఈ పర్యటన వివాదంగా మారింది. ఎన్ ఐఏ కి అనుమానం రావడంతో సన్నీని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం..హర్యానాకు చెందిన జ్యోతి మల్హోత్రాను ఇటీవల ఎన్ ఐఏ అదుపులోకి తీసుకుని విచారిస్తున్న విషయం తెలిసిందే. యూట్యూబర్ ముసుగులో దేశభద్రతకు ముప్పువాటిల్లే సమాచారం పాక్ ఉగ్రవాదులకు లీక్ చేసిందనే ఆరోపణలపై జ్యోతి మల్హోత్రా ఎన్ ఐఏ అదుపులో ఉంది. విచారణ జరుగుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా అదే కోవలోకి భయ్యా సన్నీ యాదవ్ చేరారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం ఇటీవల బైక్ పై పాకిస్తాన్ వెళ్లిన సన్నీయాదవ్ సుమారు ఆరునెల పాటు పాకిస్తాన్ లో వివిధ ప్రాంతాలు తిరుగుతూ ,వీడియోలు చేస్తూ ..సరిగ్గా పెహల్గామ్ దాడికి 12రోజులు ముందుగా పాకిస్తాన్ నుంచి హైదరాబాద్ కు వచ్చినట్లు సమాచారం.వ్లాగర్ అన్నాక మరో దేశం వెళ్లడం తప్పులేదని అనుకోవచ్చు. కానీ సరిగ్గా ఏడు నెలల క్రితం పాకిస్తాన్ లో జకీర్ నాయక్ తో భయ్యా సన్నీ యాదవ్ ఓ సమావేశంలో పాల్గొనడం, అక్కడ జకీర్ తో వన్ టూ వన్ మాట్లడటం పెనుదుమారం రేపుతోంది. ఎందుకంటే ఈ జకీర్ నాయక్ ఓ ముస్లిం మత ప్రభోధకుడు. ఇతని ప్రసంగాలు మతాల మధ్య విద్వేశాలను రెచ్చగొట్టేలా ఉండటంతో భారత్ ఇతనిని దేశ బహిష్కరణ చేసింది. ఇతని వీడియోలను నిషేధించింది. అంతేకాదు జకీర్ పై ఎన్ ఐఏ ఛార్జిషీట్ దాఖలు చేసింది. రెడ్ కార్నర్ నోటీసులు సైతం ఇచ్చింది. కానీ అరెస్ట్ నుంచి తప్పించుకుని ఇతర దేశాల పౌరసత్వం సాకుగా చూపి తిరుగున్నాడు ఈ దేశ శత్రువు. అంతలా భారత్ లో ఆంక్షలు విధించిన జకీర్ తో గత ఏడాది అక్టోబర్ 28వ తేదిన పాకిస్తాన్ పర్యటనలో ఉన్న సన్నీ యాదవ్ కలిశారు. జకీర్ ప్రసంగిస్తున్న సమావేశంలో పాల్గొన్నారు. ఇప్పుడు ఆ వీడియో వైరల్ కావడంతో అనేక అనుమానాలు బలపడుతున్నాయి.జకీర్ సమావేశంలో సన్నీయాదవ్ జకీర్ ను ఓ ప్రశ్న అడుగుతాడు. హిందూ ధర్మం ప్రపంచానికి చాలా ఇచ్చింది. యోగా పేరుతో పిట్ నెస్, ఆయుర్వేదంతో ఆరోగ్యం, వేదా ద్వారా జ్ఞానాన్ని ఇస్తోంది. మరి మీ ఖురాన్ ప్రపంచానికి ఏం ఇస్తుంది..? అనే ప్రశ్న జకీర్ ను అడుగుతాడు సన్నీ యాదవ్. జకీర్ మాట్లడుతూ.. మీ హిందువుల్లో ఎంతమంది యోగా చేస్తున్నారు అని సన్నీని ప్రశ్నిస్తాడు. 1లేదా 2శాతం ఉంటారని సన్నీ సమాధానం చెబుతాడు. జకీర్ మాట్లడుతూ.. మా ముస్లింలు రోజులో ఐదుసార్లు ఖురాన్ చదువుతారంటూ మొదలు పెట్టి ఖురాన్ ప్రసిద్ధి గురించి, హిందూ ధర్మంతో పోల్చుతూ అవహేళన చేసేలా మాట్లడతాడు. ఇప్పుడు ఈ వీడియో వైరల్ గా మారింది.జకీర్ సమావేశంలో సన్నీపై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. జకీర్ సమవేశం అంటే ప్రత్యేకంగా ఓ మతానికి చెందిన అంతరంగిక సమావేశంలా ఉంటుంది. అతి కొద్దిమందిని మాత్రమే జకీర్ తో మాట్లడేందుకు అనుమతిస్తారు. సమావేశానికి ఇతర మతస్థులను రానివ్వరు. ఈ నేపథ్యంలో సన్నీ ఎలా ఈ సమావేశంలోనికి వెళ్లగలిగాడు. నేరుగా జకీర్ ను ప్రశ్నించాడంటే ఆ ప్రశ్నల వెనుక ఎవరున్నారు..? ఒక్కడుగా అంత సహసం చేయలేడు. అంతలా నమ్మకంగా ఉన్నాడంటే సన్నీ యాదవ్ వారికి ఏం సహకరిస్తున్నాడు. ఇవే అనుమానాలు ఈరోజు ఎన్ ఐఏ అదుపులో సన్నీ యాదవ్ విచారణ ఎదుర్కొనే పరిస్థితికి తీసుకొచ్చాయి.సన్నీ యాదవ్ ను ఎన్ ఐఏ అదుపులోకి తీసుకున్న తరువాత సన్నీ తండ్రి మీడియాతో మాట్లడుతూ ఫిబ్రవరి నెలలో నా కొడుకు సన్నీ పాకిస్తాన్ వెళ్లాడు. నెలన్నర మాత్రమే ఉండి మార్చిలో ఇండియా వచ్చేశాడని చెబుతున్నాడు. ఫిబ్రవరిలో వెళితే అక్టోబర్ లో జకీర్ తో సమావేశంలో ఎలా సన్నీ పాల్గొన్నాడు..? ఇదిలా చెన్నైలో తన స్నేహితుడు చెర్రీ మాట్లడుతూ సన్నీ యాదవ్ నన్ను కలవడానికే చెన్నై వచ్చాడని ,తప్పుడు ప్రచారం చేయొద్దంటూ , నిన్న ఓ వీడియో పోస్ట్ చేశాడు. ఈరోజు జకీర్ వీడియో వైరల్ కావడంతో, తాను పోస్ట్ చేసిన వీడియో డిలీట్ చేసేశాడు చెర్రీ. ఇలా ఎందుకు చేశాడు. ఇవే అనేక అనుమానాలకు తావిస్తోంది. జ్యోతి మల్హోత్రాలా సన్నీ కూడా పాక్ తీవ్రవాదులతో చేతులు కలిపాడా, లేక కాకతాళియంగా ఇవన్నీ జరిగాయా అనేది ఎన్ ఐఏ విచారణలోనే తేలాల్సి ఉంది.

# తలనొప్పిగా మారుతున్న సిస్టర్స్..

హైదరాబాద్, జూన్ 3 ( వెలుతురు)



రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ వింత పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా పార్టీల్లో చెల్లెళ్ల పోరు నాయకులకు తలనొప్పి తెచ్చి పెడుతోంది. నిన్న మొన్నటి వరకూ వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆయన సొంత చెల్లెలు వైఎస్ షర్మిల రెడ్డి నుంచి తిరుగుబాటు ఎదురైతే ఇప్పుడు తెలంగాణలో టిఆర్ఎస్ భవిష్యత్ నాయకుడు కేటీఆర్కు చెల్లెలు కవిత రూపంలో ఇంటిపోరు మొదలైంది. తెలంగాణ ఉద్యమం సమయం లో "జాగృతి " పేరుతో తెలంగాణలో సాంస్కృతిక పునరుజ్జీ వన కార్యక్రమాలతో తన వంతు కృషి చేసిన కవిత ప్రస్తుతం పార్టీలో తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. తన తండ్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ కు "డాడీ.. నీకో లేఖ " అంటూ పార్టీలో జరుగుతున్న కొన్ని తప్పులు అని తన భావించిన అంశాలపై లేఖ రాశారు. ముందు అది ఫేక్ అని అందరూ భావించినా ఆ లేఖను తానే రాసినట్టు తర్వాత ఆమె స్పష్టం చేశారు. ఇది పార్టీలో తీవ్ర సంచలనం సృష్టించింది.కవిత లెటర్ పై మొదట్లో సాఫ్ట్ గా స్పందించిన టిఆర్ఎస్ నేతలు తర్వాత స్వరం పెంచారు. కవిత కూడా తానేమి తగ్గనట్టు గా బీఆర్ఎస్ ను బిజెపిలో కలిపేసే కుట్ర జరుగుతుందంటూ మరో బాంబు పేల్చారు. అయితే ఇదంతా పార్టీ నాయకత్వంలో తనకు సరైన స్థానం లభించడం లేదంటూ ఆమె భావించడమే కారణం అని స్పష్టమవుతోంది. తనకు ప్రాధాన్యత తగ్గడంలో అన్న కేటీఆర్ కారణమని ఫీల్ అవడమే రీజన్ అని ఎనలిస్ట్ లు అంటున్నారు.తండ్రి చుట్టూ దెయ్యాలు ఉన్నాయన్న కవిత ఆరోపణలు ప్రధానంగా కేటీఆర్ ను ఉద్దేశించనే అనే ప్రచారం రాజకీయ వర్గాల్లో బలంగా కొనసాగుతోంది. ఆమె లిక్కర్ స్కామ్ లో జైలుకు వెళ్లినప్పుడు తనపై లేనిపోనివి చెప్పి తన తండ్రి మనసు విరిచేసారని ఆమె నమ్ముతున్నట్టు కొన్ని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. దానికి నిన్న మొన్నటి వరకు ఈ చర్చ బీఆర్ఎస్ లో భవిష్యత్ నాయకత్వ చర్చ కేటీఆర్ vs హరీష్ రావు అన్నట్టు సాగేది. కానీ ఇప్పుడు సడన్గా అది కేటీఆర్ వర్సెస్ కవితగా మారిపోయింది.ప్రస్తుతం కవిత వెనక్కి రాలేనంతగా పార్టీకి వ్యతిరేకంగా ముందుకు వెళ్లిపోయారు. దానితో త్వరలోనే ఆమె సొంత పార్టీపై ప్రకటన చేయబోతున్నట్టు తెలంగాణలో చాలా బలంగా ప్రచారం జరుగుతోంది. తండ్రి రాజకీయ వారసత్వం తనకే అంటూ బలంగా నమ్ముతున్న కేటీఆర్ కు ఒక విధంగా ఇది ఇబ్బంది తెచ్చిపెట్టి పరిణామమే.జగన్మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసులో జైలుకు వెళ్ళినప్పుడు " అన్న వదిలిన బాణం " అంటూ పాదయాత్ర చేసిన షర్మిల తర్వాత కాలంలో నిరాదరణకు గురైన అనే అభిప్రాయంలో ఉన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆమెకు ఎలాంటి పదవి, రాజకీయ ప్రాముఖ్యత లభించలేదు. పైపెచ్చు ఆస్తులు విషయంలోనూ అన్నతో గొడవలు ఉన్నాయి. దానితో వైసీపీతో విభేదించి బయటకు వచ్చి ముందు తెలంగాణలో పార్టీ పెట్టారు. అది పెద్దగా వర్కౌట్ కాకపోవడంతో కాంగ్రెస్ లో చేరి ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా తన అన్నను ఎన్నికల్లో ఢీ కొట్టారు.2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమికి ఏదో ఒక స్థాయిలో షర్మిల కూడా కారణమని ఒక అభిప్రాయం ఉంది. ఇప్పటికీ ఆమె తన అన్నను క్షమించలేదు సరికదా తన ప్రతి ప్రెస్ మీట్ లోనూ ఏదో ఒక రకంగా తన అన్నపై సెటైర్లు వేస్తూనే ఉన్నారు. ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ లోనే ఇలా అన్నాచెల్లెళ్ల పోరు ఉందనుకుంటే.. ఇప్పుడు కేటీఆర్ vs కవిత రూపంలో తెలంగాణలోనూ కొత్త ఇంటి పోరు మొదలైంది. మరి రానున్న రోజుల్లో ఇది మరెన్ని తిరుగుతుందో చూడాలి.

# ఓబులాపురం మైన్స్..

## విచారణకు దూరంగా ముగ్గురు న్యాయమూర్తులు

హైదరాబాద్, జూన్ 3 ( వెలుతురు)



ఓబుళాపురం మైనింగ్ కంపెనీ కేసు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో అక్రమ మైనింగ్‌కు సంబంధించిన ఒక ప్రముఖ కేసు. ఈ కేసులో గాలి జనార్దన్ రెడ్డి, బీవీ. శ్రీనివాసరెడ్డి, ఓఎంసీ కంపెనీ, మెఫజ్ ఖాన్, వీడీ.రాజగోపాల్‌లపై సీబీఐ కోర్టు మే 6, 2025న ఏడేళ్ల జైలు శిక్ష విధించింది.తెలంగాణ హైకోర్టు చరిత్రలో ఒక అసాధారణ సంఘటన చోటుచేసుకుంది. ఒకే కేసు విచారణ నుంచి ఒకే రోజు ముగ్గురు న్యాయమూర్తులు తప్పుకోవడం ఈ కోర్టు ఆవిర్భావం నుంచి ఇదే మొదటిసారి. ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ)కి సంబంధించిన అక్రమ మైనింగ్ కేసులో దోషులు దాఖలు చేసిన బెయిలు పిటిషన్ల విచారణ నుంచి జస్టిస్ కె. శరత్, జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ, జస్టిస్ నగేశ్ భీమపాకలు తమను తాము తప్పించుకున్నారు. ఈ సంఘటన న్యాయవ్యవస్థలో నీతి, నిష్పాక్షికత, విచారణ పారదర్శకతను నిర్ధారించేందుకు న్యాయమూర్తులు తీసుకునే నిర్ణయాల గురించి మరోసారి చర్చను రేకెత్తించింది.ఓబుళాపురం మైనింగ్ కంపెనీ కేసు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో అక్రమ మైనింగ్‌కు సంబంధించిన ఒక ప్రముఖ కేసు. ఈ కేసులో గాలి జనార్దన్ రెడ్డి, బీవీ. శ్రీనివాసరెడ్డి, ఓఎంసీ కంపెనీ, మెఫజ్ ఖాన్, వీడీ.రాజగోపాల్‌లపై సీబీఐ కోర్టు మే 6, 2025న ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ, దోషులు తెలంగాణ హైకోర్టులో అప్పీళ్లు దాఖలు చేశారు, శిక్షను సస్పెండ్ చేయాలని, బెయిలు మంజూరు చేయాలని కోరారు. గాలి జనార్దన్ రెడ్డి తన శిక్షను పూర్తిగా రద్దు చేయాలని కూడా అభ్యర్థించారు. ఈ కేసు రాజకీయ, ఆర్థిక, న్యాయపరమైన దృష్టితో అత్యంత సునిశితమైనది. గాలి జనార్దన్‌రెడ్డి, కర్ణాటకలో బీజేపీకి చెందిన మాజీ మంత్రి, ఈ కేసులో ప్రధాన దోషిగా ఉన్నారు, ఇది ఈ కేసును మరింత గమనార్హంగా చేసింది. అక్రమ మైనింగ్ ఆరోపణలు, సీబీఐ దర్యాప్తు, మరియు దీని రాజకీయ ప్రభావం ఈ కేసును దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మార్చాయి., ఓబుళాపురం మైనింగ్ కేసుకు సంబంధించిన బెయిలు పిటిషన్ల విచారణ తెలంగాణ హైకోర్టులో మూడు వేర్వేరు బెంచ్‌ల ముందుకు వచ్చింది. ఈ రోజు జరిగిన సంఘటనలు ఇలా ఉన్నాయి.జస్టిస్ కె. శరత్: ఉదయం కోర్టు సమావేశమైన వెంటనే, ఈ కేసు జస్టిస్ కె. శరత్ బెంచ్ ముందుకు వచ్చింది. అయితే, జస్టిస్ శరత్ విచారణ చేపట్టకుండా, ఈ కేసును మరో న్యాయమూర్తి బెంచ్‌కు బదిలీ చేయాలని రిజిస్ట్రీకి ఆదేశించారు. జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ: అనంతరం, పిటిషన్లు జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ బెంచ్ ముందుకు వచ్చాయి. సాయంత్రం 7 గంటల సమయంలో విచారణ ప్రారంభం కాగానే, ఈ న్యాయమూర్తి కూడా విచారణ నుంచి తప్పుకున్నారు, మరో బెంచ్‌కు బదిలీ చేయాలని సూచించారు. జస్టిస్ నగేశ్ భీమపాక: చివరగా, ఈ కేసు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక బెంచ్ ముందుకు వచ్చింది. న్యాయవాదులు ఇద్దరు న్యాయమూర్తులు ఇప్పటికే తప్పుకున్నారని, ఈ కేసును విచారించాలని అభ్యర్థించారు. జస్టిస్ భీమపాక ఫైళ్లను పరిశీలించి, ఈ కేసు ఓబుళాపురం మైనింగ్ కేసుకు సంబంధించినదని గుర్తించి, తాను కూడా విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.ఈ ముగ్గురు న్యాయమూర్తుల తప్పుకోలు కారణంగా, బెయిలు పిటిషన్ల విచారణ మరో వారం వాయిదా పడింది. ఈ సంఘటన తెలంగాణ హైకోర్టు చరిత్రలో ఒక అరుదైన రికార్డుగా నిలిచింది.న్యాయమూర్తులు ఒక కేసు విచారణ నుంచి తప్పుకోవడం(రెక్యూజల్) న్యాయవ్యవస్థలో అసాధారణం కాదు. వ్యక్తిగత కారణాలు, గతంలో కేసుతో సంబంధం, లేదా నిష్పాక్షికతకు సంబంధించిన ఆందోళనలు వంటి కారణాల వల్ల న్యాయమూర్తులు తప్పుకోవచ్చు. భారత న్యాయవ్యవస్థలో, న్యాయమూర్తులు తమ నిష్పాక్షికతను కాపాడుకోవడానికి, న్యాయప్రక్రియలో విశ్వాసాన్ని నిలబెట్టడానికి ఈ విధానాన్ని అనుసరిస్తారు. అయితే, ఒకే కేసులో, ఒకే రోజు ముగ్గురు న్యాయమూర్తులు తప్పుకోవడం అసాధారణం గమనార్హం.ఈ కేసులో న్యాయమూర్తులు తప్పుకోవడానికి కచ్చితమైన కారణాలు వెల్లడించబడలేదు. సాధారణంగా, న్యాయమూర్తులు కేసులో గతంలో పాల్గొన్నట్లయితే, ఆర్థిక లేదా వ్యక్తిగత సంబంధాలు ఉంటే, లేదా నిష్పాక్షికతపై ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉంటే తప్పుకుంటారు. ఓబుళాపురం కేసు రాజకీయంగా సునిశితమైనది కావడం, దానిలో ప్రముఖ వ్యక్తులు పాల్గొనడం వల్ల న్యాయమూర్తులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించినట్లు కనిపిస్తుంది.ఈ కేసులో దోషుల తరపు న్యాయవాదులువాసిరెడ్డి విమల్ వర్మ, నాగముత్తు (గాలి జనార్దన్ రెడ్డి తరపున), పప్పు నాగేశ్వరరావు (బీవీ. శ్రీనివాసరెడ్డి తరపున), సురేశ్ (ఓఎంసీ కంపెనీ తరపున), బి. నళిన్కుమార్ (అలీఖాన్ తరపున), సీబీఐ తరపున శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపించేందుకు ఉదయం నుంచి సాయంత్రం 7:30 గంటల వరకు వేచి ఉన్నారు. అయితే, ముగ్గురు న్యాయమూర్తుల తప్పుకోలు వల్ల విచారణ జరగకపోవడంతో, దోషులు మరో వారం వేచి ఉండాల్సి వచ్చింది. మే 21న జస్టిస్ నందికొండ నర్సింగ్ రావు విచారణలో, న్యాయవాదులు ఏడేళ్ల కంటే తక్కువ శిక్ష ఉన్న కేసుల్లో శిక్షను సస్పెండ్ చేసి బెయిలు మంజూరు చేయడం సంప్రదాయమని వాదించారు. దోషులు ఇప్పటికే మూడున్నరేళ్లకు పైగా జైలు శిక్షను అనుభవించారని, అందువల్ల బెయిలు ఇవ్వాలని కోరారు. అయితే, సీబీఐ నుంచి వివరణ అవసరమని జస్టిస్ నర్సింగ్ రావు తీర్పును వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో, తాజా తప్పుకోలు సంఘటన విచారణను మరింత ఆలస్యం చేసింది.ఈ సంఘటన తెలంగాణ హైకోర్టు చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. ఒకే రోజు ముగ్గురు న్యాయమూర్తులు తప్పుకోవడం వల్ల న్యాయవ్యవస్థలో పారదర్శకత, నిష్పాక్షికత యొక్క ప్రాముఖ్యత మరోసారి ఉద్ఘాటించబడింది. అయితే, ఈ తప్పుకోలు విచారణలో ఆలస్యానికి దారితీసింది, ఇది దోషులకు, సమాజంలోని ఇతర పక్షాలకు న్యాయం ఆలస్యం కావచ్చనే ఆందోళనను రేకెత్తించింది.ఈ కేసు రాజకీయంగా సునిశితమైనది కావడం వల్ల, న్యాయమూర్తుల తప్పుకోలు బాహ్య ఒత్తిడులు లేదా రాజకీయ ప్రభావం ఉందనే అనుమానాలను కూడా రేకెత్తించవచ్చు. అయితే, న్యాయమూర్తులు తమ నిర్ణయాలను వెల్లడించనందున, ఇవి కేవలం ఊహాగానాలుగా మాత్రమే మిగులుతాయి. భారత న్యాయవ్యవస్థలో న్యాయమూర్తులు తమ నిష్పాక్షికతను కాపాడుకోవడానికి తీసుకునే ఈ చర్యలు, న్యాయప్రక్రియలో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడానికి కీలకమైనవి.

https://epaper.velthuru.com

వెలుతురు

# ప్రభాస్ అభిమానులకు ఇక పండగే

## 16న రాజాసాబ్ టీజర్ విడుదల

ప్రభాస్ అభిమానులకు ఇక పండగే. త్వరలోనే శుభవార్త అంటూ వార్తలు వస్తున్నాయి. కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' భారీ అంచనాల మధ్య రానున్నది. ఈ మూవీ అప్‌డేట్ గురించి అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా నిర్మాణ సంస్థ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా టీజర్ జూన్ 16న రానున్నట్లు తెలిపింది. అలాగే డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఓ పోస్టర్‌ను పంచుకుంది. ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్' పైనే ఉంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్, సంజయ్‌దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన వీడియోలు, పోస్టర్‌లు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తూ దర్శకుడు మారుతీ పోస్ట్ పెట్టారు. 'మీ అందరకీ ప్రామిస్ చేసినట్లే మీరు కోరుకున్నట్లు- ప్రభాస్‌ను బిగ్‌స్క్రీన్‌పై చూస్తారు. ఆరోజు అభిమానులకు పండగే. మీలో జోష్ నింపేందుకు మరిన్ని అప్‌డేట్స్ రానున్నాయి' అని క్యాప్షన్ పెట్టారు. మారుతి - ప్రభాస్ కాంబోలో వస్తోన్న తొలి చిత్రమిది. తమన్ ఇప్పటికే ఈ సినిమాలో నాలుగు పాటలు పూర్తి చేసినట్లు ఆయన చెప్పారు. వైవిధ్యమైన థీమ్స్‌తో వీటిని డిజైన్ చేసినట్లు- వెల్లడించారు.

# శేఖర్ కమ్ములకు పెన్ బహూరించిన చిరు

దర్శకుడు శేఖర్ కమ్ములపై చిరంజీవి ప్రశంసలు కురిపించారు. ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను





అధిరోహించాలని కోరుకున్నారు. పెన్నును బహుమతిగా ఇచ్చారు. తాను ఇండస్ట్రీక్రి వచ్చి 25 ఏళ్లు అయిన సందర్భంగా శేఖర్ కమ్ముల ఇటీవల చిరంజీవిని కలిసిన విషయం తెలిసిందే. కలలను వెంటాడితే విజయం తప్పకుండా మనల్ని ఫాలో అవుతుందని నమ్మకం ఇచ్చిన వ్యక్తి చిరంజీవి అని.. తన 25 ఏళ్ల ప్రయాణాన్ని ఆయన సమక్షంలో చేసుకోవడం ఆనందంగా ఉందని



తెలిపారు. ఆ ఫొటోలనే ఇప్పుడు చిరు షేర్ చేశారు. మీలాంటి అభిమానులు ఉండడం నాకూ ఆనందమే. మీ ప్రస్థానానికి నేను స్ఫూర్తినిచ్చానని తెలిసి మరింత సంతోషించాను. మీ 25 ఏళ్ల జర్నీలో నేనూ భాగమైనందుకు గర్వంగా ఉంది. సున్నితమైన వినోదంతో పాటు సందేశాన్ని జోడిస్తూ ఆలోచనాత్మకంగా తీసే మీ సినిమాలంటే నాకు ఎంతో ఇష్టం. ఫిల్మ్ మేకింగ్‌లో మీ కంటూ ప్రత్యేకతను క్రియేట్ చేసుకున్నారు. మీరు ఇలాగే మరో 25 ఏళ్లు జనరంజకమైన సినిమాలు తీస్తూ మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నాను అని చిరు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇక సినిమాల విషయానికొస్తే.. చిరంజీవి ప్రస్తుతం 'విశ్వంభర'తో బిజీగా ఉన్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన 'కుబేర' విడుదలకు సిద్ధంగా ఉంది. ధనుష్, నాగార్జున ప్రధానపాత్రల్లో నటించిన ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది.




# కన్నప్ప ట్రైలర్ లాంచ్‌కు ప్రభాస్

విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప కోసం బాగానే కష్టపడుతున్నారు. వరుసగా ప్రమోషన్లు చేస్తున్నాడు. అయితే ఈ మూవీలో నటించిన బిగ్ స్టార్లు మాత్రం ఇప్పటి వరకు ప్రమోషన్లకు రాలేదు. కనీసం ఒక ప్రెస్ మీట్ కూడా వీరంతా కలిసి పెట్టలేదు. ప్రభాస్, అక్షయ్, మోహన్ లాల్, కాజల్ లలో ఒక్కరు వచ్చినా మూవీ బజ్ అమాంతం పెరుగుతుంది. అందులోనూ ప్రభాస్ రాక కోసం అంతా ఎదురు చూస్తున్నారు. చూస్తుంటే ఫ్యాన్స్ ముందుకు అతి త్వరలోనే ప్రభాస్ రాబోతున్నట్లు తెలుస్తోంది. ఈ వారం చివరలో కన్నప్ప ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. ఇండోర్ లో భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వేడుకకు ప్రభాస్ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే తెలుగులో ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా నిర్వహిస్తున్నారు. జూన్ 17న భారీ ఎత్తున ఈవెంట్ చేస్తున్నారంట. ఒకవేళ ట్రైలర్ లాంచ్ కు రాకపోయినా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు కచ్చితంగా వస్తున్నాడంట ప్రభాస్. దీని కోసం భారీ ఎత్తున ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. ప్రభాస్ వచ్చిన తర్వాత మూవీపై బజ్ మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయంటున్నారు. అటు అక్షయ్ కుమార్ త్వరలోనే మీడియాతో మీట్ నిర్వహించబోతున్నాడు. అలాగే మోహన్ బాబు, మోహన్ లాల్ కలిసి కొచ్చిలో ప్రెస్ మీట్ నిర్వహిస్తున్నారు. కాజల్ కూడా జాయిన్ అయ్యే ఛాన్స్ ఉంది. మొత్తానికి కన్నప్ప కోసం అందరూ బాగానే కష్టపడుతున్నారు.




# 'కుబేర' నుంచి 'అనగనగా కథ' సాంగ్

శేఖర్ కమ్ముల డైరెక్షన్ లో వస్తున్న కుబేర ప్రమోషన్లలో జోరు పెంచేశారు. నాగార్జున, ధనుష్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాపై అంచనాలు బాగానే ఉన్నాయి. ఇప్పటికే భారీ ఈవెంట్ కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా మూవీ గురించి చాలా విషయాలను పంచుకున్నారు. తాజాగా మూవీ నుంచి 'కుబేర' నుంచి 'అనగనగా కథ' సాంగ్ ను రిలీజ్ చేశారు. ఇందులో నాగార్జున, ధనుష్‌పైనే సాంగ్ సాగుతోంది. ఈ పాట ఒకింత ఆలోచించే విధంగానే కనిపిస్తోంది. రెండు పాత్రల స్వభావాలను, వారి పరిస్థితులను ఇందులో వివరించబోతున్నారు. రష్మిక ఇందులో హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే వచ్చిన ట్రైలర్ బాగానే ఆకట్టు-కుంది. ఇందులో ధనుష్ పాత్ర ఇం-టె-స్టింగ్ గా ఉంది. శేఖర్ కమ్ముల సినిమా అంటేనే ఒకింత డిఫరెంట్ గా, భావోద్వేగాలను తట్టి లేపేవిగా ఉంటాయి. ఈ సారి కూడా అలాంటి భావోద్వేగాల నేపథ్యంలోనే మూవీని తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ సినిమా జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. అనగనగా కథ పాటను చంద్రబోస్ లిరిక్స్ అందించగా.. హైడ్ కార్తి, కరీముల్లా పాడారు. ఈ సినిమాలో నాగార్జున, ధనుష్ పాత్రలు చాలా డిఫరెంట్ గా ఉండబోతున్నాయి. వీరిద్దరి కాంబోలో వస్తున్న మొదటి మూవీ కావడంతో అటు తమిళంలో, ఇటు తెలుగులో ఆసక్తిని రేపుతోంది. వారం ముందు వీరమల్లు, వారం తర్వాత కన్నప్ప సినిమాలు రాబోతున్నాయి. అయినా సరే మూవీని భారీ పోటీ నడుమ రిలీజ్ చేస్తున్నారు.

# మా అఖిల్ పెళ్లికి రండి

## చంద్రబాబును ఆహ్వానించిన నాగార్జున



అక్కినేని అఖిల్ పెళ్లి పీటలు ఎక్కే సమయం ఆసన్నమైంది. జూన్ 6న అఖిల్ ఏడడుగులు వేయబోతున్నట్టు తెలుస్తుంది. ఈ క్రమంలో నాగార్జున తన కుమారుడి వివాహానికి పలువురు సెలబ్రిటీలని ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నారు. ఇటీవల తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డిని కలిసి తన కుమారుడి వివాహానికి రావాలని ఆహ్వానించిన నాగార్జున తాజాగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని కలిసారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో కలిసి తన చిన్న కొడుకు అఖిల్ వివాహానికి రావాల్సిందిగా చంద్రబాబును స్వయంగా ఆహ్వానించి వివాహ పత్రిక అందజేశారు. ఇక ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని కూడా నాగార్జున ఆహ్వానించనున్నట్టు తెలుస్తుంది. గతేడాది నవంబర్ నెలలో అక్కినేని అఖిల్, జైనబ్ రవ్జీ అనే అమ్మాయితో నిశ్చితార్థం జరగగా,ఆ విషయాన్ని నాగార్జున తన సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. ఇక పెళ్లి ఎప్పుడు జరుగుతుందా అని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్న నేపథ్యంలో వారి వివాహం జూన్ 6న హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోలోనే జరగనున్నట్లు- సమాచారం. గతేడాది హీరో నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల వివాహం సైతం అదే స్టూడియోలో జరిగిన విషయం విదితమే. గతంలో అఖిల్.. శ్రియా భూపాల్ అనే యువతితో నిశ్చితార్థం జరుపుకున్నాడు. కాని పలు కారణాల వలన వారి బంధం పెళ్లి పీటల వరకు వెళ్లలేదు. ఇక కొన్నాళ్లుగా సింగిల్‌గా ఉన్న అఖిల్ జైనబ్ రవ్జీ అనే అమ్మాయితో ప్రేమలో పడ్డాడు. కొంతకాలంగా ప్రేమలో ఉన్న వీరిద్దరు ఇప్పుడు పెద్దల సమక్షంలో పెళ్లి పీటలు ఎక్కనున్నారు. జైనబ్ ప్రముఖ వ్యాపారవేత్త జుల్ఫీ రవ్జీ కుమార్తె. ఇక అక్కినేని అఖిల్ కొన్నాళ్లుగా మంచి హిట్ కోసం ఎదురు చూస్తున్నారు. లెనిన్ చిత్రంతో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ చిత్రాన్ని కిశోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్నారు.ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. మూవీపై అంచనాలు భారీగానే ఉన్నాయి.




# అందాల ఆరబోతపై నెటిజన్ల ట్రోల్

## ఘాటుగా సమాధానం ఇచ్చిన మాళవికా మోహనన్



ఈ రోజుల్లో అందాల ముద్దుగుమ్మలు గ్లామర్ షో చేయడం మనం చూస్తూనే ఉన్నాం. సినిమా ఆఫర్స్ తగ్గిన సమయంలో నిత్యం అందాలు ఆరబోస్తూ రచ్చ చేస్తున్నారు. అయితే గ్లామర్ షో సమయంలో కొందరు దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు చేస్తుంటారు. ఈ క్రమంలోనే ఓ ముద్దుగుమ్మని దారుణంగా ట్రోల్ చేయడంతో ఆమె ఇచ్చిన సమాధానం అందరిని ఆశ్చర్యపరిచింది. నేను ఒక్క దానినే అందాలు ఆరబోయడం లేదు.. మిగతా హీరోయిన్స్ కూడా అదే చేస్తున్నారంటూ కామెంట్ చేసింది. ప్రస్తుతం ఈ అమ్మడి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మలయాళం, తమిళం, తెలుగు చిత్రాల్లో నటిస్తూ తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మాళవిక మోహనన్ నెటిజన్ల ట్రోల్స్‌కు గట్టిగా సమాధానం ఇచ్చింది. 2011లో మలయాళ సినిమా ద్వారా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఈ మలయాళీ ముద్దుగుమ్మ ఇప్పటివరకు 60పైనే సినిమాల్లో కథానాయికగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించి పేరు తెచ్చుకుంది. ఇటీవల ఈ భామ నటించిన రెండు మలయాళ చిత్రాలు తంకమణి , వన్స్ అపాన్ ఏ - టైమ్ ఇన్ కొచ్చి విడుదలై మంచి గుర్తింపును తీసుకువచ్చాయి. వరుస సినిమా ఆఫర్స్‌తో ఫుల్ జోరులో ఉన్న ఈ ముద్దుగుమ్మ అందాల వడ్డింపులో ఏ మాత్రం కాంప్రమైజ్ కావడం లేదు. తరచు తన గ్లామర్ షోతో రచ్చ చేస్తూనే ఉంటు-ంది. అయితే దీనిపై కొందరు నెటిజన్స్ ట్రోల్ చేశారు. అవకాశాల కోసమే మాళవిక అలా తన బాడీ చూపించుకుంటుందని కొందరు కామెంట్స్ చేశారు. దీని గురించి తాజాగా స్పందించిన మాళవిక మోనన్.. నేను ఎప్పుడు కూడా ఛాన్స్‌ల కోసం గ్లామర్ షో చేయలేదు. అయిన అందాలు చూపించడంలో తప్పేంటి. మలయాళ చిత్రాలలో ఎక్స్‌పోజ్ చేసే ఛాన్స్ ఉండదు. తెలుగు, తమిళ భాషలలోనే అలా నటించవచ్చు. ముఖం చూపించకుండా సోషల్ మీడియాలో నా గురించి రాసే వారిని నేను పట్టించుకోను. అయిన నేను ఒక్క దానినే గ్లామర్ ఫొటోలు షేర్ చేయడం లేదు, చాలా మంది హీరోయిన్స్ అలానే చేస్తున్నారు అని పేర్కొంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# పవన్ అభిమానులకు మరో శుభవార్త

## త్వరలోనే ఉస్తాద్ భగత్‌సింగ్ షూటింగ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌కి టాలీవుడ్‌లో ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన సినిమాల కోసం అభిమానులు కళ్లల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తుంటారు. అయితే రాజకీయాల వలన పవన్ కళ్యాణ్ సినిమాలు కాస్త తగ్గించాడు. దాదాపు రెండేళ్ల క్రితం మేనల్లుడు సాయి దుర్గా తేజ్ తో కలిసి 'బ్రో అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. జూలై 28, 2023లో ఈ విడుదల అయ్యింది. ఆ తరువాత మళ్ళీ స్క్రీన్ మీద కనిపించలేదు పవన్. అయితే 'హరి హర వీరమల్లు'తో ఈ నెల 12న థియేటర్లలోకి రానున్నారు. మరోవైపు తాను కమిట్ అయిన ఓజీ చిత్ర షూటింగ్ కూడా శరవేగంగా జరిగేలా ప్లాన్స్ చేసుకున్నారు పవన్ .ఇప్పటికే ఓజీ చిత్ర రిలీజ్ డేట్ కూడా ప్రకటించారు. సెప్టెంబర్ 25న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుందని ఇటీవలే పోస్టర్ ద్వారా తెలియజేశారు. ఇక పవన్ కమిటైన మరో చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఈ సినిమా ఎప్పుడు సెట్స్ పైకి వెళుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా గమనిస్తూ వస్తున్నారు. ఎట్టకేలకి దీనిపై హరీష్ శంకర్ క్లారిటీ- ఇచ్చారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ దర్శకుడు హరీశ్ శంకర్ మంగళవారం ఉదయం విఐపి విరామం సమయంలో దర్శించుకున్నారు. స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా... ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మీడియాతో హరీశ్ శంకర్ మాట్లాడుతూ... జూన్ రెండవ వారంలో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా షూటింగ్ ప్రారంభం కానుందని తెలియజేశారు. సినిమా షూటింగ్ ప్రారంభానికి ముందు స్వామివారి ఆశీస్సులు కోసం తిరుమలకు వచ్చామని హరీష్ తెలియజేయడంతో పవన్ అభిమానుల ఆనందానికి అవధులు లేవు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఒక స్పెషల్ అప్డేట్ ఉంటుందని నిర్మాత రవిశంకర్ ఇటీవల వివరణ ఇచ్చిన విషయం విదితమే.

## కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

- నిరసనగా నేడు జాగృతి మహాధర్నా



**హైదరాబాద్,జూన్ 3( వెలుతురు):**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నోటీసులు ఇచ్చినందుకు నిరసనగా తెలంగాణ జాగృతి భారీ ధర్నాకు పిలుపునిచ్చింది. జూన్ 4న బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ మహాధర్నా ఇందిరా పార్క్ వద్ద జరగనుంది. ఈ ధర్నాను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వయంగా నేతృత్వం వహించనున్నారు. కేంద్ర సంస్థలు కేసీఆర్‌పై టార్గెట్ చేసినట్లు ఆరోపిస్తూ, ఇది రాజకీయ కుట్రగా అభివర్ణిస్తూ జాగృతి నిరసన కార్యక్రమాన్ని చేపట్టనుంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించి కేసీఆర్‌కు నోటీసులు రావడం, దానిపై తెలంగాణ భవనుల నుండి కార్యకర్తల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ మహాధర్నా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ మాజీ సీఎం ప్రతిష్టను దెబ్బతీయాలని జరుగుతున్న చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జాగృతి ఈ నిరసన చేపడుతోందని కవిత పేర్కొన్నారు. ఈ మహాధర్నాలో జాగృతి కార్యకర్తలు, తెలంగాణ సంస్కృతి సంఘాల ప్రతినిధులు, నాయకులు భారీగా పాల్గొనే అవకాశం ఉంది. అధికార సంస్థల నిర్ణయాలను ప్రశ్నించే స్థాయిలో ఇది కీలక కార్యక్రమంగా మారనుంది.?

## రాగల రెండురోజులు తేలికపాటి వర్షాలు

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



**హైదరాబాద్,జూన్ 3( వెలుతురు):**
తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో జనగామ, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, వికారాబాద్‌తో పాటు- పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి. అత్యధికంగా జనగామ జిల్లా వడ్లకొండలో 1.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## లష్కరే ముసుగుకు చైనా రక్షణ

- చైనా అండతోనే టిఆర్ఎఫ్ పేరు తప్పింపు
- అఖిలపక్ష దౌత్య బృందం సభ్యుడు శశిథరూర్



**న్యూఢిల్లీ,జూన్ 3( వెలుతురు):**
జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి వెనుక ఉన్న లష్కరే తొయిబా ముసుగు సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ను చైనా కాపాడుతోందని అఖిలపక్ష దౌత్య బృందం సభ్యుడు శశిథరూర్ మండిపడ్డారు. పాకిస్థాన్ ప్రభుత్వం చైనా అండతో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి లోనూ, ప్రెస్‌నోట్‌లోను టీఆర్ఎఫ్ పేరును తప్పించిందని అన్నారు. బ్రెజిల్ దౌత్యవేత్త, బ్రెజిల్ అధ్యక్షుడు ప్రధాన సలహాదారులు సెల్సో అమోరిమ్‌తో జరిపిన సమావేశంలో థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. యూఎన్ ఆంక్షల కమిటీ-కి టీ-ఆర్ఎఫ్‌కు సంబంధించిన సాక్ష్యాలను పలుమార్లు సమర్పించామని, ప్రతి సందర్భంలోనూ తన మిత్రదేశం పాకిస్థాన్‌కు అండగా నిలుస్తూ టీ-ఆర్ఎఫ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అడ్డుకుంటోందని శశిథరూర్ వివరించారు. లష్కరే తొయిబా ఏర్పాటు- చేసిన టీఆర్ఎఫ్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన మరుసటి రోజే దాడికి తామే బాధ్యులమని ప్రకటించిందని, అయితే ఇందువల్ల తలెత్తే పరిణామాల గుర్తించి పాక్‌లోని సోషల్ మీడియా హ్యాండిలర్స్ దానిని డిలీట్ చేశారని చెప్పారు. యూఎన్ఎస్సీ ప్రెస్‌మీట్‌లోనూ టీ-ఆర్ఎఫ్ ప్రస్తావన చేర్చాలని ఇండియా పదేపదే కోరినప్పటికీ పాకిస్థాన్ ప్రభుత్వం చైనాలోని తమ మిత్రుల అండతో ఆ పేరును తప్పించిందని, కనీసం దాని ప్రస్తావన కూడా లేదని వివరించారు. ఈ పద్ధతి మారాలంటే భద్రతా మండలిలో భారత్, బ్రెజిల్ ఉండాలన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసు

- తాపీమేస్త్రీ నాగరాజుకు 20 ఏళ్ల జైలు

**హైదరాబాద్,జూన్ 3( వెలుతురు):**
సరూర్‌నగర్ పీఎస్‌లో నమోదైన మైనర్ బాలికపై అత్యాచారం కేసులో రంగారెడ్డి కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి రంగారెడ్డి జిల్లా కోర్టు 20 ఏళ్ల జైలు శిక్ష విధించింది. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రామచంద్రాపురానికి చెందిన దర్శనం నాగరాజు.. అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఉంటూ తాపీమేస్త్రిగ్రా పనిచేసేవాడు. సరూర్‌నగర్ పరిధిలో ఉండే మైనర్ బాలికను 2024లో పెళ్లి పేరుతో తీసుకెళ్లి పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. పోక్సో యాక్ట్‌తో పాటు చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసిన సరూర్‌నగర్ పోలీసులు నాగరాజును అరెస్టు చేసి జైలుకు తరలించారు. దర్యాప్తు త్వరితగతిన పూర్తిచేసిన విచారణాధికారి సైదిరెడ్డి... కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన రంగారెడ్డి జిల్లా ఫాస్ట ట్రాక్ కోర్టు.. నాగరాజుకు 20 ఏళ్ల జైలుశిక్ష, రూ.20వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. బాధితురాలికి రూ.6 లక్షల పరిహారం ప్రకటించింది. కేసు నమోదైన అనతి కాలంలోనే నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన విచారణాధికారి, న్యాయవాదులు, కోర్టుకు.. బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అమెరికాలో ఇబ్బంది పడితే చెప్పండి



- వారికి బిఆర్ఎస్ అండగా నిలుస్తుంది
- అవసరమైన పక్షంలో న్యాయసహాయం కూడా అందిస్తాం
- అమెరికా చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిందే
- మంచి మార్పు దిశగా విద్యార్థులు కృషి చేయాలి
- డాలస్ పర్యటనలో విద్యార్థులతో కెటిఆర్

**హైదరాబాద్,జూన్3( వెలుతురు):**
అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడే భారతీయ విద్యార్థులకు అండగా నిలబడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం వచ్చిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే వారికి అవసరమైన న్యాయసహాయం అందించేందుకు బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామని తెలిపారు. అమెరికా వచ్చిన విద్యార్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే అతనితోపాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురవుతుంద న్నారు చెప్పారు. అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. అయితే విద్యార్థులు కూడా అమెరికా చట్టాలను, అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసులుకోవాలని సూచించారు. స్థానిక చట్టాలతో పాటు- ఇక్కడి పరిస్థితులను ప్రతీ ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు. అమెరికాలోని డాలస్ పర్యటనలో ఉన్న కేటీఆర్.. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. వర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా సమాజంలో, ప్రపంచంలో మంచి మార్పు తీసుకువచ్చే దిశగా ప్రయత్నం చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆవిష్కరణలు వస్తున్నాయన్న కేటీఆర్, ఇన్నోవేషన్ రంగంలో ప్రపంచ దేశాలతో భారత్ పోటీపడి రాణించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాలోని ఉన్నత విద్యా సంస్థల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. రిస్కు తీసుకున్నప్పుడు మాత్రమే కలలు సాకారం అవుతాయి అనడానికి కేసీఆర్ జీవితమే సాక్ష్యమని చెప్పారు. అమెరికా పోవాలన్నా, చదువు కోవాలన్నా ఎన్నో వ్యయ ప్రయాసలకు గురయ్యే వాళ్లమన్న కేటీఆర్.. ప్రపంచం వేగంగా మారిపోయి ఇప్పుడు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. దాంతోపాటే అమెరికా విద్య కూడా అనేక మందికి అందుబాటులోకి వచ్చిందన్నారు. కేవలం ర్యాంకుల కోసమో, గ్రేడ్ల కోసమో కాకుండా జీవితంలో సాధించాల్సిన ప్రధాన లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. చూస్తుండగానే మనిషి జీవితంలో 50 ఏండ్లు పూర్తవుతాయని ఇంత స్వల్ప కాలంలోనే తమ కలలు, ఆకాంక్షలను అందిపుచ్చుకోవాలన్నారు. లక్ష్యం వైపు సాగే క్రమంలో అవరోధాలు ఎదురైనా, మనతోనే ఉన్న వ్యక్తులు వెనక్కి లాగినా నిబద్ధతతో ముందుకు పోవాలని చెప్పారు. రాజకీయాల్లో చిన్న వయసుగా పరిగణించే నాలుగు పదుల వయసులో పదవులను త్యాగం చేశారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం ఉద్యమం మొదలుపెట్టిన రోజు అనేకమంది ఆయనను అవహేళన చేశారని తెలిపారు. కానీ 14 సంవత్సరాల నిరంతర పోరాటం తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నప్పుడు సమాజంలోని ప్రతి ఒక్కరు కేసీఆర్‌పై ప్రశంసల కురిపించారని చెప్పారు. అమెరికాలో చదువుకుని ఇండియాకి తిరిగి వచ్చి కంపెనీలు ప్రారంభించాలని విద్యార్థులను కోరారు. మనదేశంలో ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ అనేక అవకాశాలు కూడా ఉన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. మేథోవలస (ఇసశ ఉసశ) మన దేశానికి పెను సవాలుగా మారిందని చెప్పారు. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో విదేశాల్లో చదువుకుంటున్న యువత భాగం కావాలని పిలుపునిచ్చారు. ఇకపోతే అక్కడ తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. దీనిలో భాగంగా డాలస్‌లో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సందర్శించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా భారతీయులందరినీ గాంధీ సమాయత్తం చేశారన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విడిపించి స్వాతంత్య్రం తీసుకొచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా నేటికీ గాంధీని ప్రశంసిస్తూనే ఉంటారని చెప్పారు. అలాంటి విశ్వనాయకుడి విగ్రహాన్ని ఇంత పెద్ద ఎత్తున డాలస్‌లో నెలకొల్పడంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ప్రసాద్ తోటకూర, కార్యవర్గ సభ్యుల కృషిని కేటీఆర్ అభినందించారు. అనంతరం ఆ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి రావు కల్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు, దశాబ్దకాలం పాటు రాష్ట్ర అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, వారి కుటుంబసభ్యులు చేసిన కృషి, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని చెప్పారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కేసీఆర్ మార్గనిర్దేశరలో కేటీఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ విజన్ తెలంగాణకు ఒక గళాన్ని ఇచ్చిందన్నారు. డా.ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ అమెరికాలో అతి పెద్దదైన గాంధీ స్మారకస్థలిని నిర్మించి 10 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ నిర్మాణం ప్రవాస భారతీయుల సమష్టి కృషి, ఐకమత్యానికి నిదర్శనమని చెప్పారు. దీన్ని సాకారం చేసేందుకు అనుమతులు ఇచ్చిన నగర అధికారులు, దాతలు, కార్యవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా డాలస్ సందర్శనకు వచ్చినవారు ఈ గాంధీ స్మారకస్థలిని సందర్శిస్తూనే ఉన్నారని చెప్పారు. అనంతరం కేటీ-ఆర్‌ను బోర్డు సభ్యులు రావు కల్వాల, బీఎన్ రావు, తైయాబ్ కుండావాలా, మురళి వెన్నం, రాజేంద్ర వంకావాలా, అనంత్ మల్లవరపు, వినోద్ ఉప్పు, షబ్నం మాడ్గిల్‌తో కలిసి డా.ప్రసాద్ తోటకూర ఘనంగా సన్మానించారు. వందలాది ప్రవాస భారతీయులు హాజరయ్యారు.

## జగన్ రాక్షస పాలనకు తెరదించి ఏడాది

- ఐదేళ్ల మోసానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలి
- వెన్నుపోటు దినమంటూ కొత్తనాటకాలు వద్దు
- మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి,జూన్3( వెలుతురు):**
వెన్నుపోటు దినమంటూ జగన్ కొత్త నాటకానికి తెరలేపారని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. ఐదేళ్లు ప్రజలకు చేసిన మోసానికి జగన్ ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు. జూన్ 4న వైకాపా నేతలు పశ్చాత్తాప దినంగా నిర్వహించుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వ పాలన చూసి ఆ పార్టీ నేతలు ఓర్వలేకపోతున్నారు. అలవాటు ప్రకారం అసత్యాల ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. తల్లి, చెల్లిని వెన్నుపోటు పొడిచిన జగన్‌ను ప్రజలు నమ్మట్లేదు. ఇదే వైఖరి కొనసాగితే వైకాపా పరిస్థితి గుండుసున్నానేనని అనగాని విమర్శించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలనకు సరిగ్గా ఏడాది క్రితం ప్రజలు ముగింపు పలికారని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. ప్రజలను వేధించిన సైకో నేతకు చాచి కొట్టినట్లు బుద్ధి చెప్పారని అన్నారు. ఐదేళ్ల పాటు- ప్రజలకు చేసిన మోసానికి జగన్మోహన్‌రెడ్డి నిజానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని.. కానీ



వెన్నుపోటు- దినమంటూ డ్రామాలు ఆడుతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు. మంగళవారం అమరావతిలో మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. ఈ సందర్భంగా జగన్, వైసీపీ నేతలపై షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చిన జూన్ 4వ తేదీని వైసీపీ నేతలు పశ్చాతాప దినంగా జరుపుకోవాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు జరుగుతున్న మేలును చూసి వైసీపీ నేతలు ఓర్వలేకపోతున్నారని.. అందుకే అలవాటు- ప్రకారం అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తల్లికి, చెల్లెళ్లకే వెన్నుపోటు- పొడిచిన జగన్‌ను ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. ఆయన ఇదే వైఖరితో కొనసాగితే వైసీపీ పరిస్థితి గుండుసున్నాకు చేరుకుంటుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శలు చేశారు. గంజాయి అమ్మే రౌడీ మూకలను పరామర్శించేందుకు తెనాలి వెళ్లిన జగన్ సిగ్గుపడాలి అని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యలు చేశారు. తొమ్మిది కేసులు ఎదుర్కొంటున్న జాన్ విక్టర్ అమాయకుడైన అడ్వకేట్ అంటూ చెప్పడం జగన్‌కే చెల్లిందన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రౌడీ మూకలతో దాడులు చేయించడమే రాజకీయంగా నడిపిన వ్యక్తి జగన్ అంటూ విరుచుకు పడ్డారు. గత ఎన్నికల్లో జగన్ రౌడీ రాజకీయానికి చెంప చెళ్లుమనిపించినా.. క్రిమినల్ బుద్ధి అయితే ఇంకా మారలేదన్నారు. డ్రైవర్ సుబ్రమణ్యం కుటు-ంబాన్ని కనీసం పరామర్శించని జగన్.. గంజాయి ముఠా వద్దకు మాత్రం పరిగెత్తుకొని వెళ్లారంటూ ఫైర్ అయ్యారు. జగన్‌కు తెలిసిందల్లా అరాచకం, బెదిరింపులు, అవినీతి, విధ్వంసం మాత్రమే అంటూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు.

## చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత లేదు

- చీప్ పాలిటిక్స్‌లో ఆరితేరిన జగన్
- జగన్ వ్యాఖ్యలపై మంత్రుల మండిపాటు

**అమరావతి,జూన్3( వెలుతురు):**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఉద్దేశించి మాజీ సీఎం వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదంటూ ఫైర్ అయ్యారు. మంత్రి సవిత మాట్లాడుతూ.. జగన్ ఒక రంగుల రెడ్డి అని.. ఆయనవి చీప్ పాలిటిక్స్ అంటూ విరుచుకుపడ్డారు. తల్లిని, చెల్లిని మోసం చేసింది జగన్ అని వ్యాఖ్యలు చేశారు. గతంలో ఏపీని గంజాయి రాష్ట్రంగా మార్చారని.. గత 5 ఏళ్లలో దళితులపై దాడులు ఎలా చేశారో చూశామన్నారు. జగన్ రౌడీ షీటర్‌లను పరామర్శించడం అంటే అరాచకాలను ప్రోత్సహించడమే అని అన్నారు. జగన్ ఖబడ్దార్.. మీకు చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత లేదని హెచ్చరించారు. అన్నమయ్య జిల్లాలో డ్యాం కొట్టుకుపోయి 42 మంది చనిపోతే ఎందుకు పరామర్శించ లేదని ప్రశ్నించారు. తల్లికి, చెల్లికి వెన్నుపోటు- పొడిచింది జగన్ కాదా అని ప్రశ్నించారు. ప్రజలు ఎందుకు బుద్ధి చెప్పారో ఇప్పటికైనా తెలుసుకోవాలని హితవుపలికారు. వైఎస్ వివేకాను చంపితే వాళ్ళకు ఎందుకు న్యాయం



చేయలేదని నిలదీశారు. ఎన్నికల హామీలు ఎన్ని అమలు చేశారో చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. రైతులను జగన్ ఎలా మోసం చేశారో తెలుసన్నారు. పింఛన్‌ను రూ. 3 వేల నుంచి రూ. 4 వేలకు ఒకేసారి పెంచామని.. దేశంలో ఇంత పెద్ద ఎత్తున పింఛన్ ఇచ్చే ప్రభుత్వం ఎక్కడ ఉందో చూపించు అంటూ జగన్‌కు సవాల్ విసిరారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. జగన్ నీ భూ చట్టాలను రద్దు చేశాం. నీ హయంలో ఎన్ని లక్షల ఎకరాలు అక్రమాలు చేశారో.. ఇప్పుడు బయటికి వస్తున్నాయి' అని తెలిపారు. రాయలసీమను అభివృద్ధి చేసింది చంద్రబాబు నాయుడు అని చెప్పుకొచ్చారు. కడపలో స్టీల్ ఎ÷-లాంట్ నిర్మాణం ప్రారంభం కానుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు ధ్వంసం చేశారని మండిపడ్డారు. అమ్మ ఒడి పథకం ద్వారా ఎంత మందికి ఇచ్చావు జగన్ అంటూ ప్రశ్నించారు. తాము తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలు ఉన్నా రూ.15 వేలు ఇస్తున్నామని తెలిపారు. ల్యాండ్, వైన్, మైన్‌లో అక్రమాలు చేశారంటూ మంత్రి సవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళితులను జగన్ దగా చేసిన చరిత్రను ప్రజలు ఎవరూ మర్చిపోలేరని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. కుట్ర పూరిత రాజకీయాలను ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com